తెలంగాణ

# తెలుగు-వెలుగు

తెలుగు జాతీయ దినపత్రిక

ప్రతిక్షణం ప్రజల పక్షం

సంపుటి :03, సంచిక :64 హైదరాబాద్: సంపాదకులు: గున్నాల అనిల్ రెడ్డి, శుక్రవారం ఆగస్టు 29, 2025, పేజీలు -12, వెల -5/-

Published from: Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, And Bhadradri Kothagudem, Vijayavada, Vishakapatnam, Kurnool, Anantapur

రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం..!!
అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నదీ విన్నదీ నలుగురితో పంచుకున్నదీ ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలవంతమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..
తెలుగు-వెలుగు
మీకో చక్కని వేదికగా నిలుస్తోంది.
ఎవరి ఒత్తిడి లేని విలేకరి వృత్తిని
చాటేందుకు సాదరంగా ఆహ్వానిస్తోంది.
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి
97050 43131 | 8096660656



కుటుంబ వివరాలు..
పథకాల నమోదు
అందరికీ లబ్ది కలిగేలా
పథకాల రీ డిజైన్
అధికారులతో
ఉన్నతస్థాయి సమీక్షలో
సిఎం చంద్రబాబు

## ఆధార్ తరహాలో
# ఫ్యామిలీ కార్డు

**అమరావతి,ఆగస్ట్28(తెలుగు-వెలుగు):** రాష్ట్రంలో ప్రతి కుటుంబానికీ ఆధార్ తరహాలో 'ఫ్యామిలీ కార్డు' ఇవ్వాలని సిఎం చంద్రబాబు నిర్ణయించారు. ఈ కార్డులో ప్రభుత్వ పథకాలు సహా అన్ని వివరాలు పొందుపర్చాలని, ఎప్పటికప్పుడు వివరాలను అప్‌డేట్ చేయాలని అధికారులను ఆదేశించారు. కుటుంబ అవసరాలపై క్షేత్రస్థాయి సమాచారం తీసుకోవాలి. ప్రభుత్వ సంక్షేమం అవసరమైతే వెంటనే అందేలా వ్యవస్థను సిద్ధం చేయాలి. ప్రభుత్వ పథకాల కోసం కుటుంబాలు విడిపోయే పరిస్థితి రాకూడదు. అందరికీ లబ్ధి కలిగేలా పథకాల రీడిజైన్ అంశం పరిశీలిద్దాం. త్వరలోనే పాపులేషన్ పాలసీ తీసుకురావాలని సీఎం చంద్రబాబు అన్నారు. ఫ్యామిలీ బెనిఫిట్ మానిటరింగ్ వ్యవస్థపై ఏపీ సీఎం చంద్రబాబు గురువారం సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షకు ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఫ్యామిలీ కార్డ్ జారీ చేయాలని సమీక్షలో నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికీ ఫ్యామిలీ కార్డు ఇవ్వాలని సీఎం చంద్రబాబు సూచించారు.. ప్రభుత్వం అందిస్తున్న పథకాలతో మిగతా2లో...

## గోదావరి జలాల తరలింపులో
# శ్రీపాద కీలకం



మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారంలలో నీరు నిల్వ అసాధ్యం
ఈ మూడింట్లో నిర్మాణ,నిర్వహణ లోపాలు ఉన్నాయి
కూలిపోయిన ప్రాజెక్టు, నిలబడిన ప్రాజెక్టుకు మధ్య తేడా అదే
అల్లుడు స్వాతిముత్యం..మామ ఆణిముత్యం అంటూ సెటైర్లు
వరద ప్రభావిత ప్రాంతాల్లో సిఎం రేవంత్ ఏరియల్ సర్వే



**హైదరాబాద్,ఆగస్ట్28(తెలుగు-వెలుగు):** గోదావరి జలాలను తెలంగాణలో ఎక్కడికి తరలించాలన్నా ఎల్లంపల్లి ప్రాజెక్టు కీలకమైనదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్‌తో కలిసి వరదప్రాంతాల్లో ఏరియల్ సర్వే నిర్వహించారు. కామారెడ్డి, మెదక్, సిద్దిపేట, నిజామాబాద్, పెద్దపల్లి జిల్లాల్లో వచ్చిన వరదలతో పలువురు చిక్కుకుపోయారు. ఈ నేపథ్యంలో వరద ప్రభావిత ప్రాంతాల్లో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గురువారం ఏరియల్ సర్వే నిర్వహించారు. అనంతరం శ్రీపాద ఎల్లంల్లిని పరిశీలించారు. ఎల్లంపల్లి ప్రాజెక్టు వద్ద వరద ప్రవాహాన్ని పరిశీలించిన అనంతరం సీఎం మీడియాతో మాట్లాడారు. స్ట్రాటజిక్ లోకేషన్‌తో కట్టిన ప్రాజెక్టు శ్రీపాద ఎల్లంపల్లి అని.. కూలిపోయిన ప్రాజెక్టు, నిలబడిన ప్రాజెక్టుకు మధ్య తేడా ఉందన్నారు. నిపుణులు కట్టిన ప్రాజెక్టు కాబట్టే ఎల్లంపల్లి దశాబ్దాలుగా నిలబడిందని పేర్కొన్నారు. మేడిగడ్డ పనికిరాకుండా పోయింది. మేడిగడ్డ రిపేరు చేయకుండా.. అన్నారం, సుందిళ్లలో నీరు నిల్వ చేయొచ్చు కదా? అని మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నకు సీఎం సమాధానమిచ్చారు. అతి తెలివితేటలతో మామ, అల్లుడు .. ఒకరు స్వాతి ముత్యం, మరొకరు ఆణిముత్యం అనుకుంటారు. మేడారం, అన్నారం, సుందిళ్ల.. మూడు బ్యారేజీలు ఒకే రకమైన సాంకేతిక నైపుణ్యంతో నిర్మించారు. మేడిగడ్డ నుంచి నీటిని ఎత్తి అన్నారంలో పోయాలి, అక్కడి నుంచి సుందిళ్ల, శ్రీపాద ఎల్లంపల్లిలో పోయాలి. 3 బ్యారేజీల డిజైన్‌లో, నిర్మాణంలో, నిర్వహణలో మిగతా2లో...

# ఆలస్యంగా విధులకు ఉద్యోగులు

### చర్యలు తప్పవని హెచ్చరించిన మంత్రి తుమ్మల



**హైదరాబాద్,ఆగస్ట్28(తెలుగు-వెలుగు):** ఉద్యోగులు తరచూ ఆలస్యంగా విధులకు రావడంపై మంత్రి తుమ్మల ఆగ్రహం వ్యక్తం చేశారు. సచివాలయంలో తన మంత్రిత్వ శాఖ పరిధిలోని శాఖలు మరియు కార్పోరేషన్ల ఉద్యోగుల హాజరుపై మంత్రి తుమ్మల సమీక్ష నిర్వహించారు. ఉదయం 10.40 వరకు కూడా తమ విధులకు హాజరుకాక పోవడంపై మంత్రి తుమ్మల ఆగ్రహం వ్యక్తం చేశారు. హాజరుకాని ఉద్యోగుల నుండి వివరణ తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రేపటి నుండి ఉద్యోగులంతా ఉదయం 10.30 గంటలకు వరకు విధులకు హాజరుకావాలని, హాజరుకాని ఉద్యోగులపై శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రస్తుతం కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో మిగతా2లో...



# విద్యాసంస్థలకు సెలవులు ప్రకటన

**హైదరాబాద్,ఆగస్ట్28(తెలుగు-వెలుగు):** రాష్ట్రంలోని పలు జిల్లాల్లో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో 13 జిల్లాల్లో పాఠశాలలకు విద్యాశాఖ సెలవులు ప్రకటించింది. మిగతా2లో...

# 20 ఏళ్లలో ఎప్పుడూ ఇంతటి వర్షం చూడలేదు

- సిద్దిపేటలో భారీ వర్షంతో కాలనీల్లోకి నీరు
- ముంపు ప్రాంతాల్లో హరీష్ రావు పర్యటన



**సిద్దిపేట,ఆగస్ట్28(తెలుగు-వెలుగు):** గత 20 సంవత్సరాలలో సిద్దిపేటలో ఇలాంటి వర్షం ఎప్పుడు పడలేదని బిఆర్‌ఎస్ సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. సిద్దిపేట పట్టణంలో కురిసిన వర్షాలకు కోమటి చెరువు నాల వరద ఉధృతికి గురైన ముంపు ప్రాంతాలు శ్రీనగర్ కాలనీ, శ్రీనివాస్ నగర్ ప్రాంతాల్లో పర్యటించారు. క్షేత్రస్థాయి లో పర్యటించి చర్యలు చేపట్టాలని మున్సిపల్ కమిషనర్‌ను, మున్సిపల్ మిగతా2లో...

# అల్పపీడనంతో అతలాకుతలం

కామారెడ్డి,మెదక్ జిల్లాల్లో తీరని నష్టం
రోడ్లు, కల్వర్టులకు గండ్లు..రాకపోకలు అంతరాయం
నీట మునిగిన దాదపు అన్ని పంటలు
ఊళ్లన్నీ చెరువుల్లా మారడంతో ప్రజల అవస్థలు
డ్రోన్ల ద్వారా ఆహార పొట్లాల అందచేత
ముమ్మరంగా సహాయక కార్యక్రమాలు
ఉమ్మడి జిల్లాలో భారీ వర్షంతో జలమయం
రెండ్రోజలు పాటు విద్యాసంస్థలకు సెలవులు
అసవరమైతే తప్ప బయటకు రావద్దన్న కలెక్టర్



**నిజామాబాద్,ఆగస్ట్28(తెలుగు-వెలుగు):** అల్ప పీడన ప్రభావం నిజామాబాద్ ఉమ్మడి జిల్లాను భారీ వర్షం అతలాకుతలం చేసింది. రెండు రోజుల పాటు ఏకధాటిగా కురుస్తూనే ఉంది. దీంతో జనజీవనం స్తంభించిపోయింది. ఈ క్రమంల పాఠశాలలకు ప్రభుత్వం సెలవు మిగతా2లో...

# విశాఖపట్నంలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు


### - హైదరాబాద్ హైటెక్ సిటీ తరహాలో రూపకల్పన




**అమరావతి,ఆగస్ట్28(తెలుగు-వెలుగు):** విశాఖలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటుపై ప్రభుత్వం అధికారిక ప్రకటన చేసింది. హైదరాబాద్‌లోని హైటెక్ సిటీ తరహాలో విశాఖలోని మధురవాడ దగ్గర 500 ఎకరాల్లో డేటా సిటీని అభివృద్ధి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. హౌసింగ్ డేటా సెంటర్లు, కృత్రిమ మేధ (ఏఐ) హబ్‌ల ఏర్పాటుకు అందులో చోటు- కల్పించను ఒది. డీప్ -టె-క్నాలజీ, బిగ్ డేటా, ఏఐ రంగాల్లో ప్రపంచ వ్యాప్తంగా విస్తృత అవకాశాలున్నాయని భావిస్తున్న ప్రభుత్వం.. వాటిని అందిపు చ్చుకోవడానికి ఈ డేటా సిటీపై ప్రత్యేక దృష్టి మిగతా2లో...

## సహాయక చర్యలకు
# హెలికాప్టర్లు

### ఆర్మీ హెలికాప్టర్లు పంపాలని బండి ఆదేశం



**కరీంనగర్,ఆగస్ట్28(తెలుగు-వెలుగు):** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షా లకు పలు జిల్లాలు అతలాకుతలం అవుతు న్నాయి. భారీ వర్షాల కారణంగా లోతట్టు- ప్రాంతాల ప్రజలు వరదల్లో చిక్కుకున్నారు. ఈ నేపథ్యంలో వరదల్లో ఉన్నవారిని రక్షించడానికి రాష్ట్రానికి మూడు ఆర్మీ హెలికాప్టర్లు రావాల్సి ఉంది. హెలికాప్టర్లు ఎంత కు రాకపోయే సరికి రక్షణ శాఖ అధికారులకు కేంద్ర మంత్రి బండి సంజయ్ ఫోన్ చేసి సమాచారం తెలుసుకున్నారు. హెలికాప్టర్లను మిగతా2లో...

## సిరిసిల్ల జిల్లా వరద ప్రాంతాల్లో
# కెటిఆర్ పర్యటన

వరదనష్టంపై ఆరా తీసిన బిఆర్‌ఎస్ నేత
రేవంత్ నీరో చక్రవర్తి అంటూ విమర్శలు



**సిరిసిల్ల,ఆగస్ట్28(తెలుగు-వెలుగు):** భారీ వర్షాల కారణంగా ప్రజలు ఇంత అవస్థలు పడుతుంటే సిఎం రేవంత్ రెడ్డికి పట్టింపులేనట్లుగా ఉందని బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ మండిపడ్డారు. దోమకొండ చెరువు తెగిపోయి కామారెడ్డి రాకపోకలు నిలిచిపో యాయని అన్నారు. కెటిఆర్ సిరిసిల్లలో మీడియాతో మాట్ల డుతూ.. రోమ్ నగరం తగలపడు తుంటే నీరో చక్రవర్తి ఫిడేల్ వాయించి నట్లుగా ఉందని, వరదలు ముంచెత్తు తుంటే మూసీ సుందరీకరణ గురించి, ఒలింపిక్స్ క్రీడల గురించి సమీక్ష చేస్తున్నారని ఎద్దేవా మిగతా2లో...

తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం



# ఆధార్ తరహాలో ఫ్యామిలీ కార్డు

(మొదటి పేజీ తరువాయి)

సహా అన్ని వివరాలను ఫ్యామిలీ కార్డులో ఏపీ ప్రభుత్వం పొందుపరచనుంది. త్వరలోనే పాపులేషన్ పాలసీ తీసుకురావాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు. ఏయే కుటుంబానికి ఏమేం అవసరాలున్నాయనే అంశాన్ని క్షేత్రస్థాయి నుంచి సమాచారం తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమం అవసరమైన వారికి వెంటనే అందేలా వ్యవస్థను సిద్ధం చేయాలని మార్గనిర్దేశర చేశారు. ప్రతి కుటుంబానికి ఇచ్చే ఫ్యామిలీ కార్డులో ప్రభుత్వం ఇచ్చే పథకాల వివరాలను పొందుపరచాలని ముఖ్యమంత్రి సూచించారు. ఆధార్ తరహాలో ఫ్యామిలీ కార్డును ఉపయోగించుకోవాలని దిశానిర్దేశర చేశారు. అందరికీ లబ్ధి కలిగేలా అవసరమైతే పథకాలను రీ-డిజైన్ చేసే అంశాన్నీ పరిశీలిద్దామని సీఎం చెప్పుకొచ్చారు. గతంలో ఉమ్మడి కుటుంబాలు పెరగాలని వాటిని ప్రోత్సహించేలా చర్యలు చేపట్టాలని సూచించామని అన్నారు. ప్రభుత్వ పథకాల కోసం కార్డుల్లో ఫ్యామిలీలను విభజించుకుంటున్నారంటూ సీఎం వ్యాఖ్యానించారు. కుటుంబం ఉమ్మడిగా ఉన్న సంక్షేమం అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇందులో భాగంగానే ఫ్యామిలీ కార్డులకు రూపకల్పన చేస్తున్నామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# విద్యాసంస్థలకు సెలవులు ప్రకటన

(మొదటి పేజీ తరువాయి)

నల్లగొండ, యాదాద్రి భువనగిరి, కరీంనగర్, సిద్దిపేట, జగిత్యాల, సిరిసిల్ల,కామారెడ్డి, మెదక్, నిర్మల్, ఆదిలాబాద్, కొమురం భీమ్ ఆసిఫాబాద్, నిజామాబాద్, ఖమ్మం జిల్లాల్లో జిల్లాల్లో ప్రభుత్వ, ప్రైవేటు- విద్యాసంస్థలకు అధికారులు సెలవు ప్రకటించారు. భారీ వర్షాల నేపథ్యంలో అత్యవసరమైతే తప్ప ప్రజలు బయకు రాకూడదని అధికారులు సూచించారు. వర్ష ప్రభావం కారణంగా కామారెడ్డి జిల్లాలోని అన్ని విద్యాసంస్థలకు ఆగస్టు 29, 30 వరకు సెలవులు ప్రకటించినట్లు- ప్రభుత్వం తెలిపింది. భారీ వర్షాల పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం సెలవులను మరో రెండు రోజులు పొడిగించింది. అందువల్ల పాఠశాలలు, కళాశాలలు బంద్ కానున్నాయి.సిద్దిపేట జిల్లాలో గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాల ప్రభావంతో కామారెడ్డి, మెదక్ జిల్లాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి.

# అల్పపీడనంతో అతలాకుతలం

(మొదటి పేజీ తరువాయి)

ప్రకటించింది. రెండు రోజుల పాలు సెలవులు ప్రకటించారు. భారీ వర్షాలకు వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. కామారెడ్డి పట్టణం నీట మునిగింది. లోతట్టు- ప్రాంతాల్లో భారీగా వరద నీరు చేరింది. దీంతో జిల్లా జలదిగ్బంధనంలో ఉంది. అలాగే నిజామాబాద్ నుంచి హైదరాబాద్ కు రాకపోకలు నిలిచిపోయాయి. ప్రధాన రహదారులన్నీ జలమయ మయ్యాయి. ఉరుములు, మెరుపులతో మొదలైన వర్షం క్రమంగా భారీ వర్షంగా మారింది. దీంతో నగరం దాదాపు జలమయం అయింది. దీంతో భారీగా వరద నీరు చేరి రోడ్లు చెరువులను తలపించాయి. మ్యాన్‌హోల్స్ పొంగిపొర్లాయి. పలు ప్రాంతాల్లో వర్షపు నీరు నిలిచి భారీగా ట్రాఫిక్ స్తంభించింది. దీంతో ప్రజలు ఇండ్ల నుంచి బయటకు వెళ్లాలంటే ఇబ్బంది పడుతున్నారు. వర్షం కారణంగా రోడ్లపై నీరు నిలిచిపోవడంతో బయటకు వెళ్లేందుకు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. లోతట్టు- పరిసర ప్రాంతాల్లోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. అలాగే ప్రజలు ఇళ్లలోనే ఉండాలని, అత్యవసరమైతే తప్ప బయటకురావొద్దని నిజామాబాద్ జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి విజ్ఞప్తి చేశారు. అలాగే ఉమ్మడి జిల్లాల్లోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలకు ప్రభుత్వం సెలవు ప్రకటించింది. అదేవిధంగా తెలంగాణ విశ్వవిద్యాలయం పరిధిలో గురువారం జరగాల్సిన అన్ని పరీక్షలను అధికారులు వాయిదావేశారు. శుక్రవారం జరగాల్సిన పరీక్షలను యథాతథంగా నిర్వహిస్తామని వెల్లడించారు. శ్రీరామ్ సాగర్ కు ఎగువ నుంచి వరద ప్రవాహం పెరుగుతున్న నేపథ్యంలో ప్రాజెక్టు లోతట్లు- ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూపరింటెండెంట్ జగదీష్ హెచ్చరికలు జారీ చేశారు.

# విశాఖపట్నంలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు

(మొదటి పేజీ తరువాయి)

సారించింది. ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విశాఖలో ఐటీ- రంగం అభివృద్ధిని ప్రాధాన్యంగా తీసుకుంది. ఐటీ- మంత్రి లోకేశ్ ఆలోచనలకు అనుగుణంగా 'డేటా సిటీ-' రూపుదిద్దుకోనుంది. విశాఖకు వచ్చే ఐటీ- ఆధారిత కంపెనీలకు డేటా సిటీ-ని కేంద్రంగా చేయాలన్నది ప్రభుత్వ ఆలోచన. విశాఖలో 6 బిలియన్ డాలర్లతో డేటా సెంటర్ ఏర్పాటును ధ్రువీకరిస్తూ ఇన్వెస్ట్ ఇండియా ఎక్స్‌లో పోస్టు చేసింది. దీనిపై కేంద్ర వాణిజ్య మంత్రిత్వశాఖ కూడా అధికారికంగా నిర్ధరించింది. ఒక గిగావాట్ సామర్థ్యంతో ఆసియాలోనే అతిపెద్ద గూగుల్ డేటా సెంటర్ విశాఖలో నిర్మాణం కానుంది. గ్రీన్ ఎనర్జీ వినియోగంతో గేమ్ ఛేంజర్‌గా నిలవనుంది. మూడు సముద్రపు కేబుల్ ల్యాండింగ్ స్టేషన్ల ద్వారా విశాఖలో ఈ కేంద్రం ఏర్పాటు-కాను

# ఆలస్యంగా విధులకు ఉద్యోగులు

(మొదటి పేజీ తరువాయి)

ఉద్యోగులంతా రైతులకు అందుబాటులో ఉండేవిధంగా పనిచేయాలని, రైతులకు కావాల్సిన టార్పలిన్లు అందుబాటులో ఉంచాలని, పంటలు తడవకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. యూరియా పరిస్థితులపై సమీక్ష నిర్వహించిన మంత్రి.. రాష్ట్రానికి వస్తున్న యూరియాను డిమాండ్ ఎక్కువగా ఉన్న జిల్లాల వారిగా కేటాయించాలని, అలాగే నిన్న జిల్లాలలో కురిసిన భారీ వర్షాలకు జరిగిన పంట నష్టం వివరాలు త్వరగా సేకరించాలని వ్యవసాయశాఖ డైరెక్టర్ గోపిని ఆదేశించారు.

# 20 ఏళ్లలో ఎప్పుడూ ఇంతటి వర్షం చూడలేదు

(మొదటి పేజీ తరువాయి)

అధికారులను హరీష్ రావు ఆదేశించారు. సిద్దిపేట పట్టణ కేంద్రంలో లోతట్టు ప్రాంతాలను పరిశీలించారు. తొగుట మండలంలో 20 సెంటీమీటర్ల వర్షం పడి ప్రజలు ఇబ్బంది పడ్డారని బిఆర్ఎస్ మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు తెలిపారు. ఈ సందర్భంగా హరీష్ రావు సిద్దిపేటలో మీడియాతో మాట్లాడుతూ.. భారీ వర్షం వల్ల సిద్దిపేటలో పలు కాలనీలు జలమయమయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. సిద్దిపేటలో వచ్చిన వరదను తగ్గించడానికి నర్సాపూర్ చెరువుకు ఒక మీటర్ తొలిగించామని, నర్సాపూర్ చెరువు నీటిని శనిగరం వాగు, మందపల్లి వాగు వైపు నీళ్లు మళ్లించామని తెలియజేశారు. భవిష్యత్తులో వరద వచ్చినపుడు ఎలా చర్యలు చేపట్టాలో ఇంజనీరింగ్ అధికారులు ప్రణాళికలు చేయాలని సూచించడం జరిగిందని, ప్రజలు కూడా సహకరించాలని నాలాలు కబ్జాలు చేసి సెట్ బ్యాక్ లేకుండా ఇల్లు కట్టడం వల్ల ఇలాంటి ఇబ్బందులు వస్తాయని హెచ్చరించారు. నాలాలు కబ్జాలు చేసి ఇల్లు నిర్మించుకున్నాక వరదలు వస్తే బాధపడితే ఎలా? అని లోతట్టు- ప్రాంతాలలో తక్కువ ధరకు వస్తున్నాయని ఇల్లు నిర్మాణం విషయంలో ప్రజలు ఆలోచించు కోవాలని అన్నారు. రానున్న రోజుల్లో ప్రజలు సెట్ బ్యాక్ లేకుండా ఇల్లు నిర్మించుకోకూడదని చెప్పారు. లోతట్టు- ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, మున్సిపల్ అధికారులు ఎప్పటికప్పుడు పరవేక్షణ చేయాలని సూచించారు.

# గోదావరి జలాల తరలింపులో శ్రీపాద కీలకం

(మొదటి పేజీ తరువాయి)

లోపం ఉంది. ఏదైనా ప్రమాదం జరిగేతే గ్రామాలకు గ్రామాలు తుడిచిపెట్టుకుపోతాయి. మేం.. 80వేల పుస్తకాలు చదవలేదు. 80 వేల పుస్తకాలు చదివిన మేధావిని సలహా అడుగుతున్నాం ఏం చేద్దామని. మేడిగడ్డ విషయంలో సాంకేతిక కమిటీ- సూచనల ప్రకారం వెళ్తాం. కాళేశ్వరం కమిషన్ నివేదికపై అసెంబ్లీలో చర్చించి ముందుకెళ్తాం అని సీఎం స్పష్టం చేశారు. వరద పరిస్థితిపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్న సీఎం.. పలు సూచనలు చేశారు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు పడుతున్నాయి. కుండపోతగా కురుస్తున్న వానలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అంతకుముందు కామారెడ్డి జిల్లాలో భారీ వర్షాలపై సమీక్షించారు సీఎం రేవంత్‌రెడ్డి. అనంతరం మెదక్, పెద్దపల్లి జిల్లాలో సీఎం బృందం ఏరియల్ సర్వే చేసింది. అనంతరం వరదలపై అధికారులతో సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టుకు గోదావరి జలాలు గుండెకాయ అని ఉద్ఘాటించారు. కాళేశ్వరం ఘోష్ నివేదికపై అసెంబ్లీలో చర్చిస్తామని, మామ అల్లుడు ఎన్ని కుట్రలు చేసిన పాపాలు పోవని విమర్శించారు. అల్లుడు స్వాతిముత్యం.. మామ ఆణిముత్యమని ఎద్దేవా చేశారు. నీళ్లు నింపితే గ్రామాలే కొట్టుకపోతాయని చెప్పుకొచ్చారు. మేడిగడ్డ అన్నారం, సుందిళ్ల ప్రాజెక్ట్‌లో లోపాలు ఉన్నాయని వెల్లడించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణంలో సాంకేతిక వైఫల్యం ఉందని తెలిపారు. డిజైన్లు, నిర్మాణం, నిర్వహణ లోపం ఉందని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.సిఎం, ఎల్లంపల్లి ప్రాజెక్టు వద్ద నుంచి కామారెడ్డికి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, పిసిసి అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ బయలు దేరారు. కామారెడ్డిలో ముంపు పరిస్థితులను పరిశీలించారు. 3 బ్యారేజీల్లో నీటినిల్వ, ఎత్తిపోత క్షేమం కాదని ఎన్డిఎస్ఎ చెప్పిందని, నిర్మాణం, నిర్వహణలో లోపం ఉందని నిపుణుల కమిటీ- చెప్పిందని అన్నారు. నీరు నిల్వ చేశాక మొత్తం కూలిపోతే.. గ్రామాలు కొట్టు-కు పోతాయని, కాళేశ్వరం కమిషన్ నివేదికపై అసెంబ్లీలో చర్చించి ముందుకెళ్తామని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

# వర్ష నష్టాలపై ప్రాథమిక అంచనా వేయండి

- నష్టాలపై నివేదికలు వెంటనే అందచుయండి
- సంబంధిత శాఖల అధికారులకు సిఎస్ సూచన

**హైదరాబాద్,ఆగస్ట్28(తెలుగు-వెలుగు):**

రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలు, వరదల వల్ల జరిగిన నష్టాన్ని అంచనా వేసి ప్రాథమిక నివేదికను వెంటనే సమర్పించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామ కృష్ణారావు సంబంధిత శాఖల కార్యదర్శులను ఆదేశించారు. రాష్ట్రంలో గత కొద్దీ రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలవలన జరిగిన నష్టాలపై వివిధ శాఖల ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులతో గురువారం టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు అరవింద్ కుమార్, వికాస్ రాజ్, సబ్యసాచి ఘోష్, ముఖ్య కార్యదర్శులు రాహుల్ బొజ్జ, రఘునందన్ రావు, శ్రీధర్ , పోలీస్ శాఖ ఉప మరియు అడిషనల్ డీజీ మహేష్ భగవత్ తదితర ఉన్నతాధికారులు ఈ టెలీ కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సి.ఎస్ మాట్లాడుతూ, రాష్ట్రంలో ప్రధానంగా నిర్మల్, కామారెడ్డి, మెదక్, సిరిసిల్ల జిల్లాలు అధికంగా నష్టాన్ని చవి చూశాయని, వీటితో పాటు- ఇతర జిల్లాల్లో కూడా గణనీయమైన నష్టం వాటిల్లిందని అన్నారు. ఈ నష్టాలకు సంబంధించి ప్రాథమిక నివేదికను వెంటనే సమర్పించాలన్నారు. ఈ ప్రాథమిక నివేదికలతో పాటు- జరిగిన నష్టాలను తెలియచేసే ఫోటోలు,వీడియో క్లిప్పింగులు, పత్రిక క్లిప్పింగులు కూడా జతపర్చాలని సి.ఎస్ పేర్కొన్నారు. వివిధ శాఖల కార్యదర్శులు, సంబంధిత జిల్లా కలెక్టర్లు నష్టాలపై పంపిన ఈ ప్రాథమిక నివేదికలను సంకలనం చేయాలని విపత్తుల నిర్వహణ శాఖ కు తెలిపారు. ఇప్పటికే పలు జిల్లాల్లో భారీ వర్షాలకు దెబ్బతిన్న రోడ్లు, చెరువులు, విద్యుత్ లైన్లను యుద్ధ ప్రాతిపదికన పునరుద్దరించాలని రామకృష్ణారావు ఆదేశించారు. వర్షాలు మరికొన్ని రోజులు వచ్చే అవకాశం ఉన్నందున మరింత అప్రమత్తతతో ఉండాలని స్పష్టం చేశారు. దురదృష్టవశాత్తు మరణించిన వారి కుటు-ంబాలకు నిబంధనలను అనుసరించి ఎక్స్ గ్రేషియా ను అందచేయాలని అన్నారు.గౌరవ ముఖ్యమంత్రివర్యులు పూర్తి స్థాయిలో సమీక్షించనున్నందున సంబంధిత శాఖలన్ని వివరాలతో, తీసుకున్న చర్యల నివేదికలతో సిద్ధంగా ఉండాలని కోరారు.

# సహాయక చర్యలకు హెలికాప్టర్లు

(మొదటి పేజీ తరువాయి)

సిద్ధం చేసినట్లు- కేంద్ర రక్షణ శాఖ అధికారులు చెప్పారని తెలిపారు. ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తుండటంతో బాధిత ప్రాంతాలకు చాపర్లు రావడంలో ఆలస్య మవుతోందని వివరించారు. ప్రత్యామ్నాయ స్టేషన్ల నుంచి చాపర్లను రప్పించేందుకు చర్యలు చేపడుతు న్నట్లు పేర్కొన్నారు. నాందెడ్, బీదర్ స్టేషన్ల నుంచి చాపర్లను పంపేందుకు అధికారులు ప్రయత్నిస్తున్నట్లు బండి సంజయ్ స్పష్టం చేశారు. భారీ వర్షాలతో ఎస్సారెస్పీ, మానేరు నదులకు విపరీతంగా వరద వస్తోందని పేర్కొన్నారు. వరద ముంపు ప్రాంతాల ప్రజలను సురక్షితంగా తరలించే పక్రియను రాష్ట్ర ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన తీసుకుని చర్యలు చేపట్టాలన్నారు. సహాయక చర్యలకు పూర్తి సహాయ సహకారాలు అందించేందుకు ఎన్డీఆర్ఎఫ్ టీ-ంలు నిమగ్నమయ్యాయని ఆయన చెప్పుకొచ్చారు. వీలైనంత తొందరగా చాపర్లను పంపాలని కేంద్ర ప్రభుత్వాన్ని బండి సంజయ్ కోరారు. రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల దృష్ట్యా ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు. ముప్పు ప్రాంతాల వారిని అధికారులు పునరావాస కేంద్రాలకు తరలించాలని ఆదేశించారు. ఏదైనా సమస్య ఎదురైతే.. వెంటనే అధికారులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. అత్యవసరం అయితే తప్ప ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావొద్దని బండి సంజయ్ సూచిస్తున్నారు. తెలంగాణకు ఆర్మీ హెలికాప్టర్ల రాక ఆలస్యంపై రక్షణ శాఖ అధికారులకు కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ఫోన్ చేశారు. తెలంగాణకు మూడు హెలికాప్టర్లను రెడీగా ఉంచామని కేంద్ర రక్షణ శాఖ అధికారులు తెలియజేశారు. ఎడతెరిపిలేకుండా వర్షాలు కురుస్తుండటంతో వాతావరణం అనుకూలించక పోవడంతో బాధిత ప్రాంతాలకు చాపర్ల రాక ఆలస్యమవుతోందని అధికారులు వివరించారు.ప్రత్యామ్నాయ స్టేషన్ల నుండి చాపర్లను రప్పించే పనిలో అధికారులు నిమగ్నమయ్యారని పేర్కొన్నారు. నాందేడ్, బీదర్ స్టేషన్ల నుండి చాపర్లను పంపేందుకు ప్రయత్నిస్తున్నామని చెప్పారు. భారీ వర్షాలతో ఎస్సారెస్పి, మానేరు నదులకు విపరీతంగా వరద వస్తోందని బండి సంజయ్ చెప్పారు.

# సిరిసిల్ల జిల్లా వరద ప్రాంతాల్లో కెటిఆర్ పర్యటన


(మొదటి పేజీ తరువాయి)

చేశారు. గతంలో ఖమ్మంలో వరదలు వస్తే కూడా ప్రభుత్వం పట్టించుకోలేదని విమర్శించారు. మృతుల కుటుంబాలకు కాంగ్రెస్ ప్రభుత్వం రూ. 25 లక్షల చొప్పున పరిహారం ప్రకటించాలని, రైతులకు ఎకరాకు రూ. 25 వేల చొప్పున పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం పనిచేయక పోయినా.. అధికారులు, పోలీసులు అప్రమత్తంగా ఉన్నారని కెటిఆర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రాష్ట్ర వ్యాప్తంగా వరదలు ముంచెత్తుతుంటే.. మూసీ సుందరీకరణపై సమీక్షనా.. అంటూ రేవంత్ రెడ్డిపై కేటీఆర్ నిప్పులు చెరిగారు. సిరిసిల్లలో వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన అనంతరం కేటీ-ఆర్ మీడియాతో మాట్లాడారు. రాబోయే నాలుగు రోజుల పాటు- వర్షాలు విస్తారంగా కురుస్తాయని వాతావరణ శాఖ చెబుతుంది. ప్రస్తుతం పంట నష్టం ఎంత జరిగింది..? ఆస్తి, ప్రాణ నష్టం ఎంత జరిగింది..? ఎంత మంది విపత్తుల్లో ఉన్నారు..? అని చూడడం ముఖ్యమా అని కేటీఆర్ ప్రశ్నించారు. కేసీఆర్ హయాంలో మంచిర్యాల, భూపాలపల్లి జిల్లాల్లో వరదలో చిక్కుకున్న వారిని కాపాడేందుకు హెలికాప్టర్‌లను పంపి సామాన్యుల ప్రాణాలను కాపాడడం జరిగింది. ఇవాళ మన రాష్ట్రానికి చెందిన హెలికాప్టర్లు బీహార్ ఎన్నికల ప్రచారంలో తిరుగుతున్నాయి. ఇంకా ఎక్కడెక్కడ్నో తిరుగుతున్నయ్ తప్ప సామాన్యులకు అందుబాటులో లేవు. ఖమ్మంలో వరదలు వస్తే పట్టించున్న నాథుడు లేడు. ముగ్గురు మంత్రులున్నా ఖమ్మం జిల్లాకు హెలికాప్టర్‌ను పంపలేదు. చివరకు ఇవాళ నర్మాలలో చిక్కుకున్న ఐదుగురిని ఎన్డీఆర్ఎఫ్ హెలికాప్టర్ వచ్చి కాపాడింది. ఒక వ్యక్తి వరదలో కొట్టుకుపోయాడు. కొంత ఆస్తి నష్టం, పంట నష్టం కూడా జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం మేల్కొని ఉంటే ఇంత నష్టం జరిగి ఉండకపోయేది. ప్రభుత్వానికి ముందస్తు ప్రణాళిక లేదు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మేల్కొని ఎక్కడైతే పంట నష్టం జరిగిందో అక్కడ ఎకరానికి రూ. 25 వేలు పరిహారం ఇవ్వాలి. ప్రాణ నష్టం జరిగిన కుటుంబాలకు రూ. 25 లక్షల చొప్పున పరిహారం ఇవ్వాలి. కూలిపోయిన ఇండ్లకు వాటి స్థానంలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి అని కేటీఆర్ డిమాండ్ చేశారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో మా నాయకులు, కార్యకర్తలు విస్తృతంగా పర్యటిస్తూ సహాయక చర్యల్లో నిమగ్నమయ్యారని కేటీ-ఆర్ పేర్కొన్నారు. వరద బాధితులకు ఆహారం, వైద్య సదుపాయాలు అందించేందుకు కృషి చేస్తున్నాం. ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ ప్రజలను ఆదుకునే ప్రయత్నం చేస్తాం. రెవెన్యూ, పోలీసు అధికారులు అప్రమత్తంగా ఉండి సహాయక చర్యలు చేపడుతున్నారు. ఈ సందర్భంగా వారిని అభినందిస్తున్నానని కేటీఆర్ తెలిపారు.

# కామారెడ్డి వరద ప్రాంతాల్లో మంత్రి సీతక్క పర్యటన

- స్థానిక ప్రజలతో మాట్లాడి పరిస్థితి సమీక్ష
- బాధితులకు తక్షణ సాయం అందించాలని ఆదేశం

**కామారెడ్డి,ఆగస్ట్28(తెలుగు-వెలుగు):** జిల్లాలో వరద ప్రభావిత ప్రాంతాలను రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క పరిశీలించారు. లోతట్టు ప్రాంతాల్లోని ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించి అన్ని సదుపాయాలు కల్పించాలని అన్నారు. పునరావాస కేంద్రాల్లో ఆహారం, మంచినీరు, వైద్య సేవలు నిరంతరం అందుబాటులో ఉంచాలని, అధికారులు క్షేత్రస్థాయిలో ఉండి ప్రజలకు భరోసా కల్పించాలని అధికారులకు సూచించారు. ప్రజల ప్రాణాలు, ఆస్తుల రక్షణ ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యతనిస్తుందని అధికారులు వరద ప్రభావిత ప్రాంతాల్లో ఉండి ప్రతి కుటుంబానికి అవసరమైన సాయం అందించాలన్నారు. ఈ పర్యటనలో ప్రభుత్వ సలహాదారు మహ్మద్ అలీ షబ్బీర్, జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కర్ జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ పాల్గొన్నారు. వరుసగా కురుస్తున్న అధిక వర్షాల కారణంగా ముంపునకు గురైన కామారెడ్డి పట్టణంలోని జి.ఆర్ కాలనీని మంత్రి స్వయంగా పరిశీలించారు. స్థానిక



ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను తెలుసు కున్నారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ వరద ప్రభావిత ప్రాంతాల్లో రవాణా అంతరాయాలు, విద్యుత్ సమస్యలు, త్రాగునీటి సరఫరాను పునరుద్ధరించాలన్నారు. సహాయక చర్యలు నిరంతరంగా కొనసాగుతాయన్నారు. ప్రభుత్వం, అధికారుల అప్రమత్తత వల్ల ప్రాణనష్టాన్ని నివారించగలిగామని, వరద ముంపులో చిక్కుకున్న చాలామందిని రక్షించామనిసీఎం గారు వర్షాలు వరదల మీద వరుస సమీక్షలు నిర్వహిస్తూ మంత్రులను, అధికార యంత్రాంగాన్ని గైడ్ చేస్తున్నారన్నారు. అర్ధరాత్రి అకస్మాత్తుగా క్లౌడ్ బరస్ట్ జరగటం వల్ల వరద ఉధృతి పెరిగిందని, వర్షాల వల్ల జరిగిన నష్టాన్ని అంచనావేస్తున్నామని బాధితులు ఆందోళన చెందకుండా ధైర్యంగా ఉండాలని ప్రభుత్వం తప్పకుండా ఆదుకుంటు-ందన్నారు. ప్రభుత్వం వరద బాధితులకు స్థానిక అధికారుల ద్వారా ఆహారాన్ని సరఫరా చేస్తున్నామని ప్రకృతి విపత్తుల సమయంలో రాజకీయాలు చేయకుండా ఎవరికి తోచినట్టు-గా వారు బాధితులకు అండగా ఉండాలని, లోతట్టు- ప్రాంతాల ప్రజలు దయచేసి పునరావాస కేంద్రాల్లోకి వెళ్లాలని కోరారు. ఎలాంటి విపత్కాల పరిస్థితులు తలెత్తిన ఎదుర్కునేందుకు ప్రభుత్వ యంత్రాంగమంతా సిద్ధంగా ఉందన్నారు.

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం
శుక్రవారం, 29 ఆగస్టు 2025



## బెజవాడ దుర్గమ్మకి ఎమ్మెల్యే దంపతులు ప్రత్యేక పూజలు




**తెలుగు-వెలుగు,తూ.గో.జిల్లా బ్యూరో (అనపర్తి):** ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి జన్మదినోత్సవం సందర్భంగా శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. గురువారం అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మహాలక్ష్మి దంపతులు ఎమ్మెల్యే జన్మదినోత్సవం సందర్భంగా విజయవాడ శ్రీ దుర్గమ్మ వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.కాగా పలువురు ప్రముఖులు, కూటమి నేతలు, కార్యకర్తలు ఎమ్మెల్యే నల్లమిల్లి కి శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా శంకర్ పల్లి మార్కెట్ కమిటీ మాజీ చేర్మెన్ రాజు నాయక్ జన్మదిన వేడుకలు



**తెలుగు వెలుగు ఆగస్టు 28 శంకర్ పల్లి:** మాజీ మార్కెట్ కమిటీ చేర్మెన్ రాజు నాయక్ జన్మదినం సందర్బంగా మండలంలోని నాయకులు అభిమానులు మొకిలా లోని ఆయన కార్యాలయం లో కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు, ఈకార్యక్రమంలో శంకర్ పల్లి ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి ఎండీ జిలాని పాషా, సీనియర్ రిపోర్టార్ సురేందర్, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు రాజా నాయక్,దశరథ్, ఎండి నాయుమ్, కైలాష్, రాజు,రాములు, మేఘరాజ్,రాహుల్, వాజిత్, రాజేష్ నాయక్, నరేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

## నాగారం శ్రీనివాస్ ఆధ్వర్యంలో గణేషనుకి ప్రత్యేక పూజలు





**సదాశివపేట ఆగస్టు 28 తెలుగు వెలుగు ప్రతినిధి:** సదాశివపేటలోపలి కోట హనుమాన్ మందిరంలో ఆలయ కమిటీ అధ్యక్షుని నాగారం శ్రీనివాస్ ఆధ్వర్యంలో మందిరంలోని గణేషనుకి ప్రత్యేకపూజలునిర్వహించారుఈ సందర్భంగా మందిరం అధ్యక్షులు నాగారం శ్రీనివాస్ మాట్లాడుతూ మందిరం పంతులు గణేష్ చవితి సందర్భంగా గణేశునికి ప్రత్యేక పూజలునిర్వహించామన్నారు. అనంతరం భజన మండలి ఆధ్వర్యంలో భజన, భక్తి పాటలతో కార్యక్రమాలు నిర్వహించమన్నారు.ఈ కార్యక్రమంలో పంతులు చంద్రశేఖర్, శ్రీనివాస్ పంతులు, గాజుల అశోక్, శ్రీరాం శ్రీనివాస్, మునిపల్లి రామకృష్ణ,మునిపల్లి విశ్వనాథం, గున్నాల సత్యం, బిట్ల ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కూకట్పల్లి రామాలయం దగ్గర వినాయక మండపం వద్ద పూజలు చేసిన కార్పొరేటర్ రోజా దేవి...

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కూకట్పల్లి రామాలయం వద్ద ఏర్పాటుచేసిన గణనాథుని మండపం వద్ద వివేకానంద నగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు రోజాదేవిని శాలువాతో సత్కరించారు.



## స్కూల్లో జన్మదినం జరుపుకున్న స్వాతి





**తెలుగు వెలుగు ఆగస్టు 28:** వర్త్య భాస్కర్ నాయక్, నీల గారాలపట్టి వర్త్య స్వాతి జన్మదిన వేడుక సందర్భంగా వారి కుటుంబీకులు బంధుమిత్రులందరూ కలిసి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల మోకిల తాండ నందు విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు, పెన్సిల్లు తదితర విద్యా సంబంధ సామాగ్రిని అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వర్త్య భాస్కర్ నాయక్ మాట్లాడుతూ నేను కూడా ఈ తాండాలోని పాఠశాలలోనే విద్యను అభ్యసించడం జరిగిందని పాఠశాలకు ఉడత భక్తిగా ఎంతోకొంత సహాయం చేయాలనే తలంపుతో మా కూతురు యొక్క బర్త్డే వేడుకలను తాండాలోని మన పాఠశాలలో జరుపుకోవడం మాకు ఎంతగానో సంతోషదాయకంగా ఉందని తెలిపారు.మా ఇంట్లో జరుపుకునే ప్రతి కార్యక్రమాన్ని ఇదేవిధంగా పాఠశాలలో జరుపుకోవాలని నిర్ణయించుకున్నామన్నారు. పాఠశాల విద్యార్థులకు విద్యాసంబంధమైన, క్రీడా సంబంధమైన వస్తువులను అందజేస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు. తదనంతరం విద్యార్థులకు సీట్లు మరియు ప్రత్యేక వంటకాలను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వారి కుటుంబీకులు, మోకిల తాండ పెద్దలు, పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్వాడి ఉపాధ్యాయులు, మరియు తాండ యువజనలు పాల్గొనడం జరిగింది

## పెదపూడి సోషల్ ఆడిట్ గ్రామసభ





**తెలుగు-వెలుగు,తూ.గో.జిల్లా బ్యూరో (అనపర్తి):** మండల కేంద్రం పెదపూడి పంచాయతీ ఆవరణలో సోషల్ ఆడిట్ గ్రామసభ నిర్వహించారు. గురువారం గత ఏడాది జరిగిన జాతీయ ఉపాధి హామీ పథకం పనుల ఆడిట్ గ్రామసభ సర్పంచ్ కలవల కృష్ణమూర్తి అధ్యక్షతన జరిగింది. పశువుల శాల వద్ద వేసిన గొట్టాలు, సామాజిక పెన్షన్ పంపిణీ, ఇతర జాతీయ ఉపాధి హామీ పథకాల్లో వేసిన రోడ్లు తదితర అంశాలపై నివేదికలో పేర్కొన్నారు. పెదపూడి మండలంలో పనులు నాణ్యమైన రీతిలో సక్రమంగా జరుగుతున్నాయని ఫీల్డ్ వెరిఫికేషన్ కూడా ఎంపీడీవో తో పాటు తాను నిర్వహిస్తున్నట్లు డిప్యూటీ ఎంపీడీవో మేడపాటి సత్యనారాయణ రెడ్డి సభలో తెలిపారు. ఈ గ్రామ సభలో సహకార పరపతి సంఘం అధ్యక్షులు పుట్టా గంగాధర చౌదరి, గ్రామ పెద్ద అమ్మన్న చౌదరి, నీటి సంఘం అధ్యక్షులు ఆరుమిల్లు వాసు, ఏపీవో సత్యనారాయణ, స్టేట్ రిసోర్సెస్ పర్సన్ సి సత్యనారాయణ, పంచాయతీ ఈవో ఉషారాణి, జనసేన నేత రవి తదితరులు పాల్గొన్నారు.

## కెపిహెచ్బి కాలనీలో గణనాధునికి ఘనమైన పూజలు చేసిన జనసేన నాయకులు ప్రేమ కుమార్



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** కెపిహెచ్బి కాలనీలోని వి.ఎం.రంగా యూత్ వినాయక కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు కెపిహెచ్బి కాలనీ టెంపుల్ బస్టాండ్ వద్ద వినాయక చవితి పర్వదినాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విఘ్నేశ్వరుని పూజా కార్యక్రమంలో జనసేన పార్టీ కూకట్పల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ ప్రత్యేక అతిథిగా హాజరై, గణనాయకుడి ఆశీర్వాదాలను పొందారు.పూజ అనంతరం కమిటీ సభ్యులు ప్రేమ కుమార్ ని శాలువాతో సత్కరించి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ప్రేమ కుమార్ మాట్లాడుతూ వినాయక చవితి పర్వదినం మన సంస్కృతి, ఆధ్యాత్మికతను ప్రతిబింబించే పవిత్రమైన ఉత్సవం అని, ప్రతి ఇంటిలో ఐకమత్యం, శుభం, శాంతి నింపాలని గణనాయకుడిని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో కూకట్పల్లి నియోజకవర్గ జనసేన నాయకులు, కమిటీ సభ్యులు, కాలనీవాసులు తధితరులు పాల్గొన్నారు.

## కూకట్పల్లి వినాయక భక్త బృందం వద్ద వివిధ ప్రాంతాలలో వడ్డేపల్లి రాజేశ్వరరావు తో కలిసి పూజలు చేసిన ఎంపీ ఈటల రాజేందర్



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** కూకట్పల్లి బిజెపి కార్యాలయం వద్ద ప్రతిష్టించిన విఘ్నేశ్వరుని స్వర్ణోత్సవ పూజ వేడుకల్లో మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు తో కలిసి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.అలాగే కూకట్పల్లి డివిజన్ పరిధిలో భజరంగ్ దళ్ వినాయక మండపం, టీం జూనియర్ భజరంగ్ దళ్ మండపం, వడ్డేపల్లి ఎంక్లేవ్ గేటెడ్ కమ్యూనిటీలో ప్రతిష్టించిన మట్టి వినాయకుడు, యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఫిరోజ్గూడా మండపం, బోయిన్పల్లి పప్పు పటేల్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన హనుమాన్ యువసేన గణేష్ మండపాలను సందర్శించి స్వామిని దర్శించుకున్నారు.ఈ సంద ర్భంగా వడ్డేపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ వినాయక చవితి పర్వదినం మన సాంప్రదాయాలకు ప్రతీక. విఘ్నేశ్వరుడు సమాజంలో ఉన్న ప్రతి విఘ్నాన్ని తొలగించి అందరికీ సుఖశాంతులు ప్రసాదించాలి. ఐక్యత, సామరస్యానికి వినాయక ఉత్సవాలు దోహదపడతాయని పేర్కొన్నారు.



## రామకృష్ణ వీధిలో పురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా పూజలు అందుకున్న గణనాథుడు...



**తెలుగు వెలుగు ప్రతినిధి శేర్లింగంపల్లి:** వివేకానంద నగర్ లోని రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ గణేష్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రామకృష్ణ వీధిలో ప్రతిష్టించిన భారీ గననాథుడు పూజలు ప్రారంభమైనవి భారీ గణనాథుడు సింహాసనం పై కూర్చున్న మహాగణపతి పూజలు భక్తుల సమక్షంలో నిర్వహించడం జరిగింది. భక్తులు మహిళలు కమిటీ సభ్యులు యూత్ కమిటీ సభ్యులు అందరూ కలిసిమెలిసి మొదటి రోజు మహాగణపతి పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ అధ్యక్షులు పురేందర్ రెడ్డి కమిటీ సభ్యులు చెంగల్ రెడ్డి జి ప్రసాద్ శ్రీనివాసరావు శ్రీధర్ రావు సుధాకర్ శ్రీనివాస్ రెడ్డి జలంధర్ రెడ్డి యూత్ కమిటీ సభ్యులు సాయి భార్గవ్ అశ్విత్ రిత్విక్ కిషోర్ రోహిత్ నందు కళ్యాణ్ క్రాంతి అనిల్ మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని భారీ గణనాథునికి పూజలు కిరణ్ పంతులు నిర్వహించారు.

## తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వ్యక్తిగత సహాయకుడు జయపాల్ రెడ్డిని పరామర్శించిన కాంగ్రెస్ శ్రేణులు...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి వ్యక్తిగత సహాయకుడు జైపాల్ రెడ్డి తండ్రి వెల్దండ రామచంద్రా రెడ్డి ఇటీవల పరమపదించారు. ఈ సందర్భంగా నాగర్ కర్నూల్ జిల్లాలోని తిరుమలాపూర్ గ్రామంలో స్వగృహంలో జైపాల్ రెడ్డిని వారి కుటుంబ సభ్యులన తెలంగాణ స్టేట్ ఫైనాన్స్ కమిషన్ సభ్యులు సంకేపల్లి సుధీర్ రెడ్డి, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం, టీపీసీసీ సెక్రటరీ గజ్జి భాస్కర్ తదితరులు కలిసి పరామర్శించారు. అనంతరం రామచంద్ర రెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ ఈ దుఃఖ సమయంలో వారి కుటుంబానికి ఆ భగవంతుడు ధైర్యాన్ని, శాంతిని ప్రసాదించాలని ప్రార్థిస్తున్నానని అన్నారు.


## భరత్ నగర్ కాలనీలో వినాయక పూజలో పాల్గొన్న డాక్టర్ పట్లోళ్ల నాగిరెడ్డి...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** కూకట్పల్లిలోని భరత్ నగర్ కాలనీ హరిహర క్షేత్రంలో వినాయక చవితి సందర్భంగా కాలనీ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు ,కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షులు నాగిరెడ్డి విగ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు టి .కృష్ణసూరి వినాయక పూజా కార్యక్రమాలు నిర్వహించి వినాయక వ్రత కథ ప్రవచనం చేశారు.కార్యక్రమంలో భారత్ నగర్ కాలనీ పెద్దలు భక్తులు అందరూ కూడా కుటుంబ సమేతంగా పాల్గొని స్వామివారిని సేవించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా నాగిరెడ్డి మాట్లాడుతూ ప్రజలందరూ కూడా ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షిస్తూ పూజల నిర్వహించినట్లు తెలియజేశారు.

## జర్నలిస్టు కేపీ వాహనం ధ్వంసం కేసులో వీడిన మిస్టరీ

### షాద్ నగర్ సిఐ విజయకుమార్..




షాద్ నగర్ సీనియర్ జర్నలిస్ట్, టిడబ్ల్యూజేఎఫ్ నేత ఎం.డి ఖాజా పాషా (కేపీ) తార్ వాహనం ధ్వంసం కేసులో పురోగతి లభించింది. గత కొన్ని రోజుల క్రితం అర్ధరాత్రి వాహన అద్దాలను ధ్వంసం చేసిన ఘటన పై రంగారెడ్డి జిల్లా, షాద్ నగర్ ప్రాంత జర్నలిస్టులతో పాటు స్థానిక రాజకీయ పార్టీల నాయకులు, సామాజిక వేత్తలు తీవ్రంగా స్పందించారు. ఈ నేపథ్యంలో వాహనం ధ్వంసం పై కేసు నమోదు చేసుకున్న సీఐ విజయ్ కుమార్ పోలీసు సిబ్బందితో కలిసి ఈ వ్యవహారంలో ముమ్మర దర్యాప్తు చేశారు. జర్నలిస్ట్ కేపీ వాహనం ధ్వంసం కేసులో పలువురు అనుమానితులను రైతు కాలనీలో విచారించారు. ఈ నేపథ్యంలో రైతు కాలనికి చెందిన ఎం.డి ఖలీల్ వాహనం ధ్వంసం కేసులో ప్రధాన నిందితుడిగా పోలీసులు తేల్చారు. సాంకేతిక ఆధారాలు, సిసి టీవీ ఫుటేజ్ తదితర విషయాలను పరిగణలోకి తీసుకొని ఎండి ఖలీల్ పై కేసు నమోదు చేయడం జరిగిందని సిఐ విజయకుమార్ మీడియాకు గురువారం తెలిపారు. మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానంగా ఇచ్చారు. ఇదిలా ఉండగా గతంలో జర్నలిస్టు కేపీపై ఖలీల్ కేసులు పెట్టారని ఆ కేసులు కూడా కోర్టులో కొట్టివేయడం జరిగిందని ఈ నేపద్యంలో ఇటీవల కాలంలో కాలనీలో జర్నలిస్టు కేపీ మరొకరికి మధ్య వాగ్వాదం జరిగిన విషయాన్ని గుర్తించి వాహనాన్ని ధ్వంసం చేస్తే అతనిపైకి ఈ నేరం వస్తుందనే కుట్రతో వాహనాన్నీ ఖలీల్ కారు ధ్వంసం చేయడం జరిగిందని ఈ కేసులో తెలిసింది. విధ్వంసం వెనుక మరికొందరి హస్తం ఉండవచ్చని జర్నలిస్ట్ కేపీ పోలీసు శాఖకు వినతి చేయడంతో ఆ దిశలో కూడా కేసును దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఇదిలా ఉండగా జర్నలిస్ట్ కేపీని మీడియా వివరణ కోరగా గతంలో కొందరి ప్రోత్బలంతో తనపై తప్పుడు కేసులు తనపై నమోదు చేయడం జరిగిందని, ఇప్పుడు కొందరి ప్రోత్బలంతోనే తన వాహనంపై దాడి చేశారని అనుమానాలను ఆయన వ్యక్తం చేశారు. ఏది ఏమైనప్పటికీ జర్నలిస్ట్ కేపీ వాహనం ధ్వంసం కేసులో మిస్టరీ వీడినందుకు పోలీసులకు స్థానిక జర్నలిస్టులు ధన్యవాదాలు తెలిపారు.ఎందుకు దొరిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఇలాంటి సంఘటనలు పునరావృత్తం జరగకుండా చూసుకోవాలని కోరారు..

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం



## పేదలకు ఆపన్న హస్తం ముఖ్యమంత్రి సహాయనిధి: టిపిసిసి ఉపాధ్యక్షులు బండి రమేష్



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** పేదలకు ఆపన్న హస్తం ముఖ్యమంత్రి సహాయనిధి అని టిపిసిసి ఉపాధ్యక్షులు బండి రమేష్ పేర్కొన్నారు. కూకట్పల్లి నియోజకవర్గం బాలానగర్ డివిజన్ రాజు కాలనీ కి చెందిన రాసమల్ల అనసూయ అనారోగ్యం కారణంగా నిమ్స్ హాస్పిటల్ లో సర్జరీ చేయాలని సూచించడం తో వారి కుమారుడు రాజేందర్ కూకట్పల్లి లోని గొట్టుముక్కల వెంకటేశ్వర రావు కార్యాలయంలో సంప్రదించగా జివిఆర్ బండి రమేష్ ద్వారా ముఖ్యమంత్రి సహానిది కి దరఖాస్తు చేయించడం జరిగింది. ప్రభుత్వ పెద్దల సహకారంతో వారికి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా నాలుగు రక్షల రూపాయలు మంజూరు అయ్యాయి. ఆ లెటర్ ని కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో టిపిసిసి ఉపాధ్యక్షులు, కూకట్పల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ చేతుల మీదుగా వారి కుమారుడికి అందజేశారు. ఈ కార్యక్రమంలో గొట్టుముక్కల వెంకటేశ్వర రావు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మెన్ లక్ష్మయ్య,కొప్పిశెట్టి దినేష్, సాధు ప్రతాప్ రెడ్డి, గంధం రాజు, ఆకారం అనిల్, పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాధితులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, బండి రమేష్ కి, గొట్టుముక్కల వెంకటేశ్వర రావుకి కృతజ్ఞతలు తెలియజేశారు.

## సీనియర్ పాత్రికేయులు విద్యా వెంకట్‌ను పరామర్శించిన మాజీ మంత్రి వి శ్రీనివాస్ గౌడ్...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** సీనియర్ పాత్రికేయులు విద్యా వెంకట్ ను మాజీ మంత్రి వి శ్రీనివాస్ గౌడ్ బుధవారం కూకట్పల్లిలోని రాందేవరావు ఆసుపత్రిలో పరామర్శించారు. కథ పది రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన విద్యా వెంకట్ రాందేవ్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు సమాచారం తెలుసుకున్న మాజీ మంత్రి ఆసుపత్రిలో కలిసి పరామర్శించి ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి వర్గాలు మెరుగైన వైద్య సౌకర్యం అందించి త్వరగా కోలుకునే విధంగా చూడాలని డాక్టర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు దయాసాగర్, స్థానిక నాయకులు దుంబాల శ్రీనివాస్ రెడ్డి తదితరులు పరామర్శించిన వారిలో ఉన్నారు.

## ఆల్విన్ కాలనీ సాయి నగర్ వెస్ట్‌లో పూజలు చేసిన కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** వినాయక చవితి సంధర్భంగా ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ డివిజన్ పరిధిలోని సాయి నగర్ వెస్ట్ లో సీనియర్ నాయకులు శివరాజ్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మండపాన్ని సందర్శించి, గణేష్ పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ వినాయక చవితి పండుగను ప్రజలందరూ భక్తి శ్రద్ధలతో కుల మతాలకు అతీతంగా అందరూ కలిసిమెలిసి జరుపుకోవాలని అన్నారు. భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో మండపాల వద్ద కరెంట్ వైర్లు వంటివి ఏమి లేకుండా తగు జగర్తలు తీసుకోవాలని తెలియచేసారు. ఇంకా కొన్ని గంటలు వర్షం ఇలాగే కొనసాగే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరిస్తునందున ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. డివిజన్ ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు, మహిళలు, భక్తులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## అమరులైన సమరయోధుల చరిత్రను వివరిస్తాం

- తెలంగాణ విమోచన దినోత్సవ ఉత్సవ కమిటీ సమావేశంలో పాల్గొన్న రాంచందర్ రావు
- హాజరైన రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి



హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో తెలంగాణ విమోచన దినోత్సవ ఉత్సవ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి కమిటీ ఛైర్మన్ అంజిరెడ్డి ఎమ్మెల్సీ అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి, నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి, ఎమ్మెల్సీ మాల్కం కొమరయ్య, మధుసూదన్ రెడ్డి , విక్రమ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు మాట్లాడుతూ నియంతృత్వ పాలనకు వ్యతిరేకంగా పోరాడి అమరులైన సమరయోధుల చరిత్రను ప్రజలకు చేరవేయడానికి బీజేపీ సిద్ధమవుతోందని అన్నారు. 17 సెప్టెంబర్‌ను విమోచన దినోత్సవంగా అధికారికంగా జరపాలని బీజేపీ 1998 నుండే నిరంతరం పోరాటం చేస్తున్నదని గుర్తు చేశారు. తెలంగాణ విమోచన పోరాట చరిత్రను విద్యార్థులకు పాఠ్యాంశంగా చేయాలని, రజాకారుల దారుణాలకు ఎదురు నిలిచిన తెలంగాణ వీరుల త్యాగాలను కొత్త తరాలు తెలుసుకోవాలని పేర్కొన్నారు. అలాగే, తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తరువాత గత ప్రభుత్వం ఎంఐఎం ఒత్తిడికి భయపడి ఈ దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించలేదని, ఇప్పటి ప్రభుత్వం కూడా "జాతీయ సంఖ్యత దినోత్సవం" పేరుతో నిజమైన చరిత్రను వక్రీకరించిందని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా జరపకపోయినా, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారి నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం 2023లో ఈ దినోత్సవాన్ని అధికారికంగా ప్రకటించి, కేంద్ర సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తోందని ఆయన గుర్తు చేశారు..

## మీరు ఎవరి భజన చేస్తున్నారు స్వామి..?

- ఆధ్యాత్మికత కోసం ఇచ్చిన భూమి ఎక్కడికి పోయింది..?
- దొంగే దొంగ అని అరవడం న్యాయమా..?
- మలయాళ స్వామి ఆశ్రమ స్వామీజీ దయానంద పై విచారణ చేయండి
- మలయాళ స్వామి ఆశ్రమ అక్రమాలపై అధికారులు విచారణ జరపాలి
- ఆశ్రమ భూమిని స్వామి భార్యపై ఎందుకు బదలాయింపు చేశారు
- దేవునిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ రవి గౌడ్ సంచలన వ్యాఖ్యలు



షాద్ నగర్ మలయాళ స్వామి ఆశ్రమ స్వామీజీ దయానంద అలియాస్ రామ్ రెడ్డి అవినీతి అక్రమాలపై అధికారులు విచారణ జరపాలని ఫరూక్ నగర్ మండలం దేవులపల్లి గ్రామ మాజీ సర్పంచ్ రవి గౌడ్ డిమాండ్ చేశారు. గ్రామంలో ఓ స్థల వివాదమై రేగిన అలజడి పట్ల ఆయన స్పందించారు. మలయాళ స్వామి ఆశ్రమ నిర్వాహకుడు దయానంద అలియాస్ రామ్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను రవి గౌడ్ ఖండించారు. గ్రామంలో సర్వేనెంబర్ 987, 988లో ఆనాడు తమ గ్రామ రాణి వారు సరళాదేవి ఆధ్యాత్మిక యోజనతో గ్రామంలో నిరంతరం భజన చేయాలని శ్రీ మలయాళ స్వామి ఆశ్రమానికి ఐదు ఎకరాల 8 గంటల భూమిని దాన పూర్వకంగా ఇచ్చారని, ఆ తరువాత సదరు ఆశ్రమ భూమినిపట్టా చేసుకున్న స్వామి దయానంద అలియాస్ రామ్ రెడ్డి కొంత భూమిని అందులో విక్రయించారని అందులో రెండు ఎకరాల భూమిని స్వామి భార్య రాధాబాయి రాంరెడ్డి పేరిట ఎలా మార్పిడి జరిగిందో భక్తులకు నియోజకవర్గ ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. ఆధ్యాత్మిక భూమిని ఎలా విక్రయించి ఎలా తన భార్య పేరుట చేశారు ప్రజలకు నిజస్వరూపం తెలిపాలని స్వామిని డిమాండ్ చేశారు. ఆధ్యాత్మికతను ఆసరాగా చేసుకుని భక్తుల మనోభావాలతో ఆటలాడుతున్న స్వామీజీపై షాద్ నగర్ ప్రాంతంలో ఎన్నో ఆరోపణలు విమర్శలు ఉన్నాయని గతంలో మాజీ ఎమ్మెల్యే బక్కని నరసింహులు, అదేవిధంగా పలభట్ల వంశం వారు అనేక ఆరోపణలు చేసి స్వామీజీ చేస్తున్న అక్రమాలపై నిలదీసిన సాక్షాదారాలు తమ వద్ద ఉన్నాయని రవి గౌడ్ పేర్కొన్నారు. గ్రామంలో 1038 సర్వేనెంబర్ లో ప్రభుత్వ గైరాన్ భూమి ఉందని ఈ భూమితో మలయాళ స్వామి ఆశ్రమానికి ఏం సంబంధం అని ఆయన ప్రశ్నించారు. ఈ భూమిలో ఎవరు కబ్జా ఉన్నారు. అసలు ఈ భూమికి స్వామికి ఏం సంబంధం అని గ్రామస్తులు నిలదీస్తున్నారని రవి గౌడ్ పేర్కొన్నారు. ఐదు ఎకరాల ఎనిమిది గంటలు ఉన్న ఆశ్రమ భూమిని మూడు ఎకరాల 8 గంటల స్థలాన్ని ఎలా అమ్ముకున్నారని అది స్వామీజీ తాత జాగిరా అని రవి గౌడ్ ప్రశ్నించారు. స్వాములు సన్యాసులుగా ఉంటారని కానీ ఈ స్వామి తన భార్య పేరిట రెండు ఎకరాల భూమిని ఎలా పట్టా చేశారని రవి గౌడ్ ప్రశ్నించారు. న్యాయపోరాటం కోసం తాము కూడా ఎంతవరకైనా సిద్ధంగా ఉన్నామని గ్రామం మొత్తం ఏకమవుతుందని ఆధ్యాత్మికంగా కేటాయించిన భూమిని గ్రామానికి అవసరాలకు విడిచి పెట్టాలని అనవసరంగా భూమిని కాజేయాలని గ్రామస్తుల మధ్య చిచ్చుపెట్టాలని ప్రయత్నిస్తే తాము కూడా ఊరుకోబోమని రవి గౌడ్ హెచ్చరించారు. దయానంద స్వామి అలియాస్ రామిరెడ్డి పై పూర్తి న్యాయ విచారణ జరపాలని అధికారులు కూడా ఇతని అక్రమాలపై నిజనిర్ధారణ చేసి మలయాళ స్వామి ఆశ్రమాన్ని కూడా కాపాడాల్సిన బాధ్యత ఉందన్నారు.


## సభ్యత్వాలే లేవు కానీ రాజీనామాలా...?

- అభివృద్ధిని చూడలేకనే కుట్రలు పన్నుతున్నారు!
- గతంలో ఉన్నవాళ్లే మళ్ళీ తిరిగి చేరారు.!
- ప్రజలకు సేవ చేసేవాళ్ళే కాంగ్రెస్ లో ఉంటారు.!
- దమ్ముంటే పత్రికా ముఖంగా వివరాలు తెలపండి.!
- స్థానిక ఎన్నికల కోసమే బీజేపీ నాయకుల కుయుక్తులు!
- ఇటీవల కొంత మంది బిజెపిలో చేరారనే వ్యాఖ్యలపై కాంగ్రెస్ సీనియర్ నాయకులు శ్రీధర్ రెడ్డి ఫైర్!



కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బీజేపీ లో జిల్లా,రాష్ట్ర నాయకత్వం ఆధ్వర్యంలో చేరినట్లు బీజేపీ నాయకులు చెబుతున్న ప్రచారాలపై కేశంపేట మాజి సర్పంచ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు శ్రీధర్ రెడ్డి మండిపడ్డారు. గురువారం కేశంపేట మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల కాంగ్రెస్ పార్టీ నుండి 50 మంది పార్టీ కి రాజీనామా చేశామని చెబుతున్న వారు అసలు కాంగ్రెస్ పార్టీకి సంబంధం లేని వారన్నారు. కాంగ్రెస్ పార్టు6 ఎవరు వీడలేదని, గతంలో బిజెపి పార్టీలో ఉన్న వాళ్లే మళ్ళీ ఆ పార్టీ కండువాలు వేసుకుని అందర్నీ మభ్య పెట్టే ప్రయత్నం చేస్తున్నారన్నారు . అసలు కాంగ్రెస్ పార్టీలో సభ్యత్వమే లేదు రాజీనామా ఎలా చేస్తారని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలక సభ్యత్వం కూడా లేదని, అలాంటివారు ఎవరైనా పార్టీని విడినట్లైతే వారి పూర్తి వివరాలు ఒక్కొక్కరిగా బయటపెట్టాలని డిమాండ్ చేశారు. మీకు దమ్ముంటే పత్రిక మీడియా ముఖంగా ఆధారాలు చూపాలని సవాల్ విసిరారు. నియోజకవర్గ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో ఘనమైన అభివృద్ధి జరుగుతుందని, అభివృద్ధిని జీర్ణించుకోలేక కొంతమంది అవాకులు, చెవాకులు పేలుతున్నారని మండిపడ్డారు. ప్రజలకు సేవ చేసే వాళ్ళే కాంగ్రెస్ పార్టీలో ఉంటారని అన్నారు. స్థానిక సంస్థలు ఎన్నికలు వస్తున్నాయి కాబట్టి ఎన్నికల కోసమే పార్టీనీ వీడుతున్నట్లు ప్రకటిస్తూ ప్రజలను మభ్యపెడుతున్నారని మండిపడ్డారు. బిజెపి నాయకులు చేసేవన్నీ నియోజకవర్గ ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. అభివృద్ధి కోసం అందరూ కలిసి రావాలని సూచించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## గణేషుడికి ప్రత్యేక పూజలు చేసిన సాత రాఘవేందర్ సుష్మ దంపతులు



**శంకర్‌పల్లి: ఆగస్టు 28: తెలుగు వెలుగు:** శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని రైల్వే స్టేషన్ రోడ్డులో మాజీ సర్పంచ్ సాత ఆత్మలింగం ఇంటి ముందు గల గణేష్ యూత్ ఆధ్వర్యంలో 31 వ సారి ఏర్పాటు చేసిన వినాయక మండపంలో మొదటి రోజు బుధవారం రాత్రి రాఘవేంద్ర సుష్మ దంపతులు గణేశుడికి ప్రత్యేక పూజలు చేసి స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం భక్తులకు తీర్థ, ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కాశెట్టి మోహన్, అరుణోదయ క్లబ్ అధ్యక్షుడు పాండురంగారెడ్డి, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## గణేషుడికి ప్రత్యేక పూజలు చేసిన బిక్షపతి బాలమణి దంపతులు



**శంకర్‌పల్లి: ఆగస్టు 28: తెలుగు వెలుగు:** శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని సాయి నగర్ కాలనీ శిశు మందిర్ రోడ్డులో ఇంటి ముందు గల యువగణేష్ యూత్ ఆధ్వర్యంలో 3 వ సారి ఏర్పాటు చేసిన వినాయక మండపంలో మొదటి రోజు బుధవారం రోజు రాత్రి బిక్షపతి బాలమణి దంపతులు గణేశుడికి ప్రత్యేక పూజలు చేసి స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం భక్తులకు తీర్థ, ప్రసాదాలు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో కాలనీవాసులు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సహకారంతో.. కాలనీలో తీరిన విద్యుత్ సమస్య

### - యువనేత మున్నా కృషికి అభినందనలు



షాద్ నగర్ పట్టణంలోని 24 వ వార్డులో ఆశా కాలనీలో గత కొన్నేళ్లుగా విద్యుత్ కాంతులు లేక చీకటి అలుముకుందని స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు స్థానిక కాంగ్రెస్ యువ నాయకుడు మురళీకృష్ణ గౌడ్ (మున్నా) సమస్య తెలియజేయడంతో వెంటనే స్పందించి విద్యుత్ పనులను చేపట్టి సమస్యలు పరిష్కరించారు. గురువారం విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేసి విద్యుత్ కాంతు లను ప్రసరించేలా చేశారు. స్థానిక మున్సిపల్ కమిషనర్ సునీత రెడ్డి తదితరులు ఈ విద్యుత్ పండ్లను సమీక్షించారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఎంతో సహకరించి సమస్య పరిష్కారాన్ని కృషి చేసినందుకు యువ నాయకుడు మున్న ధన్యవాదాలు తెలిపారు. మున్న కృషిని పలువురు కాలనీ వాసులు అభినందించారు..



తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం
శుక్రవారం, 29 ఆగస్టు 2025



# జిల్లాలో కురిసిన భారీ వర్షాల పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలి: జిల్లా కలెక్టర్ పి .ప్రావీణ్య

**సంగారెడ్డి జిల్లా ఆగస్టు 28 తెలుగు వెలుగు ప్రతినిధి:** జిల్లాలో కురిసిన వర్షాలపట్ల అన్ని శాఖలు అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ పి .ప్రావీణ్య అధికారులకు ఆదేశించారు . గురువారం సంగారెడ్డి పట్టణ పరిధిలోని రేణిగుంట ఎర్రగుంట, మాసాను కుంట చెరువులు వరదనీటితో పొంగిపొర్లుతున్న నేపథ్యంలో కలెక్టర్ స్వయంగా పర్యటించారు. రేణిగుంట చెరువులో ఏర్పడిన గండిని పరిశీలించిన కలెక్టర్ తక్షణ మరమ్మత్తులు చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. చెరువు కట్టలు తెగిపోకుండా చర్యలు తీసుకోవాలని, నీరు సవ్యంగా కిందికి పారేలా మార్గాలు కల్పించాలని సూచించారు. ఈ సందర్భముగా కలెక్టర్ మాట్లాడుతూ – వాగులు, చెరువులు, కుంటల వద్దకు ప్రజలు వెళ్లకుండా ముందస్తు హెచ్చరికలు జారీ చేయాలని, రెవెన్యూ, పోలీస్, నీటి పారుదలశాఖ , మున్సిపల్ శాఖలు సమన్వయంతో కట్టుదిట్టమైన బందోబస్తు చర్యలు చేపట్టాలని కలెక్టర్ స్పష్టంచేశారు.జిల్లాలో ప్రజలకు తక్షణ సహాయం అందించేందుకు సమీకృత జిల్లా కార్యాలయ భవన సముదాయంలో కంట్రోల్ రూమ్ నంబర్ 08455 – 276155 ఏర్పాటు చేయబడిందని కలెక్టర్ తెలిపారు. కొనసాగుతున్న వర్షాల దృష్ట్యా, సంబంధిత అన్ని విభాగాలు, తక్షణ చర్యలు తీసుకోవాలని కార్యకలాపాలను ముమ్మరం చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలోని చెరువులు, వాగులు భారీ వర్షాల కారణంగా పొంగిపొర్లే పరిస్థితి నెలకొంది, ప్రతి చెరువు కట్టవద్ద ఇంజనీర్లు, క్షేత్ర అధికారులు తనిఖీ చేయాలి.చెరువుల సమీప గ్రామాలకు ముందస్తు హెచ్చరికలు ఇవ్వాలి. చెరువుల



కట్టలు,వాగులవద్ద ఇంజనీర్లు తనిఖీలు నిర్వహించి భద్రత చర్యలు చేపట్టాలని నీటిపారుదల శాఖ అధికారులను ఆదేశించారు . ఇంటింటికీ తిరిగి ఇంటెన్సివ్ జ్వర సర్వేలు నిర్వహించి, సత్వర చికిత్సఅందించాలని , ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు సామాజిక ఆరోగ్య కేంద్రాలలో అన్ని ముఖ్యమైన మందులు అందుబాటులో ఉండేలాచూసుకోవాలని అన్నారు. తండాలలో గర్భిణీ స్త్రీలు నిశితంగా పర్యవేక్షణలో ఉండాలని వైద్యాధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఆశా వర్కర్లు రోజువారీగా తండాలను సందర్శించి, గర్భిణీ స్త్రీల ఆరోగ్య పరిస్థితుల నివేదికలను సమర్పించాలని తెలిపారు . తాండా లలో గర్భిణీ స్త్రీలు ఎటువంటి ప్రమాద పరిస్థితిని ఎదుర్కోకుండా ముందస్తు వైద్య చర్యలు చేపట్టాలని ప్రతి కేసును నిశితంగా పర్యవేక్షించి, తల్లీబిడ్డల రక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని వైద్యాధికారులను అన్నారు .మునిసిపాలిటీలు గ్రామ పంచాయతీ ప్రాంతాలలో వర్షపు నీటి నిల్వలు లేకుండా ఎప్పటికప్పుడు తొలగించే చర్యలు చేపట్టాలని కలెక్టర్ స్పష్టం చేశారు. దోమల పెరుగుదలను అరికట్టేందుకు ఆయిల్ బాల్స్ వదలడం, దోమల మందు పిచికారి నిర్వహించడం తప్పనిసరి అని ఆదేశించారు. అన్ని లోతట్టు ప్రాంతాలు , మురుగు కాలువలను వెంటనే శుభ్రం చేయాలని తెలిపారు . వాహకాల ద్వారా సంక్రమించే వ్యాధులను నివారించడానికి పారిశుద్ధ్య చర్యలను బలోపేతం చేయాలన్నారు . పట్టణ ,గ్రామీణ ప్రాంతాలలో ముఖ్యమైన రహదారులు, జంక్షన్లలో గుంతలను వెంటనే పూడ్చే చర్యలు చేపట్టాలి. త్రాగునీరు కలుషితం కాకుండా చర్యలు చేపట్టాలని మిషన్ భగీరథ అధికారులకు కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రతి గ్రామంలో రోజువారీగా నీటి నమూనాలు సేకరించి ల్యాబ్ పరీక్షలు చేయాలి. ప్రతీ గ్రామ పంచాయతీ, మున్సిపాలిటీలో నీటి నిల్వ ట్యాంకులను క్లోరినేట్ చేసి శుద్ధి చేయాలి. మురికినీరు లేదా మట్టికణాలు కలిసిన త్రాగునీటిని శుద్ధి చేయడానికి అలమ్, క్లోరిన్ వాడకం తప్పనిసరని సూచించారు . ప్రధాన జాతీయ రహదారులు, రాష్ట్ర రహదారులు, గ్రామీణ రహదారులన్నీ క్షేత్రస్థాయిలో తనిఖీ చేయాలని పంచాయతీ రాజ్ అధికారులను ఆదేశించారు .వాహన రాకపోకలకు ఆటంకం కలుగకుండా, రహదారుల భద్రత, మరమ్మత్తుల తక్షణ చర్యలు చేపట్టాలని తెలిపారు . వర్షాల కారణంగా రహదారులు దెబ్బతినడం, గుంతలు ఏర్పడటం, వాహన రాకపోకలకు ఆటంకం కలుగకుండా తక్షణ తనిఖీలు నిర్వహించి కలగడం సహజం. క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించి నివేదికలు సమర్పించాలని తెలిపారు . రోడ్లలో గుంతలు ఉన్న చోట తాత్కాలిక మరమ్మత్తులు 48 గంటల్లోపు పూర్తిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్ డి ఓ రవీందర్ రెడ్డి , సంగారెడ్డి తహసీల్దార్ జయరామ్ , మునిసిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి , సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు .

# విజయవంతం అవ్వాలి.. ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు కే ప్రసాద్ రెడ్డి



**జహీరాబాద్ తెలుగు వెలుగు ప్రతినిధి ఆగస్టు 28:** వినాయకుని ఆశీస్సులతో తెలంగాణ రాష్ట్రంలో అన్ని వర్గాల వారు సుఖ సంతోషాలతో ఉండాలని రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ సారాధ్యంలోని ప్రజా ప్రభుత్వం విజయవంతం అవ్వాలని 2029లో దేశంలో కూడా ప్రజల హక్కులను కాపాడే ప్రజా ప్రభుత్వం అధికారంలోకి విచ్చేసి విఘ్నేశ్వరుని ఆశీస్సులతో ప్రజలకు జీవితాల్లో వెలుగు నింపాలని ఆకాంక్షిస్తూ జహీరాబాద్ నియోజకవర్గ ప్రజలకు అసెంబ్లీ కాంగ్రెస్ నాయకులకు కే ప్రసాద్ రెడ్డి వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. వర్షాలు సమృద్ధిగా కురిసి రైతులు పడి పంటలతో కళకళలాడాలని వ్యాపారస్తులు స్థిరాస్తి చరాస్తి వ్యాపారస్తులు ఎలాంటి ఆటంకాలు లేకుండా లాభాలు అర్జించాలని అన్ని వర్గాల ప్రజలను సుఖ సంతోషాలతో ఉండాలని ఆకర్షించారు

# వరద బాధితులను అన్ని విధాలుగా ఆదుకుంటామని మంత్రి హామీ

- ఇప్పటికే జిల్లాకు కోటి రూపాయలు వరద సహాయం
- అత్యధిక నిధుల మంజూరు కి ప్రభుత్వం సిద్ధంగా ఉంది
- హవేలీఘనపూర్ మండలం సర్ధన గ్రామానికి చెందిన బాధితులకు పరామర్శ
- వరదల్లో చిక్కుకున్న వారిని రక్షించడానికి విపత్తు నిర్వహణ, ఆర్మీ
- బృందాలు క్షేత్రస్థాయిలో రంగంలోకి ఉన్నాయి
- భారీ వర్షాలు వరదల వల్ల దెబ్బతిన్న రోడ్లు, కల్వర్టులు, బ్రిడ్జెస్ తాత్కాలికి మరమ్మతులు చేపట్టాం
- ప్రజలు అధైర్య పడవద్దు పాలనయంత్రాంగం అండగా ఉంది: మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి

**మెదక్ జిల్లా ఆగస్టు 28 తెలుగు వెలుగు ప్రతినిధి:** మెదక్కలెక్టరేట్కార్యాల యంలో భారీ వర్షాలు వరదల కారణంగా జిల్లా యంత్రాంగంతో సమీక్ష సమావేశంవరద బాధితులను అన్ని విధాల ఆదుకుంటామని వరద సహాయక చర్యలపై ఇప్పటికే కోటి రూపాయలు మంజూరు చేశామని అత్యధిక నిధుల మంజూరు కి ప్రభుత్వం సిద్ధంగా ఉందని మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు గడ్డం వివేక్ వెంకటస్వామితెలిపారు. గురువారంకలెక్టరేట్కార్యాలయంలో మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు, ప్రత్యేక అధికారి డాక్టర్ హరీష్, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, అదనపు కలెక్టర్ నగేష్, ఇతర శాఖల జిల్లా అధికారులతో మెదక్ జిల్లా భారీ వర్షాలు వరదలు సహాయక చర్యలపై సమీక్షించారు. ఈ



సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఒరిస్సాలో ఏర్పడిన ఉపరితల ద్రోని వలన మెదక్ జిల్లా వ్యాప్తంగా అధిక వర్షాలు కురుస్తున్నాయన్నారు 40 సంవత్సరాలలో మెదక్ జిల్లాలోఇంత మేరకు అత్యధిక భారీవర్షపాతంచూడలేదన్నారు. మనరాష్ట్రముఖ్యమంత్రివర్యులు వరదల వలన ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకూడదని తక్షణ సహాయక చర్యలు ముమ్మరం చేయాలని ఆదేశించినట్లు వివరించారు. పునరావాస కేంద్రాల్లో వరద బాధితులకు జిల్లా యంత్రాంగం అన్ని సౌకర్యాలు కల్పిస్తుందన్నారు. వరద నీరు చేరి బిల్డింగ్ పైకి చేరుకున్న ప్రజలను హెలికాప్టర్ ద్వారా తరలించాలని మెదక్ నియోజకవర్గ శాసనసభ్యులు మైనపల్లి రోహిత్ రావు విజ్ఞప్తి మేరకు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందని వాతావరణ ప్రతికూల ప్రభావంతో హెలికాప్టర్ వెళ్లలేని పరిస్థితి నెలకొందని చెప్పారు. విపత్తు నిర్వహణ బృందం సహాయక చర్యలు నిమగ్నమై వారిని పునరావస్ కేంద్రాలకు తరలించడం జరిగిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు. ఏ సమయంలోనైనా మెదక్ జిల్లాకు రావడానికి సిద్ధంగా ఉన్నారని చెప్పారు. జిల్లా అధికారులు



సమస్యనైనా తన దృష్టికి తీసుకురావాలని వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు చేపడుతామని వివరించారు.అనంతరం ఇరిగేషన్ వ్యవసాయ శాఖ, పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి శాఖల వారీగా వరద నష్టాన్నిఅడిగితెలుసుకున్నారుఈ సమావేశంలోజిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ ప్రకృతి విపత్కర పరిస్థితిలను సమర్థవంతంగాఎదుర్కోవడానికి జిల్లా పాలన యంత్రాంగం అప్రమత్తంగాఉందన్నారు.మెదక్ జిల్లా భారీ వర్షాలు వరద ఉధృతిపై హవేలి ఘనపూర్ మండలం జలదిగ్బంధంలో చిక్కుకుందనిఅత్యధికంగా 300 మిల్లీమీటర్లు మీటర్స్ వర్షపాతం నమోదయిందని తెలిపారు.పాపన్నపేట నిజాంపేట్ శంకరంపేట్, రామాయంపేట మండలాల్లో 200 మిల్లి మీటర్ల వర్షపాతం నమోదయింది అన్నారు. ఎస్డిఆర్ఎఫ్ (03) బృందాల సిద్ధంగా ఉన్నాయని, 40 మంది ఆర్మీ బెటాలియన్ రంగాల్లో ఉందన్నారు, రామాయంపేటలో వరద ఉధృతి వలన మిషన్ భగీరథ పైప్లైన్ డ్యామేజ్ అవ్వడం జరిగిందనివెంటనేపునరుద్ధరించడం జరిగిందన్నారు. పంచాయతీరాజ్ , రోడ్ల భవనాల శాఖ,ఇరిగేషన్ వరద నష్టాలను శాఖలు. తాత్కాలిక మరమ్మత్తులపై దృష్టి సారించారని, వరద ఉధృతి తగ్గిన వెంటనే . శాశ్వత మరమ్మత్తులపై చర్యలు చేపడతామన్నారు. ఆర్డీవోలుమండల ప్రత్యేక అధికారులు, పోలీస్ యంత్రాంగం ఎప్పటికప్పుడు ప్రజలను అప్రమత్తం చేస్తూ సహాయక చర్యలు నిమగ్నమై ఉందన్నారు అనంతరం మంత్రివర్యులు పునరావాసకేంద్రాలలో ప్రజల సౌకర్యాలు అడిగి తెలుసుకున్నారు, హెల్త్ క్యాంపును సందర్శించి ఎటువంటి అనారోగ్య పరిస్థితి తలెత్త కుండా చికిత్సలు అందించాలన్నారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# నిమజ్జనాల నేపథ్యంలో షాద్ నగర్‌లో చెరువుల పరిశీలన

**శంషాబాద్ డిసిపి రాజేష్ ఆధ్వర్యంలో స్థానిక అధికారులు పర్యటన**

**షాద్ నగర్ ప్రాంతాల్లో మూడు చెరువులను పరిశీలించిన పోలీసు అధికారులు**



వినాయక చవితి నవరాత్రులలో నేపథ్యంలో ఆయన చెరువుల్లో గణేష్ నిమజ్జన కార్యక్రమాలను సురక్షితంగా ఏర్పాటు చేసేందుకు షాద్ నగర్ పోలీసు శాఖ ఆధ్వర్యంలో శంషాబాద్ డిసిపి రాజేష్, షాద్ నగర్ ఏసిపి ఎస్ లక్ష్మీనారాయణ, పట్టణ సిఐ విజయ్ కుమార్ తదితరులు పలు చెరువులను సందర్శించారు. నవరాత్రుల ముగింపు అనంతరం ఈ ప్రాంతంలో ఏర్పాటు చేసిన వినాయకులను నిర్వాహకులు ఆయా ప్రాంతాల వారిగా చెరువులను విభజించి వాటిని నిమజ్జనం చేసే విధంగా ఏర్పాట్లు చేసేందుకు అధికారులు రూట్ మ్యాప్ నిర్ధారిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఇలాంటి అవచనియ సంఘటనలు అదేవిధంగా చెరువులలో సమృద్ధిగా నీరు ఉండడంతో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా నిమజ్జనానికి అనువుగా ఉన్న చెరువులను కొండలను డిసిపి రాజేష్ పరిశీలించారని స్థానిక సీఐ విజయకుమార్ తెలిపారు. ఈ సందర్భంగా పోలీసు శాఖ పరిధిలోని ఫరూక్ నగర్ లోని బొబ్బిలి చెరువు, దూసకల్, బుచ్చిగూడా చెరువులని పోలీసు అధికారులు సందర్శించారు. అదేవిధంగా బొబ్బిలిచెరువు వద్ద షాద్ నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీఖాన్ బాబర్, మున్సిపల్ కమిషనర్ సునీతా రెడ్డి, కాంగ్రెస్ నాయకులు పులిమామిడి శ్రీశైలం గౌడ్ వారి వెంట ఉన్నారు..

# భారీ వర్షాల దృష్ట్యా జిల్లాకు రెడ్ అలర్ట్.. జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి..

**అత్యవసరమైతే తప్ప ప్రయాణాలు చేయకూడదు,**

**పొంగిపోర్లే, వాగులు, వంకలను చూడటానికి వెళ్లకూడదు, దాటడానికి ప్రయత్నించకూడదు..**

**సంగారెడ్డి మహబూబ్ సాగర్ చెర్వు, సదాశివపేట ఊబ చెరువుల వద్ద నీటి మట్టాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ..**

**భారీ వర్షాల దృష్ట్యా అప్రమత్తంగా ఉండాలని అధికారులకు సూచనలు చేసిన జిల్లా ఎస్పీ శ్రీ పరితోష్ పంకజ్ ఐపిఎస్.**

**సంగారెడ్డి జిల్లా ఆగస్టు 28 తెలుగు వెలుగు ప్రతినిధి:** కుండపోతాల కురుస్తున్న వర్షాల దృష్ట్యా వాగువలు వంకలుపొంగిపొర్లుతున్నాయని, ఎగువప్రాంతాల నుండి వచ్చే వరద ప్రవాహం వలన ఆనకట్టల వద్ద ప్రమాద స్థాయినిపర్యాయవేక్షించడానికి జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్ఈ రోజు సంగారెడ్డి – మహబూబ్ సాగర్ చెర్వు, సదాశివపేట ఊబ – చెరువులను సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా . చెరువుల వద్ద నీటి మట్టాన్ని పరిశీలించి, వరద



ప్రవాహం వలన అత్యవసర పరిస్థితులు ఏర్పడితే.. ఏవైన గ్రామాలకు ప్రమాదం ఉండాని, ఇరిగేషన్ అధికారులకు అడిగి తెలుసుకున్నారు. పొంగిపోర్లే వాగులను చూడటానికి, దాటడానికి ఎవ్వరూ రాకుండా ప్రమాద సూచిక బోర్డు లను ఏర్పాటు చేయించాలని, ప్రమాద అంచున బ్రిడ్జ్ ల వద్ద బందోబస్తు




ఏర్పాట్లను చేయాలని అధికారులకు సూచించడం జరిగింది.శితిలావస్తాలో ఉన్న ఇండ్లలో నివాసం ఉండరాదని, నీళ్ళలో ఉన్న కరెంట్ పోల్స్ దగ్గర నుండి వెళ్లారాదని అన్నారు. రైతులు తడి చేతులతో బోర్ మోటార్/ స్టార్టర్ లను ముట్టుకోవద్దని అన్నారు. పొంగిపోర్లే వాగులు, వంకలను చూడటానికి, దాటడానికి ప్రయత్నించకూడదని, జలాశయాలు నిండు కుండలా మారి ప్రమాదాలు జరగటానికి అవకాశం ఉంటుందని అన్నారు. వినాయక మండపాల వద్ద షాక్ సర్క్యూట్ కాకుండా నాణ్యమైన ఎలెక్ట్రిక్ వైర్ కనెక్షన్ ఉండేలా చూడాలని, అత్యవసర సమయాలలో డైల్ 100 లేదా సమీప పోలీసు స్టేషన్ కు సమాచా రం అందించాలని జిల్లా ప్రజలకు సూచించారు.ఈ విజిటింగ్ లో ఎస్పీ గారి వెంబడి సంగారెడ్డి డిఎస్పీ సత్యయ్య గౌడ్, ఆర్.ది.ఓ రవీందర్ రెడ్డి, టౌన్ ఇన్స్పెక్టర్ రమేష్, సదాశివపేట మున్సిపల్ కమిషనర్, ఇన్స్పెక్టర్ వెంకటేశ్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# ఆశ్రమ భూమిని కాపాడండి.

**స్వామి దయానంద, మలయాళ స్వామి ఆశ్రమం.**

రంగారెడ్డి జిల్లా, ఫరూక్ నగర్ మండలం దేవునిపల్లి గ్రామంలో 40 సంవత్సరాల క్రితం మలయాళ స్వామి ఆశ్రమానికి అడిగ్రాబానికి చెందిన గంపా కుటుంబం 1038 సర్వే నెంబర్ లో రెండు ఎకరాల భూమిని దానంగా ఇచ్చినట్లు, ఆభూమిని ఎవరికి అమ్మటం గాని, ఇవ్వటం గానీ జరగలేదని, ఆ భూమిని అన్యాక్రాంతం కాకుండా అధికారులు సర్వే చేసి , హద్దులు నిర్ణయించి, అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని స్వామి దయానంద కోరారు.



# జలదిగ్బంధంలో రామాయంపేట

**● గత మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు పొంగి పొర్లుతున్న వాగులు,వంకలు.. ● మెదక్ జిల్లాలో..మంత్రి పర్యటన ● లోతట్టు ప్రాంతాల్లోని ప్రజల కోసం సహాయక చర్యలు తీసుకోవాలి.. ● ప్రభుత్వ యంత్రాంగం ప్రజలను కాపాడే పనిలో నిమగ్నమై ఉంది.. ● వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ**





**మెదక్ జిల్లా ఆగస్టు 28 తెలుగు వెలుగు ప్రతినిధి** రామాయంపేటలో వరద ప్రభావిత ప్రాంతాల్లో గురువారం రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహపర్యటించారు. వరద బాధితులతో మాట్లాడారు.లోతట్టు ప్రాంతాల్లోని ప్రజల కోసం సహాయక చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. గత రెండు,మూడు రోజుల నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న అతి భారీ వర్షాల వల్ల రామాయంపేటజలదిగ్బంధంలో చిక్కుకుందన్నారు.గత రెండు రోజుల నుండి భారీ వర్షాలలో చిక్కుకున్న 60 మందిని జిల్లా డిజాస్టర్ యంత్రాంగం , రెవిన్యూ , పోలీసులు , వైద్య ఆరోగ్యశాఖ అధికారులు కాపాడారన్నారు. ఇద్దరూవ్యక్తులుగల్లంతయ్యారన్నారు.వరదల్లోకొట్టుకుపోయిన ఒకరి మృతదేహం లభించిందని మంత్రి వెల్లడించారు . ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిరంతరం పర్యవేక్షిస్తున్నారన్నారు.ప్రభుత్వం పూర్తి అప్రమత్తతో ఉందన్నారు.జిల్లా కు చెందిన ప్రభుత్వ యంత్రాంగం ప్రజలను కాపాడే పనిలో నిమగ్నమై ఉన్నారన్నారు. వరద ప్రాంతాల్లో, లోతట్టు ప్రాంతాల్లో చేపట్టిన సహాయక చర్యలపై జిల్లా కలెక్టర్, ఎస్పీ లతో మంత్రి టెలిఫోన్లో సమీక్షించారు.గత 50 ఏళ్ల లో ఇంతటి భారీ వర్షాలను చూడలేదని స్థానిక ప్రజలు మంత్రికి తెలిపారు.మెదక్ జిల్లాలోని రామాయంపేట లోని కామారెడ్డి రోడ్ లో ఉన్న బీసీ కాలనీ నీటి మునిగిన ఇండ్లను వరదని ఉద్రిత్తిని మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావుపరిశీలించారు. రామాయంపేటలోని వరద ప్రభావిత ప్రాంతాలను లోతట్టు ప్రాంతాలను మాజీ శాసనసభ్యులు మైనంపల్లి హనుమంతరావుతో కలిసి మంత్రి దామోదర్రాజనర్సింహ పరిశీలించారు. లోతట్టు ప్రాంతాలలో నివసిస్తున్న స్థానిక ప్రజలను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. లోతట్టు ప్రాంతాలలో ఉన్న ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించి, వారికి నిత్యవసర వస్తువులను భోజనాలను బట్టలను బెడ్ షీట్లను అందజేయాలని మంత్రి దామోదర్ రాజనర్సింహ రెవిన్యూ అధికారులను ఆదేశించారు. నిజాం పేట మల్క చెరువు , కోనాపూర్ , నందిగామ రోడ్డు లో దెబ్బ తిన్న బ్రిడ్జి , సాయి చెరువు అలుగు లను క్షేత్ర స్థాయిలో మంత్రి దామోదర్ రాజనర్సింహా పరిశీలించారు.వచ్చే రెండు మూడు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో వరద ప్రభావిత ప్రాంతాలలోని ప్రజలు రెవిన్యూ , పోలీస్ ,డిజాస్టర్ మేనేజ్మెంట్ సిబ్బందికి సహకరించాలని మంత్రి ప్రజలకు సూచించారు. భారీ వర్షాల కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు సురక్షితమైన ప్రదేశాలలో ఉండాలని సూచించారు. దెబ్బతిన్న ఇండ్లు , పాక్షికంగా దెబ్బతిన్న ఇండ్లుపరిశీలించారు.ప్రభుత్వం పూర్తి అప్రమత్తతో ఉందన్నారు జననష్టం జరగకుండా నష్ట నివారణ చర్యలనుచేపడుతున్నామన్నారు .దెబ్బతిన్న రోడ్లను త్వరలో పునరుద్ధరిస్తామన్నారు. పంట నష్టం, ఆస్తి నష్టం అంశాలను రెవిన్యూయత్రాంగం అంచనాలు రూపొందిస్తున్నారన్నారు.గత 50 ఏళ్ల చరిత్రలో ఇంతటి వర్షంకురవలేదన్నారు. రామాయంపేట , కామారెడ్డి, మెదక్ లలోని కొన్ని మండలాలలో, ప్రాంతాలలో సుమారు 200 మిల్లీమీటర్ల వర్ష పాతం నమోదయింద అన్నారు. ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రభుత్వం పూర్తి సహాయ సహకారాలు అందజేస్తుందని మంత్రి వెల్లడించారు. ప్రజలకు పూర్తి అండగా ప్రభుత్వ యంత్రాంగం ఉందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , మంత్రులు , రాష్ట్ర , జిల్లాస్థాయి అధికారులు నిరంతరం సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నామని మంత్రి దామోదర్ రాజనర్సింహా అన్నారు.

---

# సీజనల్ వ్యాధులపై అప్రమత్తమైన వైద్య ఆరోగ్యశాఖ

**● భారీ వర్షాల కారణంగా వచ్చే సీజనల్ వ్యాధుల నివారణకు చర్యలు ● శ్రయించి అప్పుల పాలు కావద్దు ఇల్లు గుల్ల చేసుకోవద్దు- డి ఎం అండ్ హెచ్ ఓ ● ప్రైవేట్ హాస్పిటల్లు ఇష్టరాజ్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు ● ప్రభుత్వ ఆసుపత్రుల్లో మందుల కొరత లేదు. ● మెరుగైన వైద్యం కోసం ప్రభుత్వ హాస్పిటల్లకు సంప్రదించండి.! ● షాద్ నగర్ ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసిన-డిఎంఅండ్ హెచ్ఓ వెంకటేశ్వర్లు**



**షాద్ నగర్,ఆగస్టు 28:** వానాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు రంగారెడ్డి జిల్లా డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ వెంకటేశ్వర్లు..గురువారం షాద్ నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యురాలు డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ విజయలక్ష్మి ఆధ్వర్యంలో వర్షాకాలం ప్రారంభం కావడంతో సీజనల్ వ్యాధులు పెరగకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. సీజనల్ వ్యాధుల ముందస్తు కేసులను గుర్తించడానికి మరియు ప్రజలకు అవగాహన కల్పించడానికి అంతటా ఇంటింటి సర్వేలు ప్రారంభిస్తామని చెప్పారు.వైద్యం కోసం వచ్చే రోగులను ఇబ్బందులకు గురి చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. భారీ వర్షాల కారణంగా వచ్చే సీజనల్ వ్యాధులను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వ ఆరోగ్య శాఖను అప్రమత్తం చేయడం జరిగిందని అన్నారు. రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తున్న కారణంగా ఈగలు దోమల వల్ల మలేరియా, డెంగ్యూ,టైఫాయిడ్ వంటి విషపూరిత జ్వరాలు వస్తున్నాయని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. సీజనల్ వ్యాధులను దృష్టిలో ఉంచుకొని ఆరోగ్య శాఖ పరిధిలో అందరికీ సెలవులు రద్దు చేయడం జరిగిందని తెలియజేశారు. ప్రభుత్వ ఆరోగ్య ఉప కేంద్రాల్లో ఎక్కడ మందుల కొరత లేకుండా అన్ని సెంటర్లలో మందులు అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకున్నామని అన్నారు. ప్రతి ఒక్కరూ ప్రభుత్వ ఆసుపత్రులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు పరిసరాల్లో ఎక్కడ నీరు నిలవకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని కోరారు.ప్రతి గ్రామంలో పంచాయతీల సమన్వయంతో ఆరోగ్య కార్యకర్తలు పనిచేసేలా చూసుకుంటున్నామని 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఆరోగ్య కార్యకర్తలు ఉంటారని అన్నారు. ముఖ్యంగా పసిపిల్లలు,గర్భిణీలు, వృద్ధులు కాచి చల్లార్చిన నీటిని తాగాలని సూచించారు. ముఖ్యంగా ప్రైవేట్ హాస్పిటల్స్ కు వెళ్లకూడదని ప్రభుత్వ హాస్పిటల్లో అన్ని సేవలు అందుబాటులో ఉన్నాయని అన్నారు. ప్రైవేట్ హాస్పటలను సంప్రదించి అప్పుల పాలు కావద్దని ఇల్లు గుల్ల చేసుకోవద్దని కోరారు. ఈ ప్రైవేట్ హాస్పిటల్స్ యాజమాన్యం వారు ఐ జి జి, ఐ జి ఎం, ఎలిసా పరీక్షలు చేయించుకున్న తర్వాత అందులో పాజిటివ్ అని నిర్ధారణ అయితేనే డెంగ్యూ కేసుగా వ్యవహరించాలని రక్తంలో ప్లేట్లెట్స్ తగ్గినంతమాత్రాన డెంగ్యూ కేసులుగా చూడొద్దని కోరారు. ప్రతి ప్రభుత్వ ఆరోగ్య ఉప కేంద్రంలో ఉచిత టెస్టులు చేయించుకొని వ్యాధిని నిర్ధారించుకోవాలని అన్నారు. ఆర్ఎంపీలు అర్హతకు మించి వైద్యం చేయకూడదని అలా చేసే కఠినమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో షాద్నగర్ డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ విజయలక్ష్మి, హాస్పిటల్ సూపరింటెంట్ విష్ణువర్ధన్, హెల్త్ ఎడ్యుకేటర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

---

# మలయాళ స్వామి ఆశ్రమ నిర్వాహకుడు దయానందపై విచారణ జరపాలి

**షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింలు డిమాండ్**

**ఆశ్రమ అక్రమాలపై రంగారెడ్డి జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలి**

**మలయాళ స్వామి ఆశ్రమ ఆస్తులను కాపాడాలి**



షాద్ నగర్ శ్రీ మల్లయ్య స్వామి ఆశ్రమ నిర్వాహకుడు దయానంద పై ప్రభుత్వం విశాల జరపాలని షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు బక్కని నర్సింలు డిమాండ్ చేశారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. మలయాళ స్వామి ఆశ్రమ నిర్వాహకుడు ఆశ్రమ ఆస్తులను పక్కదారి పట్టిస్తూ అనేక ఆస్తుల విషయంలో వివాదాస్పదంగా వ్యవహరిస్తున్నారని దీనిపై రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి స్పందించి తగు విచారణ జరపాలని ఆయన ఈ సందర్భంగా కోరుతున్నారు. దేవునిపల్లి గ్రామంలో 5 ఎకరాలకు పైగా ఆశ్రమ స్థలం దానంగా పొంది ఆ తరువాత ఒక సెటిల్మెంట్ ద్వారా ఇతరులకు విక్రయించిన స్వామీజీ మరో రెండు ఎకరాల భూమిని అతని భార్యపై పట్టా చేయడం ఏమిటని ప్రశ్నించారు. ఆశ్రమ ఆస్తులను ఇలా అక్రమంగా కుటుంబ సభ్యుల పేరిట చేయడం తగదని ఆయన ఈ సందర్భంగా విమర్శలు చేశారు. అదేవిధంగా పట్టణంలోని వెంకటేశ్వర కాలనీలో ఉన్న ఆశ్రమ ఆస్తి విషయంలో కూడా అక్రమాలు జరిగాయని, ఆశ్రమం హక్కులను కూడా మున్సిపాలిటీలో మార్చే క్రమంలో అప్పట్లో వివాదం కొనసాగిందని అయితే ఇది నిబంధనలకు విరుద్ధంగా ఉండడంతో మున్సిపాలిటీ అధికారులు నిలిపివేశారని ఇంకా ఆశ్రమ పురోగతి లేకుండా అనేక అవకతవకలకు పాల్పడుతున్నారన్న ఆరోపణలు ఎన్నో ఉన్నాయని, దీనిపై ప్రభుత్వం వెంటనే విచారణ జరిపి ఆధ్యాత్మికపరంగా ఆస్తులను కాపాడి భక్తుల మనోభావాలను దెబ్బతీయకూడదని పేర్కొన్నారు. భక్తుల ఆధ్యాత్మిక చింతన కోసం ఏర్పాటు చేయబడ్డ ఆస్తుల విషయంలో నిబంధనలకు విరుద్ధంగా ఆశ్రమంలో అవకతవకలకు పాల్పడుతున్న స్వామి దయానంద పట్ల జిల్లా కలెక్టర్ స్వయంగా స్పందించాలని బక్కని కోరారు. గతంలో గ్రామ పెద్దల సమక్షంలో కూడా అనేక చర్చలు జరిగాయని అయితే ఇవి ఒక కులిక్కి రాలేదని అయినప్పటికీ దయానంద స్వామి లాంటివారు ఏం ఆశించి ఇలా చేస్తున్నారో అర్థం కావడం లేదని జాతికి దక్కాల్సిన ఆధ్యాత్మిక ఆస్తులు ఎవరికి వ్యక్తిగతంగా ఉండకూడదని అది సమాజానికి కేటాయించబడి ఉండాలని బక్కని నరసింహులు సూచించారు. దీనిపై అవసరమైతే ఆధ్యాత్మిక ఉద్యమం తప్పదని హెచ్చరించారు.

---

# ప్రగల్భాలు పలకం.. పనిచేసి చూపిస్తాం..

**● షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ● పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి తో కలిసి లక్ష్మీదేవి పల్లి సందర్శన.. ● ఇంజనీరింగ్ అధికారులతో స్థల పరిశీలన.. ● రైతులు సహకరిస్తే త్వరలోనే కల సాకారం అంటున్న ఎమ్మెల్యేలు.**

**సమావేశం ఏర్పాటు చేసిన-డిఎంఅండ్ హెచ్ఓ వెంకటేశ్వర్లు**





**షాద్ నగర్,ఆగస్టు 28:** గత ప్రభుత్వంలో ప్రగల్భాలు పాలు పలికేది లేదు.. అనుకున్న లక్ష్యాన్ని వదిలేది లేదు.. లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ ను సాధిస్తాం.. రెండు నియోజకవర్గాలకు సాగునీటిని అందిస్తాం.. అని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. జిల్లేడు చౌదరిగుడా మండలం లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ కోసం గత ప్రభుత్వం కేటాయించిన స్థలాన్ని గురువారం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి, ఇంజనీరింగ్ అధికారులు సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ షాద్ నగర్, పరిగి నియోజకవర్గాలు సముద్రమట్టానికి 570 మీటర్ల ఎత్తున ఉండటం వల్ల రెండు చోట్ల సాగునీటి సమస్యలు అధికంగా ఉన్నాయన్నారు. అందుకే ఈ రిజర్వాయర్ ను సాధించుకోవాలని పరిగి ఎమ్మెల్యే, తాను అసెంబ్లీలో కూడా సుదీర్ఘంగా మాట్లాడమన్నారు. పాలమూరు జిల్లాలో సాగునీటి ఎద్దడిని నివారించాలన్న ఉద్దేశంతో పాలమూరు ముద్దుబిడ్డ రేవంత్ రెడ్డి కూడా ఇందుకు సానుకూలంగా ఉన్నారని స్పష్టం చేశారు. ఇక్కడి రిజర్వాయర్ కు ఉదండాపూర్ ద్వారా, లేదా చేవెళ్ల ప్రాణహిత ద్వారా, అప్పర్ కృష్ణ ద్వారా నీరు అందించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. ఇందుకు గతం లోనే అప్పటి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి శ్రీకారం చుట్టినప్పటికీ గత ప్రభుత్వ హయాంలో ప్రాణహితను కాదని కాళేశ్వరం నిర్మించి దానిని కూలేశ్వరంగా మార్చారని ఎద్దేవా చేశారు. అందుకే ప్రజలు వారి పాలనకు చెరమగీతం పాడారని అన్నారు. ప్రస్తుతం మూడు అవకాశాల ద్వారా నీటిని పొంది లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ త్రివేణి సంగమంగా మారుతుందని ఆయన స్పష్టం చేశారు. నియోజకవర్గానికి సాగునీరు, తాగునీరు సమస్య తీర్చేందుకు సమయం దగ్గర పడిందన్నారు. అంతేకాకుండా పరిగి, షాద్ నగర్ నియోజకవర్గాల మీదుగా ఆర్ఆర్ఆర్ రోడ్డు కూడా త్వరలోనే ప్రారంభం కాన ఉందని అన్నారు. గతంలో ఔటర్ రింగ్ రోడ్డు సమయంలో ఎంతోమంది ధర్నాలు, ఆందోళనలు చేశారని కానీ ప్రస్తుతం హైదరాబాదుకు ఔటర్ రింగ్ రోడ్డు తలమానికంగా మారిందని అన్నారు. కొందరు గత పాలకులు ఔటర్ రింగ్ రోడ్డును కూడా అమ్ముకున్నారని ఎద్దేవా చేశారు. మా పిలుపుమేరకు ఈరోజు టెక్నికల్ సిబ్బంది, ఇంజనీర్లు వచ్చి ఇక్కడి పరిస్థితిని పర్యవేక్షించాలని వెల్లడించారు. రైతులను భూముల కేటాయింపు విషయంలో ప్రత్యర్థులు బెదిరింపులకు గురి చేసే అవకాశం ఉందని, రైతులు అనవసరమైన భయాలు పెట్టుకోవద్దని సూచించారు. అవసరము అయినంత మేరకే భూమి రైతుల నుంచి సేకరించి వారికి పరిహారం కచ్చితంగా అందజేస్తామని వెల్లడించారు. మైసమ్మ సాక్షిగా చెబుతున్నాను నాకు గాని, పరిగి ఎమ్మెల్యేకు గాని ఎటువంటి స్వార్థం లేదు. ఈ రిజర్వాయర్ ను సాధించడం, రైతుల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోవడమే మా ముందున్న లక్ష్యం అని ఈ సందర్భంగా అన్నారు. ఒక మంచి అడుగు ముందుకు పడిందని, దీనికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

---

# కామారెడ్డి జిల్లాలో ప్రభుత్వం వెంటనే సహాయక చర్యలు ముమ్మరం చేయాలి

**తెలంగాణ జాగృతి ముస్లిం మైనార్టీ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు ఎండి ముస్తఫా**



గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా వర్షాలు కురవడం వల్ల ప్రజల అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కామారెడ్డి ప్రాంతంలో లోతట్టు ప్రాంతాలు మరియు వరద ప్రభావిత ప్రాంతాల్లో ఉండే ప్రజలకు చాలా ఇబ్బందులు పడుతున్నారని వెంటనే వరద బాధితులకు పునరావాసం కేంద్రాలను ఏర్పాటు చేసి ప్రజలకు ఆహారం పంపిణీ ఏర్పాటు చేయాలని. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని ఆయన తెలియజేశారు. రాష్ట్రవ్యాప్తంగా భారీగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో లోతట్టు ప్రాంతాల ప్రజల అప్రమత్తంగా ఉండాలని అదేవిధంగా పాఠశాలకు వెళ్లేటప్పుడు విద్యార్థులు జాగ్రత్తలు తీసుకోవాలని స్థానికంగా ఉండే యువత మరియు యువజన సంఘాలు,స్థానిక నాయకులు సహాయక చర్యలు చేపట్టాలని పిలుపునిచ్చారు. కామారెడ్డి జిల్లా రాజంపేట మండల కేంద్రంలోని భారీ వర్షానికి దేవుని చెరువు కట్ట తెగడంతో వరద ప్రవాహానికి ఇంటి గోడ కూలి యువర్ డాక్టర్ వినయ్ కుమార్ మృతి చెందడం జరిగింది. డాక్టర్ వినయ్ కుమార్ మృతి కి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ ప్రభుత్వం వారి కుటుంబ సభ్యులకు అండగా ఉండాలని తెలియజేయడం జరిగింది..

# పట్టుపడితే విడవం.. నీళ్లు వచ్చేదాకా ఊరుకోం



- షాద్ నగర్, పరిగి ప్రాంతాలకు నీరందిస్తాం
- లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ తో వ్యవసాయం సస్యశ్యామలం
- పరిగిలో ఎమ్మెల్యేలు వీర్లపల్లి శంకర్ రామ్మోహన్ రెడ్డిల మీడియా సమావేశం
- రూ. 20వేల కోట్ల నిధులు కేటాయించేలా సీఎం రేవంత్ రెడ్డి చర్యలు
- మన ప్రాంత ప్రయోజనాలకు న్యాయం చేస్తామని స్పష్టీకరణ





షాద్ నగర్ లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ త్వరలో సాకారం కానుందని, పట్టుపడితే విడవం.. నీళ్లు వచ్చేదాకా ఊరుకోమని షాద్ నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్, పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డిలు స్పష్టం చేశారు. గురువారం రంగారెడ్డి జిల్లా పరిగి నియోజకవర్గ కేంద్రంలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, ఎన్నో ఏళ్లుగా రైతులు ఎదురుచూస్తున్న ఈ ప్రాజెక్టును గత బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని, ఆందోళనలపై అక్రమ కేసులు పెట్టిందని విమర్శించారు. ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, సీఎం రేవంత్ రెడ్డి చొరవతో ఈ ప్రాజెక్టుకు ఆమోదం లభించిందని తెలిపారు. షాద్ నగర్ తో పాటు చేవెళ్ల, పరిగి, వికారాబాద్ నియోజక వర్గాల ఆయా ప్రాంతాలకు కూడా లాభం చేకూరుతుందని చెప్పారు. గతంలో తాను, పాలమూరు ఐక్యవేదిక కన్వీనర్ రాఘవులు చేసిన పోరాటం ఫలితమే ఇదని, రైతుల సాగునీటి సమస్య తీరుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఉమ్మడి పాలమూరు ఉమ్మడి రంగారెడ్డి జిల్లాల రైతులు పొట్టగొట్టి పేర్లు ఊర్లు మార్చి ఈ ప్రాంతానికి రావలసిన నీటిని తమ ప్రాంతానికి తరలించాలని ఈ సందర్భంగా ఆవేదన వ్యక్తం చేశారు. రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో దీనిపై బిఆర్ఎస్ పార్టీని నిలదీస్తాం అని హెచ్చరించారు. కొందుర్గు మండలం లక్ష్మీదేవి పల్లి వద్ద సాగునీటి ప్రాజెక్టు నిర్మిస్తే ఈ ప్రాంతం సస్యశ్యామలం అవుతుందని అన్నారు, పట్టుపడితే విడువం ఈ ప్రాంతానికి నీళ్లు వచ్చేదాకా పోరాడుతూనే ఉంటాం అని ఎమ్మెల్యేలు వీర్లపల్లి శంకర్ రామ్మోహన్ రెడ్డిలు ధీమా మా వ్యక్తం చేశారు. రంగారెడ్డి జిల్లాకు సాగునీరు రాకుండా చేసిన నాయకులు ఎవరో జనాలకు తెలుసు అన్నారు. ఆనాడు నిస్వార్థంతో సోనియాగాంధీ తెలంగాణ ఇచ్చారని గుర్తు చేశారు. తెలంగాణ తెచ్చుకున్నది నీళు నిధులు నియామకాల కోసమని అన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టును గత పాలకులు పేరు మార్చి పాలమూరు రంగారెడ్డి తీసుకువచ్చారని అన్నారు. వాళ్లకు అధికారం ముఖ్యం మాకు ప్రజా శ్రేయస్సు ముఖ్యం అని స్పష్టం చేశారు. ప్రాణహిత చేవెళ్ల ద్వారా గోదావరి జలాలను అనుసంధానం చేసేలా కృషి చేస్తాం అన్నారు. అధికారులు నిష్ణాతులైన ఇంజనీర్ల సూచనలతో మంచి రిజర్వాయర్ నిర్మించేలా ఈ ప్రాంతానికి మేలు చేస్తామని స్పష్టం చేశారు. సొంత డిజైన్లతో కాళేశ్వరం కట్టి కూలేశ్వరంల మార్చారనీ అధికారం అడ్డుపెట్టుకొని వాళ్ల ప్రాంతానికి సాగునీరు తరలించకపోయారని ఆరోపించారు. ఉమ్మడి పాలమూరు రంగారెడ్డి జిల్లాలో సాగునీటి ప్రాజెక్టుల కోసం 20వేల కోట్ల నిధులు కేటాయించాలని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఎమ్మెల్యేల వెంట షాద్ నగర్ నాయకులు మహమ్మద్ అలీఖాన్ బాబర్ మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, సీనియర్ నేత కృష్ణారెడ్డి, రాజు, చంద్రపాల్ రెడ్డి, దామోదర్ రెడ్డి, కేకే కృష్ణ, వీర్లపల్లి అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం అప్రమత్తంగా ఉంది: ఎమ్మెల్యే జారె




**తెలుగు వెలుగు ప్రతినిధి, అశ్వారావుపేట:** రాష్ట్రంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలపై ప్రభుత్వం అప్రమత్తంగా ఉందని అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనల మేరకు అశ్వరావుపేట, దమ్మపేట, ములకలపల్లి, అన్నపరెడ్డిపల్లి, చంద్రుగొండ మండలాల ఎంపీడీఓలతో కలిసి పరిస్థితిని సమీక్షించారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ఎలాంటి విపత్కర పరిస్థితులు ఎదురైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. వర్షాల కారణంగా ఏర్పడిన పరిస్థితులను ఎదుర్కోవడానికి అధికారులు పలు కీలక చర్యలు తీసుకుంటున్నారు. వరద నీరు ఉధృతంగా ప్రవహించే రోడ్ల పైన వాహనాలను అనుమతించవద్దని పోలీస్ అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. ఇప్పటికే ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు రంగంలోకి దిగాయని, సహాయక చర్యలను ముమ్మరం చేయాలని ఆదేశించారు. రెస్క్యూ ఆపరేషన్ టీమ్‌లు కూడా సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. అవసరమైతే, లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించి, వారికి భోజనం, వసతి, వైద్య సదుపాయాలు కల్పించాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన జాగ్రత్తలు, చర్యలు తీసుకుంటున్నామని ఆయన స్పష్టం చేశారు. ఎప్పటికప్పుడు ఆయా మండలాల అధికారులతో మాట్లాడుతూ పరిస్థితిని సమీక్షిస్తున్నట్లు తెలిపారు.

# ప్రాణ నష్టం.. ఆస్తినష్టం సంభవించకుండా ప్రజలకు అధికారులు అందుబాటులో ఉండాలి

**లోతట్టు ప్రాంతాల పర్యవేక్షణలో ఎమ్మెల్యే జారె**





**తెలుగు వెలుగు ప్రతినిధి, అశ్వారావుపేట:** భారీ వర్షాల నేపథ్యంలో ప్రాణ ఆస్తి నష్టం సంభవించకుండా అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలని అశ్వారావుపేట నియోజకవర్గఎమ్మెల్యే జారె ఆదినారాయణ సూచించారు. గురువారం ఎమ్మెల్యే జారె దమ్మపేట మండలంలోని అంకంపాలెం, పట్వారిగూడెం, దమ్మపేట నెమలిపేట, ఆసన్నగూడెం గ్రామాలలో పర్యటించారు . గత మూడు రోజులుగా తుఫాన్ ప్రభావంతో భారీ వర్షాల వలన పొంగి ప్రవహిస్తున్న వాగులు కాలువలు లోతట్టు ప్రాంతాలను ప్రత్యక్షంగా ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులను అప్రమత్తంగా ఉండాలని, గ్రామాల్లో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజల ప్రాణాలు, ఆస్తులు కాపాడటమే ముఖ్యమని అవసరమైతే పరిస్థితులను గమనించి సహాయక చర్యలు చేపట్టాలని సూచించారు. గ్రామాల్లో వర్షపు నీరు నిల్వ లేకుండా చూడాలన్నారు. విద్యుత్ తాగునీటి సరఫరాలో అంతరాయం రాకుండా చూడాలని సంబంధిత అధికారులకు సూచించారు. నియోజకవర్గ ప్రజలు అత్యవసర పరిస్థితుల్లో సమీపంలోని అధికారులను లేదా ఎమ్మెల్యే కార్యాలయాన్ని సంప్రదించాలని తెలిపారు. ఈ పర్యటనలో మండల అధికారులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# " అమ్మ గంగమ్మ కృష్ణమ్మకు చెప్పమ్మా"... కష్టం కలిగించొద్దని..!

**అయ్యవారి పల్లి వాగుతో మళ్ళీ మొదలైన కష్టాలు**

**ఇబ్బందులకు గురవుతున్న విద్యార్థులు ఉపాధ్యాయులు ప్రజలు**

**అసంపూర్తిగా నిలిచిపోయిన వంతెన పనులను పూర్తి చేయాలని ప్రజల వేడుకోలు**




"అమ్మ గంగమ్మ కృష్ణమ్మకు చెప్పమ్మా"... కష్టం కలిగించొద్దని.. అంటూ వేడుకుంటున్నారు అయ్యవారిపల్లి గ్రామస్తులు. వానొచ్చిన వరదొచ్చినా ఇప్పుడు బ్రతకడం కష్టం అంటున్నారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం ఫరూక్ నగర్ మండలం అయ్యవారిపల్లి గ్రామ వాగు వర్షాలు వచ్చినప్పుడు ప్రజలకు కష్టాలు వచ్చి పడుతున్నాయి. ఈ మూడు నెలల్లో కనీసం నాలుగు సార్లు వాగు ప్రవహించి ప్రజల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు సృష్టిస్తోంది. ఇటీవల గ్రామానికి చెందిన అంజన్ రెడ్డి అనే వ్యక్తి గుండెపోటు రావడంతో చికిత్స కోసం ఆసుపత్రికి తరలించే క్రమంలో వాగు వస్తుండడంతో సకాలంలో తరలించలేకపోయారు. దీంతో అంజన్ రెడ్డి చికిత్స సరైన సమయంలో లభించగా మృత్యువాత పడ్డ విషయం విధితమే. గ్రామస్తులు ఈ ఇబ్బందికర పరిస్తితుల నుండి గట్టెక్కించాలని పలుసార్లు పాలకులను వేడుకుంటున్నారు. ఇటీవల వాగు రావడంతో రోడ్డు వెళ్లేందుకు సుగమంగా లేకపోవడంతో ఆ ప్రాంతవాసులు తాత్కాలికంగా మట్టివేసి రాకపోకలను పునరుద్ధరించారు. గతంలో అనేక సందర్భాలు ఆయా పార్టీల నాయకులు మట్టిపోసి తాత్కాలిక ఏర్పాటు చేస్తున్నారు కానీ వాగు వచ్చినప్పుడల్లా ఆ రోడ్డు కాస్త కొట్టుకుపోయి ప్రజలు రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. ఎవరైనా ఎన్నిసార్లు సొంతంగా ఖర్చు పెట్టుకుని సేవలు చేస్తారు ప్రభుత్వమే దీనిపై శాశ్వత పరిష్కారం చేయాల్సి ఉంటుంది. గత ప్రభుత్వం హయాంలో అయ్యవారిపల్లి వాగు పై వంతెన కోసం నిర్మాణం పనులు చేపట్టారు. అయితే వాగు పనులు సకాలంలో పూర్తి చేయకపోవడం అదేవిధంగా ఆ ప్రభుత్వం పడిపోయి కొత్త ప్రభుత్వం రావడం దీంతో అయ్యవారిపల్లి వాగు నిర్మాణానికి తీవ్రజాప్యం జరుగుతుంది. ఎవరిని అని ఏం ప్రయోజనం పాలకులు పట్టించుకుంటే తమ సమస్య తీరిపోతుందని గ్రామానికి చెందిన విద్యార్థులు ఉపాధ్యాయులు ఇతర వర్గాల ప్రజలు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. సగం పనులు చేసి నిలిచిపోయిన వంతెన పనులను పూర్తి చేసి పుణ్యం కట్టుకోవాలని రైతులు వేడుకుంటున్నారు.

# మతాలు వేరైనా మనమంతా ఒక్కటే

**షాద్ నగర్ మాజీ కౌన్సిలర్ ఎండి సర్వర్ పాషా**

**భాగ్యనగర్ కాలనీలో గణేష్ పూజకు హాజరైన సర్వర్ పాషా**





మతాలు వేరైనా మానవత్వమే మనకు పరమావధి కావాలని దేవుడి ముందు అందరం ఒకటేనని షాద్ నగర్ పట్టణ మాజీ కౌన్సిలర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎండి సర్వర్ పాషా అన్నారు. గురువారం రాత్రి భాగ్యనగర్ కాలనీలో శ్రామిక గణేష్ మండల్ వద్ద పూజ కార్యక్రమాలు నిర్వహించిన మాజీ కౌన్సిలర్ సర్వర్ పాషా, వన్నాడ వెంకటేష్ గౌడ్, అచ్యుత్ రావ్, వేణుగోపాల్ నాయుడు, కరుణాకర్, లక్ష్మణ్ రావ్, వరహాల మూర్తి, వనజ, ప్రభావతి, సుశీల, రాజేశ్వరి, దేవి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించిన పలువురు స్థానికులు నిర్వాహకులు సర్వర్ పాషాను సన్మానించారు..



# ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలి: ఎమ్మెల్యే మాణిక్ రావు

**జహీరాబాద్ తెలుగు వెలుగు ప్రతినిధి ఆగస్టు 28:** ఈ రోజు శాసనసభ్యుడు కొనింటి మాణిక్ రావు స్థానిక బిఆర్ఎస్ నాయకులతో కలిసి .కొత్తూర్ శివారులో గల నారింజ బ్రిడ్జి వద్ద.నీటి ప్రవాహాన్ని పరిశీలించారు.ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఇరిగేషన్ శాఖ అధికారులు నిరంతరం అందుబాటులో ఉంటూ ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చూడాలన్నారు.ముఖ్యంగా వరద నీటి ఉద్రితిని నిరంతరం పర్వేక్షించాలని అధికారులను అదేశంచారు .ఈ సంధర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ ఇటీవల కురుస్తున్న భారీ వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ,లోతట్టు ప్రాంతాల లో నివాసముండే ప్రజలు సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని, శిథిలావస్థలో ఉన్న ఇండ్లలో నివాసం ఉండరాదని , నీళ్లలో ఉన్న కరెంటు పోల్స్ ను తాకడం మరియు దగ్గర నుండి వెళ్లడం చేయరాదని పొంగి పొర్లే వాగులు వంకలను చూడటానికి వెళ్లకూడదని జలాశయాలు నిండుకుండల మారి ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందని పొంగిపోరిలే వాగులను దాటడానికి ప్రయత్నించకూడదని అన్నారు గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలకు సైతం లెక్క చేయకుండా నియోజవర్గం లో పర్యటిస్తూ వివిధ శాఖల అధికారులను తగిన సూచనలను చేస్తూ ,ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ఎప్పటికప్పుడు తగు చర్యలు తీసుకోవాలని పలు శాఖల అధికారులను ఆదేశించడం పట్ల స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు ఎమ్మెల్యే తో పాటు జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షుడు తట్టు నారాయణ ఝరాసంఘం మండల పార్టీ అధ్యక్షుడు వెంకటేశం,పాక్స్ చైర్మన్ మచ్చెందర్ సీనియర్ నాయకుడు నామ రవికిరణ్, మాజి పట్టణ అధ్యక్షుడు మోహియోద్దీన్, మండల బీసీ సెల్ అధ్యక్షుడు అమిత్ కుమార్,ఎస్టీ సెల్ అధ్యక్షుడు హిరు రాథోడ్ ,మాజి సర్పంచ్ లు కరణ్ రాజ్ ,జగదీష్ ,శంకర్, కొత్తూర్ గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, రమేష్ రెడ్డి,నాయకులు శ్రీకాంత్ ,అరుణ్, పాప్ నాథ్,భీమ్ రావు రాథోడ్,నవీన్ తేజ ,శశి వర్ధన్ రెడ్డి,బి ఆర్ ఎస్వీ నాయకులు ఫయాజ్,గ్రామ నాయకులు ,యేసు , అతీఫ్, రౌఫ్,రాజు,శివరాజ్ తదితరులు ఉన్నారు



తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం



# నగరపాలక సంస్థలో ఘనంగా చవితి వేడుకలు



**తిరుపతి ఆగస్ట్ 28:–**తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో వినాయక చవితి వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ ఎన్.మౌర్య, డిప్యూటీ మేయర్లు ముద్ర నారాయణ, ఆర్.సి.మునికృష్ణ, అధికారులు పాల్గొని పూజలు చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ అందరూ భక్తి శ్రద్ధలతో చవితి వేడుకలు జరుపుకోవాలని అన్నారు. నిమజ్జనం రోజు అందరూ జాగ్రత్తగా ఉండాలని అన్నారు. కమిషనర్ మాట్లాడుతూ నిమజ్జనం కోసం ఇప్పటికే అన్ని ఏర్పాట్లు చేశామని అన్నారు. అందరూ ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకొంటే నిమజ్జనం రోజు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఉంటాయని అన్నారు. నిమజ్జన కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు అందరూ సహకరించాలని అన్నారు. ఈ పూజా కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవెన్యూ అధికారులు సేతుమాధవ్, రవి, డి.ఈ.లు రమణ, రాజు, ఏసిపి మూర్తి, మేనేజర్ హాసీమ్, తదితరులు పాల్గొన్నారు.


# నగరంలో వ్యర్థాలు ఎప్పటికప్పుడు తొలగించండి: కమిషనర్ ఎన్.మౌర్య

**తిరుపతి ఆగస్ట్ 28:–**నగరంలో ఉత్పత్తి అయ్యే వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించాలని కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. గురువారం ఉదయం నగరంలో గోవిందరాజ స్వామి మాడా వీధులు, రైల్వే స్టేషన్, పిజిఆర్ థియేటర్ రోడ్డు, పి.కె.లేఔట్ తదితర ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో ఏర్పడిన తడి, పొడి, ప్రమాదకర వ్యర్థాలను ఎప్పటికప్పుడు వేర్వేరుగా సేకరించాలని అన్నారు. మాడా వీధుల్లో దుకాణాల వద్ద ఏర్పాటు చేసిన చెత్త బుట్టలను పరిశీలించి అన్ని దుకాణాల వద్ద ఏర్పాటు చేయించాలని అన్నారు. వినాయక చవితి సందర్భంగా అక్కడక్కడ కాలువల్లో చెత్త వేస్తున్నారని నిర్వాహకులకు అవగాహన కల్పించి పారిశుద్ధ్య కార్మికులకు ఇచ్చేలా చేయాలని అన్నారు. కమిషనర్ వెంట శానిటరీ సూపర్ వైజర్లు చెంచయ్య, సుమతి, ఉన్నారు.

# నిమజ్జన ఏర్పాట్లు పరిశీలించిన కమిషనర్ ఎన్.మౌర్య

**తిరుపతి ఆగస్ట్ 28:–**నగరంలోని వినాయక సాగర్ లో వినాయక నిమజ్జన ఏర్పాట్లను బుధవారం రాత్రి కమిషనర్ ఎన్.మౌర్య పరిశీలించారు. నిమజ్జన సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను అధికారులు సిబ్బందికి వివరించారు. విగ్రహాలను తీసుకు వచ్చే పోలీసులు సూచించిన మార్గంలోనే వెళ్లి నిమజ్జనం చేయాలని అన్నారు. నిమజ్జన సమయంలో జాగ్రత్త వహించాలని అన్నారు. ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య పనులు చేపట్టాలని అన్నారు. సీసీ కెమెరాల ద్వారా పర్యవేక్షణ చేస్తూ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. తెప్పలపైకి ఎక్కువ మందిని వెళ్లకుండా జాగ్రత్త వహించాలని అన్నారు. ఆదివారం ఎక్కువ విగ్రహాలు వస్తాయని అన్ని శాఖల అధికారులు, నిమజ్జన కమిటీ ప్రతినిధులు సమన్వయం చేసుకుని జాగ్రత్తగా ఉండాలని అన్నారు. కమిషనర్ వెంట డిప్యూటీ మేయర్ ఆర్.సి.మునికృష్ణ, బోర్డు మెంబర్ భానుప్రకాష్ రెడ్డి, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్ గోమతి, డీఎస్పీ భక్తవత్సలం, నిమజ్జన కమిటీ చైర్మన్ సామంచి శ్రీనివాస్, గుండాల గోపి తదితరులు ఉన్నారు.

# వినాయక పూజలో పాల్గొన్న డాక్టర్ పట్లోళ్ల నాగిరెడ్డి



భరత్ నగర్ కాలనీ హరిహర క్షేత్రంలో వినాయక చవితి సందర్భంగా కాలనీ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు ,లికాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షులు నాగిరెడ్డి గారు విగ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు టి .కృష్ణ సూరి గారు వినాయక పూజా కార్యక్రమాలు నిర్వహించి వినాయక వ్రత కథ ప్రవచనం చేశారు .కార్యక్రమంలో భారత్ నగర్ కాలనీ పెద్దలు, భక్తులు అందరూ కూడా కుటుంబ సమేతంగా పాల్గొని స్వామివారిని సేవించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా నాగిరెడ్డి గారు మాట్లాడుతూ ప్రజలందరూ కూడా ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షిస్తూ పూజలు నిర్వహించినట్లు తెలియజేశారు.

# శ్రీశైల క్షేత్రం, శ్రీశైల ప్రాజెక్టు అతి త్వరలో తరలింపు

**● అడ్వకేట్ కృష్ణమూర్తి**



**ఉరవకొండ ఆగస్టు 28:–** శ్రీ శైల ప్రాజెక్టు, క్షేత్రంచాలా వేగవంతంగా ఆంధ్రా కోస్తాకు తరలిపోతొందని సీనియర్ అడ్వకేట్ కృష్ణమూర్తి అన్నారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రా కోస్తా ప్రకాశం(ఒంగోల్) జిల్లా విభజించబడి నూతన కొత్త జిల్లాఏర్పడుతున్న మార్కాపురం జిల్లా లోకి శ్రీశైల క్షేత్రము,శ్రీశైల ప్రాజెక్టు, శ్రీశైల మొత్తం మండలం పోతున్నదని తెలిపారు.. శ్రీశైల ప్రాజెక్టు నిర్మాణం కొరకు ఉమ్మడి కర్నూలుజిల్లా రైతాంగం 90 వేల సారవంతం అయిన వ్యవసాయ భూమి యిచ్చి. మన ఉమ్మడి కర్నూలు జిల్లా రైతులకు ఇంతవరకు నష్ట పరిహారం సక్రమముగా రాలేదు. యింటి కో ఉద్యోగం ఇంతవరకు ఇవ్వ లేదని ఆరోపించారు.. మన రైతులు శ్రీశైల ప్రాజెక్ట్ ముంపులో 70 గ్రామాల ప్రజలు సర్వం కోల్పోయి అడుక్కొని బ్రతుకుతున్నారు.ఆంధ్రా కోస్తాకు రాయలసీమ ప్రాంతము నుండి తరలి పోయినవి ఈ క్రింది విధముగా ఉన్నాయి.1.రాయలసీమ అనంతపురం లోపెట్టిన ఆంధ్ర విశ్వవిద్యాలయం ను ఆంధ్రా ఉత్తర కోస్తా వైజాగ్ కు తరలించుకున్నారు.2.రాయలసీమ ప్రాంతము కరువు కాటకాలతో ఉంటే బ్రిటీష్ ఇంజనీర్ మెకంజీ చెల్లించి సిద్దేశ్వం దగ్గర పెన్నార్ ప్రాజెక్ట్ మంజూరు చేస్తే ఆంధ్రా కోస్తా వాళ్ళు అడ్డూ తగిలి శ్రీశైల ప్రాజెక్ట్నిర్మించుకొనారు తర్వాత నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ కట్టు కొన్నారు. శ్రీశైల ప్రాజెక్ట్ నాగార్జున సాగర్ కు కేవలం స్టోరేజ్ ప్రాజెక్టుగా మిగిలించుకొన్నారు.3.2014 లో రాయలసీమ ప్రాంత కర్నూలు కు మంజూరు చేస్తే, అడ్డుకొని ఆంధ్రా మధ్య కోస్తా మంగళగిరిలో IIMSను పెట్టుకొన్నారు. 4.రాయలసీమ ప్రాంత అనంతపూర్ కు 2014 రాష్ట్ర విభజన ప్రకారం నీట్ కేటాయిస్తేదీనిని ఆంధ్ర మధ్య కోస్తా గుంటూరు జిల్లా న్యూజీ వీడులో పెట్టుకొన్నారు.5.2014 రాష్ట్ర విభజన చట్టం ప్రకారం రాయలసీమ ప్రాంత గుంతకల్ కు రయిల్వే జోన్ కేటాయిస్తే దీనిని ఆంధ్రా ఉత్తర కోస్తా వైజాగ్ లో పెట్టుకో న్నారు.6.రాయల సీమ ప్రాంతానికికర్నూలుకు A P E R C కేటాయిస్తేదీనిని కూడా ఆంధ్రా మధ్య కోస్తా అమరావతికి ఎత్తుకెళ్లారు.7.రాయల సీమ ప్రాంత కర్నూలులో పెట్టిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర లోకాయుక్త ను హ్యూమన్ రైట్స్ కమిషన్, వక్స్ బోర్డు ట్రిబ్యునల్స్కూడా దాదాపుగా ఆంధ్ర కోస్తామధ్య అమరావతికి పోయినట్లే. యిప్పుడు యి కేవలం నామకాస్తిగా భౌతికంగా ఉన్న వంటే ఉన్నాయి. యింకా చాలామన రాయల సీమలో పెట్టిన చాలా చాలా సంస్థల్ని ఆంధ్రా కోస్తాకు తరలించారు.9.చివరకు ఉమ్మడి కర్నూలు జిల్లా లో ఉన్న శ్రీశైల మల్లన్న క్షేత్రం శ్రీశైల ప్రాజెక్ట్ శ్రీశైల మండలము ను ఆంధ్రా దక్షిణ కోస్తా నూతనముగా ఏర్పడ బోయే జిల్లాలో దాదాపు మిళితంచేసుకున్నారని న్యాయవాది కృష్ణమూర్తి తెలిపారు. శ్రీ బాగ్ ఒప్పందాన్ని తక్షణమే అమలు చేయాలని కూటమి ప్రభుత్వాన్ని న్యాయవాది కృష్ణమూర్తి డిమాండ్ చేశారు.

# ఆపదలో ఉన్న మహిళలకు అస్త్రం 'శక్తి' యాప్



**కడప 28:–**జిల్లా ఎస్పీ ఇ.జి అశోక్ కుమార్ ఆదేశాల మేరకు 'శక్తి' యాప్ పై కడప నగరంలో అవగాహన కల్పిస్తున్న శక్తి టీమ్ బృందాలు శక్తి యాప్ ఒక అస్త్రం వంటిదని, మహిళలు, బాలికల రక్షణకు ఆపద సమయంలో ఎంతగానో ఉపయోగపడు తుందనిశక్తి టీమ్ సభ్యులు పేర్కొన్నారు. శక్తి యాప్ ఆవశ్యకత, ప్రాధాన్యత గురించి 'శక్తి' టీమ్ ఆధ్వర్యంలో కడప నగరంలోని పలు రద్దీ ప్రాంతాల్లో బుధవారం అవగాహన కల్పించి యాప్ డౌన్లోడ్ చేసేలా చైతన్య పరిచారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళల భద్రత. రక్షణ కొరకు అందుబాటులోకి తీసుకువచ్చిన 'శక్తి' యాప్ ఉపయోగం, సేవలు, నిక్షిప్తం, రిజిస్ట్రేషన్ గురించి జిల్లాలో ప్రతి మహిళ, బాలికలకు, విద్యార్థులకు విస్తృత స్థాయిలో అవగాహన కల్పిస్తున్నారు. ఈ సందర్భంగా 'శక్తి' టీమ్ సభ్యులు మాట్లాడుతూ ఆపద సమయంలో మహిళలు బాలికలకు 'శక్తి' యాప్ ఎంతగానో ఉపయోగ పడుతుందని ప్రతి మహిళ విద్యార్థులు బాలికలు సెల్ఫోన్లో ప్లే స్టోర్ నందు ఈ యాప్ ను డౌన్లోడ్ చేసుకుని వ్యక్తిగత వివరాలు ఫోన్ నెంబర్లతో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. ఎస్.ఓ.ఎస్ బటన్, డయల్ 112 నెంబర్ ద్వారా ఫిర్యాదు చేయగా పది నిమిషాల్లో మీ చెంతకు సంబంధిత పోలీస్ అధికారులు చేరుకొని మీయొక్క సమస్యను ,ఆపదను పరిష్కరించే దిశగా చర్యలు చేపడుతామని తెలిపారు.

# ఘనంగా అవినాష్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు



**కాశినాయన ఆగస్టు 28:–** కాశినాయన మండలం అమగంపల్లె సమీపంలోని బాలమ్మ వృద్ధాశ్రమంలో కడప యం.పి వై.యస్. అవినాష్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలను బద్వేల్ నియోజకవర్గం వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ అదనపు సమన్వయకర్త నల్లేరు విశ్వనాథరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నియోజక వర్గంలోని అన్ని మండలాల నుంచి వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ అభిమానులు కార్యకర్తలు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని కేక్ కట్ చేసి వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. అనంతరం విశ్వనాథరెడ్డి విలేఖరులతో మాట్లాడుతూ అనునిత్యం ప్రజల కోసం పాటుపడే మన ప్రియతమ నాయకుడు వై.యస్. అవినాష్ రెడ్డి ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని అలాంటి ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో మెలగాలని కొనియాడారు. బద్వేల్ నియోజకవర్గం అభివృద్ధిలో భాగంగా గోపవరంలో సెంచరీ ఫ్యాక్టరీ స్థాపన, కోడికొండ నుండి మేదరమెట్ల ప్రాంతం మీదుగా నేషనల్ హైవే ఏర్పాటు చేయడం, ఆర్.డి.ఓ కార్యాలయాన్ని రాజంపేట నుండి బద్వేల్కు తీసుకురావడం,100 కోట్ల నిధులతో లింక్ రోడ్ల ఏర్పాటు, బద్వేల్ మున్సిపాలిటీకి 130 కోట్ల నిధులతో డ్రైనేజ్, సి.సి రోడ్ల నిర్మాణం, 50 కోట్లతో కలసపాడు, కాశినాయన మండలాలలో లిఫ్ట్ ఇరిగేషన్, వందలాది దేవాలయాలు పునర్నిర్మాణానికి అనుమతులు మంజూరు చేయించడం లాంటి అభివృద్ధి పనులకే కాక, వ్యక్తిగత సమస్యల పరిష్కారానికి సైతం వెంటనే స్పందించి ప్రజలకు సేవలందించే అరుదైన ప్రజానాయకుడు అవినాష్ రెడ్డి అని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో గంగనపల్లి,సావిశెట్టపల్లె సర్పంచ్ లు ప్రభాకర్ రెడ్డి, ప్రసాద్ వై.యస్.ఆర్.సి.పి నాయకులు రామచంద్రారెడ్డి( సావిశెట్టిపల్లె), ప్రభాకర్ రెడ్డి, వెంకటరెడ్డి( కోడిగుడ్లపాడు), జయరామిరెడ్డి( పాపిరెడ్డిపల్లె) పోరుమామిళ్ల పంచాయతీ ఉపసర్పంచ్ రాళ్లపల్లె రవి, బి. కోడూరు మండల నాయకుడు బసిరెడ్డి దుగ్గిరెడ్డి, బద్వేల్ నియోజకవర్గం లోని ఏడు మండలాల వై.యస్.ఆర్.సి.పి పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రారంభమైన శ్రీరంగని నూలు పూజా ఉత్సవాలు



**పులివెందుల ఆగస్టు 28:–** పులివెందులలో వెలిసిన పురాతన శ్రీ రంగనాథ స్వామి ఆలయంలో నూలు పుజా ఉత్సవాలు ఉదయం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉదయం స్వామివారికి అభిషేకం ,పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే ధ్వజస్తంభానికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఈ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమాల్లో ఆలయ చైర్మన్ సుధీకర్ రెడ్డి, ఈవో కొట్టే వెంకటరమణలు, ధర్మకర్తలు బత్తల నాగ శేఖర్ ,కాంబోజి మల్లికార్జున, ఉమామహేశ్వరి, మేడం దినేష్ కుమార్ గుప్త, అల్లం రంగనాయకులు రాయల్ తదితరులు పాల్గొన్నారు. శ్రీ రంగనాథ స్వామి వారి నూలు పూజా పవిత్రోత్సవాల్లో భాగంగా గురువారం ఉదయం రాయలసీమ పశ్చిమ పట్టభద్రుల ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి స్వామివారికి పూజలు నిర్వహించారు. అంతకుమునుపు ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డిని ఈవో వెంకటరమణ , ప్రధాన అర్చకులు కృష్ణరాజ శర్మల ఆధ్వర్యంలో స్వాగతం పలికారు. పూజల అనంతరం స్వామివారి తీర్థ ప్రసాదాలను అర్చకులు కృష్ణరాజేష్ శర్మ అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ లో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ఇతర సేవా కార్యక్రమాలను ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి ఈవోని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు మహేష్ శివారెడ్డి, నాయుడు తదితరులు పాల్గొన్నారు.**హనుమద్ వాహనంపై దర్శనమిచ్చిన శ్రీరంగడు:** పులివెందుల పట్టణంలో వెలసిన శ్రీ రంగనాథ స్వామి ఆలయంలో గురువారం నూలు పుజా ఉత్సవాల్లో భాగంగా హనుమద్ వాహనంపై శ్రీ రంగనాథుడు శ్రీదేవి భూదేవి సమేత కొలువుతీరి భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో కొట్టే వెంకటరమణ, చైర్మన్ సుధీకర్ రెడ్డి, ఆలయ సిబ్బంది, ధర్మకర్తలు, ఉభయ దారులు పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆలయ ప్రధాన అర్చకులు కృష్ణరాజ శర్మ నేతృత్వంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు.


# "గిరిజన ప్రజలలో బాల్య వివాహాలు - చిన్న వయసులోనే గర్భధారణ మొదలగు అంశాలపై న్యాయ విజ్ఞాన సదస్సు



**కడప రూరల్ ఆగస్ట్ 28:–** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశానుసారంగా, డాక్టర్ సి.యామిని, అధ్యక్షులు మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కడప మరియు సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కడపన్ఎస్.బాబా ఫక్రుద్దీన్ సూచనలు మేరకు కడప నగరం దండు గిరిజనుల కాలనీ నందు లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ న్యాయవాదులచే న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా మాట్లాడుతూ నల్సా (గిరిజన హక్కుల రక్షణ మరియు అమలు) పథకం 2015, నల్సా (సంవాద్ - అట్టడుగు బలహీన ఆదివాసులు మరియు డినోటిఫైడ్ / సంచార తెగలకు న్యాయం పొందే అవకాశాన్ని బలోపేతం చేయడం,) పథకం 2025, నల్సా (ఆశ అవగాహన మద్దతు సహాయం మరియు చర్య) బాల్యవివాహాలను నిర్మూలించడానికి ప్రామాణిక ఆపరేటింగ్ విధానం 2025, గిరిజన ప్రజలలో బాల్య వివాహాలు - చిన్న వయసులోనే గర్భధారణ అంశాలపై అవగాహన కలిగించడం జరిగినది, పిల్లలు బాగా చదివించి ఉన్నత స్థానాలకు చేర్చాలి, విద్య హక్కు చట్టం, వివాహ వయస్సు, ప్రభుత్వ పథకాలపై అవగాహన కలిగి ఉండాలి, భారత రాజ్యాంగం, ఆర్టికల్ 21, 1098 హెల్ప్ లైన్, మహిళా హెల్ప్ లైన్ నంబర్ 181, న్యాయ సహాయం కోసం హెల్ప్లైన్ - 15100, చైల్డ్ లైన్ హెల్ప్ లైన్ నెంబర్ 1098, దివ్యాంగజన్ హెల్ప్ లైన్ నెంబర్ 14456 మొదలు అంశాలను తెలియజేశారు. ఏమైనా సమస్యలుంటే జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కడప వారిని సంప్రదించవచ్చును అన్నారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ లీగలై ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ న్యాయవాదులు ప్రవీణ్ కుమార్ మరియు రవితేజ, రెడ్స్ ఎన్జీవో కోఆర్డినేటర్ రవీంద్రనాథ్ మరియు సివిస్డబ్ల్యూ నిర్మల, పారా లీగల్ వాలంటరీ ఈశ్వరయ్య మరియు గిరిజనులు పాల్గొన్నారు.

# కులాంతర ప్రేమ వివాహం చేసుకున్న స్వాతి హత్య పట్ల ఎంక్వైరీ కమిటీని ఏర్పాటు చేయాలి

**ప్రగతిశీల మహిళా సంఘం P.O.W. రాష్ట్ర అధ్యక్షురాలు జి అనసూయ, కార్యదర్శి వై గీత డిమాండ్**



**వికారాబాద్ ఆగస్టు 28 తెలుగు వెలుగు:** గురువారం రోజు స్వాతి స్వగ్రామ మైనటువంటి వికారాబాద్ జిల్లా కామారెడ్డి గూడ లో తన తల్లిదండ్రులను పిఓడబ్ల్యు బృందం కలిసి పరామర్శించడం జరిగింది. ఈ సందర్భంగా పిఓడబ్ల్యు రాష్ట్ర బృందం స్పందిస్తూ హతురాలు స్వాతి హంతకుడు ఆమె భర్త మహేందర్ రెడ్డి ఇండ్లు పక్కపక్కనే ఉండటం మహేందర్ రెడ్డి తల్లిదండ్రులు కుటుంబ సభ్యులు కింది కులం అమ్మాయిని పెళ్లి చేసుకున్నందుకు అవమానంగా భావించి వారిని ఊర్లో లేకుండా కుట్రపూరితంగా హైదరాబాద్ పంపించి ఆ అమ్మాయిని అనేక హింసలకు గురిచేసి రెండుసార్లు గర్భవతి అయిన అమ్మాయిని అబార్షన్ చేయించి చివరకు పక్క ప్రణాళికతో ఆ అమ్మాయిని చంపి బాడీ పార్ట్స్ దొరకకుండా మాయం చేసిన సంఘటనలో ప్రధానంగా మేము గమనించిన విషయాలు. దీని వెనకాల ఒక మహేందర్ రెడ్డి కాదు ఇతరులు కూడా ఉండే అవకాశం ఉంది. కుటుంబ సభ్యుల హింస కుట్ర కూడా ఈ హత్య వెనకాల ఉంది. స్వాతి కుటుంబ సభ్యులు తల్లిదండ్రి ఎటువంటి రాజకీయ అండదండలు ఆర్థిక బలం లేని వారు కావడం వలన వారు ఏమీ చేయలేరన్న ధీమాతో స్వాతి చెల్లెల్ని తమ్ముడిని కూడా చంపేస్తామని బెదిరిస్తున్నారు. ఇది కులాంతర వివాహానికి ప్రతీకారంగా చేసిన పరువు హత్యగా మేం భావిస్తున్నాము. ఒక ప్రత్యేక ఎంక్వయిరీ కమిటీని వేసి నిజాలను బయటకు తీసి నిందితులను కఠినంగా శిక్షించాలి అని డిమాండ్ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో డబ్ల్యూ నాయకులు భారతి, ప్రేమలత, ప్రభావతి, అంజమ్మ, లక్ష్మీ పాల్గొన్నారు

# కావ్య ప్రశ్నలకు జవాబివ్వలేక ఇంత రాద్ధాంతమా..

## నిజాలు మాట్లాడితే వైసిపి నేతలకు మింగుడు పడదు: టిడిపి నేత రఫీ అహ్మద్



**నెల్లూరు, కావలి, ఆగస్ట్ 28:**నెల్లూరు జిల్లా,కావలి నియోజకవర్గంలో గత ఎన్నికల్లో పదేళ్ళ పాటు అవినీతి,అక్రమాలకు కేరాఫ్ గా మారిన కావలి నియోజకవర్గాన్ని మంచి మార్గంలో నడిపిస్తారనే నమ్మకంతో అక్కడి ప్రజలు నీతి,నిజాయితీకు మారుపేరైన కావ్య కృష్ణారెడ్డిను 30 వేలకు పైగా మెజార్టీతో గెలిపించారని, నాటి నుండి నేటి వరకు కూడా ఆయన కావలి నియోజకవర్గంలో కులమతాలకు అతీతంగా,రాజకీయ విబేధాలు లేకుండా అందరిని కలుపుకోనిపోతూ, పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు అండగా నిలుస్తున్నారని తెలుగు యువత నెల్లూరు పార్లమెంటు కార్యదర్శి రఫీ అహ్మద్ పేర్కొన్నారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ,కావ్య కృష్ణారెడ్డి అలియాస్ దగుమాటి వెంకట కృష్ణారెడ్డి రాజకీయాల్లోకి రాకముందు నుంచే కావ్య చారిటబుల్ ట్రస్టు ఏర్పాటు చేసి,తన సంపాదనలో కొంతభాగం పేదలకోసం ఖర్చు పెట్టేవారని,తన రాజకీయ ఆరంగేట్రం కూడా సేవా కార్యక్రమాలతోనే ప్రారంభించారని,నేడు ఆయన ఎం.ఎల్.ఎ.గా కావలి నియోజకవర్గాన్ని కాపు కాస్తుంటే,అదిచూసి కొందరు వైసిపి నేతలు ఆయనపై అనవసరంగా ఆరోపణలు చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.తప్పుచేసిన వాడు ఎవడైనా సరే అతను మనవాడా,అవతలి వాడా అనే తేడా లేకుండా పాలించే వాడే కావ్య కృష్ణారెడ్డి అని,అలాంటిది పదేళ్ళ పాటు కావలి నియోజకవర్గాన్ని భ్రష్టు పట్టించిన రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి అవినీతి,అక్రమాలను ప్రశ్నిస్తే,ఆయనపై హత్యాయత్నానికి పాల్పడడం సిగ్గుచేటన్నారు. కావ్య కృష్ణారెడ్డి పరిపాలన ఎలా ఉందొ వైసిపి నేతలు,కార్యకర్తలు అందరు కట్ట కట్టుకొని నియోజకవర్గంలోని ప్రతి గడపకు తిరిగి అడిగి తెలుసుకొండని,అంతేగాని వాస్తవాలు మాట్లాడితే జవాబు చెప్పలేక ఒక్కొక్కరుగా ప్రెస్ మీటలు పెట్టి,ఆయనను విమర్శించడం నిజంగా దౌర్భాగ్యమన్నారు.తమ తెలుగుదేశం పార్టీ ఎం.ఎల్.ఎ.కావ్య కృష్ణారెడ్డి మాట్లాడింది వైసిపి నేతలు కాకాణి గోవర్ధన్ రెడ్డి,పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి గురించని, అది కూడా ప్రశాంతమైన కావలి నియోజకవర్గంలో అనవసరంగా అలజడులు సృష్టించవద్దని చెప్తే, దానిని జీర్ణించుకోలేక ఎవరెవరో చేత అర్ధరహిత విమర్శలు చేయించడం సరైన పద్ధతి కాదన్నారు.ఇప్పటికైనా వైసిపి నేతలు వాస్తవాలు తెలుసుకోవాలని, అనవసరంగా కావ్య కృష్ణారెడ్డిను విమర్శిస్తే భగవంతుడు కూడా క్షేమించడని హెచ్చరించారు.ఈ సమావేశములో 42వ డివిజన్ ఇంఫ్లేన్సర్ ఖలీల్ అహ్మద్,తదితరులు పాల్గొన్నారు.

# దోపిడి ముఠా అరెస్టు



**కర్నూలు క్రైమ్,ఆగస్ట్ 28:** కర్నూలు నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న కర్నూలు బెంగళూర్ నేషనల్ హైవే 44 పై మరియు జగన్నాథ గట్టుపై వెళ్లే ప్రేమికుల దగ్గరకు వెళ్లి వారి ఫోటోలు, వీడియోలు తీసి, వారిని బ్లాకు మెయిల్ చేస్తూ వారి నుండి డబ్బు లేదా విలువైన వస్తువులు తీసుకొని, ఇవ్వని వారిపై మరణాయుదాలతో చంపుతామని బెదిరించి వారి నుండి, డబ్బు మరియు బంగారు లేదా విలువయిన వస్తువులను బలవంతముగా తీసుకొంటూ, ఎప్పటి లాగే ఈ నెల19న మధ్యాహ్నం 2 గంటలకు 2025 కేసులో పిర్యాది అయిన అమ్మాయి తనకు తెలిసిన అబ్బాయితో రాయలసీమ యూనివర్సిటీ కు ఆటోలో వెళుతుండగా, అమ్మాయి, అబ్బాయిలు వెళుతున్న ఆటో ఫాలో అయి హ్యాంగ్ అవుట్ దాటినా తర్వాత ఆ ఆటో ను ఆపి అమ్మాయి, అబ్బాయి ఫోటో తీసి, మీ తల్లిదండ్రులకు పంపుతామని, కత్తితో బెదిరించి అమ్మాయి నుండి బంగారు గొలుసు, అబ్బాయి నుండి 2000/- నగదు ఫోన్ పే చేయించుకొని, జేబులో ఉన్న 1000/- లాక్కొని తిరిగి రెండు రోజుల తర్వాత అమ్మాయి ఫోన్ కు ఫోన్ చేసి డబ్బు డిమాండ్ చేయగా అమ్మాయి ఇచ్చిన మొబైల్ నెంబర్ ఆధారముగా ముద్దాయిలను గుర్తించి గురువారం ఆ ముద్దాయిలను కర్నూలు-బెంగళూర్ హైవేలో ఉన్న ఖైరా కేఫ్ దగ్గర ఆరెస్టు చేసి వారి నుండి 10500/- నగదు, బంగారు చైను, ముద్దాయిల మూడు మొబైల్ ఫోన్ లు, ఒక కారు, స్కూటీ, ఒక కత్తి మరియు 5 లీటర్ల నాటు సారాయిలను పోలీసులు స్వాధీన పరుచుకున్నారు. **ఆరెస్టు కాబడిన వ్యక్తులు :**1) గోర్లగట్ట నాగేంద్రుడు తండ్రి బాలన్న, వయస్సు, 44 సం. ఇంటి నెంబర్ 77-1180, ముజఫర్ నగర్, కల్లూర్ ఏరియా, కర్నూలు 2) కురువ రమేష్ తండ్రి నారాయణ, వయస్సు, 32 సం. రాలు, లక్ష్మి గార్డెన్స్, బుధావర్ పేట, ప్రస్తుతం టీవీ9 కాలనీ, కర్నూలు3) దూదేకుల మాలిక్ బాష తండ్రి దూదేకుల పెద్ద మౌలాలి, వయస్సు 30 సం. లు, దిన్నేదేవరపాడు గ్రామము, కర్నూలు కర్నూలు నాల్గవ పట్టణ సీఐ విక్రమ్ సింహ మాట్లాడుతూ పట్టణ శివార్లలో ప్రేమికుల జంటలు గాని, స్త్రీ, పురుషులు గాని వెళ్ళడం గాని, ఏకాంతముగా గడపడం గాని చేయవద్దని, అలా వెళ్లి ఇలాంటి వారి చేతులలో తమ జీవితాలను నాశనం చేసుకొవద్దని, యువతను హెచ్చరించారు. ప్రజలు ఇలాంటి వారి భారిన పడిన యెడల అట్టి సమాచారం ను డయిల్ 112 గానీ, లేదా 91211 01062 కు ఫోన్ చేసి పోలీసు వారికి సమాచారం ఇవ్వవలసినదిగా కోరారు.

# డోన్ మండలంలో విషాదం

## పాము కాటుతో యువకుడు మృతి



**డోన్ టౌన్, ఆగస్ట్ 28:**డోన్ మండలంలోని వెంకట నాయని పల్లె గ్రామంలో బుధవారం రాత్రి విషాద ఘటన చోటు చేసుకుంది. పొలంలో పనులు చేస్తున్న సమయంలో గ్రామానికి చెందిన బి. సతీష్ కుమార్ పాము కాటుకు గురయ్యాడు. వెంటనే కుటుంబసభ్యులు, గ్రామస్తులు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినా, అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు. ఆకస్మిక మరణంతో గ్రామంలో తీవ్ర విషాదం నెలకొంది. మృతుడి కి భార్యతో పాటు ఇద్దరు పిల్లలు ఉన్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

# డోన్‌లో సూపర్ సిక్స్ - సూపర్ హిట్ స్త్రీ శక్తి ర్యాలీ ఘన విజయం

● పదివేల మంది స్త్రీశక్తి మహిళలతో ర్యాలీ ● మహిళలతో కిక్కిరిసిన పాత బస్టాండ్ ● ఉచిత బస్సు ప్రయాణం చేయడం చాలా సంతోషంగా ఉంది అన్న మహిళలు ● ఆధార్ కార్డుతో ఉచిత ప్రయాణం అంటున్న మహిళలు







**డోన్ టౌన్, ఆగస్ట్ 28:** పట్టణంలో సూపర్ సిక్స్ - సూపర్ హిట్ కార్యక్రమంలో భాగంగా, స్త్రీ శక్తి పథకం క్రింద, తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుండి పాత బస్టాండ్ వరకు దాదాపు 10,000(పదివేల) మంది మహిళలతో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం సమైక్యాంధ్ర కట్ట వద్ద సభ కూడా జరిగింది. ఈ కార్యక్రమానికి డోన్ శాసనసభ్యులు కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి మరియు డోన్ మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ఎన్నికల ముందు ప్రజలకు హామీగా ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలు విజయవంతంగా అమలు కావడంతో అవి రాష్ట్ర వ్యాప్తంగా సూపర్ హిట్ అయ్యాయి.ఎన్నికల ముందు నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన మాట ప్రకారం ఇప్పటివరకు సూపర్ సిక్స్ పథకాలలో ఐదు పథకాలను విజయవంతంగా అమలు చేశారు. అందుకే ఈరోజు సూపర్ సిక్స్ సూపర్ హిట్ సభను ఘనంగా జరుపుకుంటున్నాం" అని అన్నారు.**సూపర్ సిక్స్ పథకాలలో భాగంగా అమలు అవుతున్న ముఖ్యమైన పథకాలు:** వృద్ధులకు నెలకు 4000 పెన్షన్ ప్రతి సంవత్సరం మహిళలకు మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు తల్లికి వందనం పథకం రైతులకు అండగా అన్నదాత సుఖీభవమహిళలకు ఉచిత బస్సు ప్రయాణం (స్త్రీ శక్తి) ఇప్పటికే ఈ ఐదు పథకాలు అమలు అవుతున్నాయని, ముఖ్యంగా మహిళల కోసం ఉచిత బస్సు ప్రయాణం పథకం రాష్ట్ర వ్యాప్తంగా అక్కచెల్లెమ్మలందరికీ ఎంతో ఉపయోగపడుతోందని ఎమ్మెల్యే గారు పేర్కొన్నారు. ఎక్కడి నుంచి ఎక్కడికైనా స్వేచ్ఛగా ప్రయాణించే వీలు కల్పించడం గొప్ప నిర్ణయం అని అభివర్ణించారు.అలాగే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మహిళలు, ప్రజలందరూ కూటమి ప్రభుత్వానికి అండగా నిలిచి గెలిపించాలని ఎమ్మెల్యే కోరారు. ఈ సందర్భంగా సుజాతమ్మ మాట్లాడుతూ మహిళ సాధికారత, మహిళా స్వావలంబనను దృష్టిలో ఉంచుకొని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ పథకాలను అమలు చేసి మహిళల అభ్యున్నతికి పెద్దపీట వేశారు. ఈ పథకాల ద్వారా మహిళలకు ఆర్థిక బలాన్ని ఇవ్వడమే కాకుండా సమాజంలో మరింత గౌరవాన్ని కల్పించే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోంది.స్త్రీ శక్తి విధానాన్ని కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకం ద్వారా అమలు చేస్తోంది. దాంతో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మహిళలు, యువత, అలాగే ట్రాన్స్ జెండర్లు కూడా ఆగస్టు 15 నుంచి ఉచిత బస్సు ప్రయాణాన్ని పొందుతున్నారు.మొత్తం ఏపీఎస్ఆర్టీసీ బస్సుల్లో 74 శాతం ఉన్న ఐదు రకాల బస్సుల్లో - పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్, సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్ - మహిళలు రాష్ట్రంలో ఎక్కడి నుంచి ఎక్కడికైనా ఉచితంగా ప్రయాణించవచ్చు. ఇందుకోసం ప్రభుత్వ గుర్తింపు పొందిన ఆధార్, ఓటర్, రేషన్ కార్డు చూపించడం సరిపోతుంది. బస్సులో ఎక్కిన వెంటనే మహిళలకు జీరో ఫేర్ టికెట్లు జారీ చేయబడతాయి. ఆ టికెట్లపై ప్రత్యేకంగా స్త్రీ శక్తి అనే ముద్రణ ఉంటుంది.ఆర్టీసీలో మొత్తం 11,449 బస్సులు ఉండగా, వాటిలో 8,458 బస్సుల్లో ఈ ఉచిత ప్రయాణానికి అనుమతి ఇచ్చారు. ఈ పథకం కోసం ప్రతి నెల రాష్ట్ర ప్రభుత్వంపై రూ.162 కోట్ల భారం పడుతుంది. సంవత్సరానికి ఇది సుమారు రూ.1,942 కోట్ల వరకు ఉంటుంది. ఈ ఖర్చు మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా భరిస్తుంది అని తెలిపారు.ప్రతిరోజూ రాష్ట్ర వ్యాప్తంగా సగటున 25 లక్షల మహిళలు, బాలికలు ఈ స్త్రీ శక్తి ఉచిత ప్రయాణ పథకం ద్వారా లబ్ధి పొందబోతున్నారు. ఇది మహిళలకు ఆర్థికంగా మేలు చేయడమే కాకుండా, వారి ప్రయాణ అవసరాలను తీరుస్తూ, నిజమైన సాధికారత వైపు తీసుకువెళ్తుంది" అనంతరం డోన్ మెప్మా అర్బన్ పరిధిలోని 296 స్వయం సహాయక సంఘాల సభ్యులకు రూ.250.75 కోట్ల రూపాయలు ప్రభుత్వం ద్వారా మంజూరు చేయబడినాయి. అలాగే డోన్ రూరల్ పరిధిలోని 1122 స్వయం సహాయక సంఘాలకు రూ.104.34 కోట్ల రూపాయలు విడుదల అయినా మెగా చెక్కును సంబంధిత మహిళా సంఘాలకు పంపిణీ చేశారు.ఈ నిధులు మహిళా సంఘాల ఆర్థిక స్థిరత్వాన్ని పెంచి, స్వయం ఉపాధిఅవకాశాలనువిస్తరించేందుకు దోహదం చేస్తాయి అని తెలిపారు.చివరిగా ప్రతిజ్ఞ చేసి సభను విజంతంగా ముగించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు ప్రజా ప్రతినిధులు, మహిళలు తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.

# ట్రాన్స్జెండర్లు ఆత్మ గౌరవంతో జీవించాలి: జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



## ప్రభుత్వం నుండి సంపూర్ణ సహకారం ఉంటుంది

**హన్మకొండ ఆగస్ట్ 28:**ట్రాన్స్జెండర్లు ఆత్మ గౌరవం తో జీవించేందుకు సంపూర్ణ సహకారం అందిస్తామని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. గురువా రం కలెక్టరేట్ లో అదనపు కలెక్టర్ సంధ్యారాణితో కలిసి జెండర్ల్ తో కలెక్టర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ట్రాన్స్ జెండర్ ల సంక్షేమానికి చర్యలు చేపడతామన్నారు ఆధార్ కార్డు లేని వారికి ఆధార్ కార్డు జారీతో పాటు ఆధార్ కార్డులో పేరు, జెండర్ మార్పుటకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు ట్రాన్స్ జెండర్ లందరికీ గుర్తింపు కార్డులను, రేషన్ కార్డులను అందజేస్తామ న్నారు ట్రాన్స్ జెండర్ లలో వికలాంగులకు దివ్యాంగుల పెన్షన్ మంజూరుకి చర్యలు చేపడతామన్నారు. ట్రాన్స్ జెండర్లకు కార్మిక శాఖ ద్వారా లేబర్ కార్డులను అందిస్తామన్నారు. ఎంజి ఎం ఆసుపత్రిలో ట్రాన్స్ జెండర్ లకు వారంలో ఒకసారి చికిత్స జరిగేలా ప్రత్యేక ఓపిని ఏర్పాటు చేస్తామని కలెక్టర్ ఈ సందర్భంగా ట్రాన్స్ జెండర్ లకు తెలిపారు. స్వశక్తి మహిళా తరహాలో ట్రాన్స్ జెండర్లు సంఘాలు ఏర్పడి తే వ్యాపార యూనిట్లకు ఏర్పాటు రుణాలు అందిస్తామన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి విజయలక్ష్మి, జడ్పీ సీఈఓ, డి ఆర్ డి ఓ రామిరెడ్డి, డి డబ్ల్యు ఓ రాజమణి, ట్రాన్స్ జెండర్ల కమ్యూనిటీ అడ్వైజర్ ఈవి శ్రీనివాస రావు, ట్రాన్స్ జెండర్ ల రాష్ట్ర అధ్యక్షురాలు ఓరుగంటి లైలా, సభ్యులు అశ్విని రీమిష, పూర్ణిమ రెడ్డి, నక్షత్ర త్రిపుర, శాస్త్రి, జాహ్నవి, తదితరులు పాల్గొన్నారు.

# తీగలవంతెన స్మశాన వాటిక దుస్థితిపై ప్రజల ఆగ్రహ జ్వాలలు...



**కరీంనగర్, ఆగస్ట్ 28:** కరీంనగర్ నగరంలోని ప్రతిష్టాత్మకమైన తీగలవంతెన సమీపంలో ఉన్న స్మశాన వాటిక దుస్థితి స్థానిక ప్రజల్లో తీవ్ర ఆగ్రహాన్ని రేకెత్తిస్తోంది. గతంలో స్మార్ట్ సిటీ, సీఎం అష్యూరెన్స్ నిధులు వెచ్చించి కోట్ల రూపాయలతో అభివృద్ధి చేసిన ఈ స్మశాన వాటికలో కనీస సౌకర్యాలు కొరవడటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సరైన నిర్వహణ లేకపోవడం, అసంపూర్తి పనులు ప్రజల ఆవేదనకు కారణమవుతున్నాయి.**దుర్భర పరిస్థితుల్లో అంత్యక్రియలు:** తాజాగా, బోయవాడ శాస్త్రి రోడ్డుకు చెందిన మాడిశెట్టి లక్ష్మి (65) అంత్యక్రియల కోసం కుటుంబ సభ్యులు స్మశాన వాటికకు వెళ్లగా, అక్కడి పరిస్థితి చూసి కంగుతిన్నారు. భారీ వర్షాలతో స్మశానవాటిక ప్రాంగణమంతా నీటితో నిండి బురదమయంగా మారడంతో అంత్యక్రియలు నిర్వహించడం నరకప్రాయంగా తయారైందని వారు వాపోయారు. మృతురాలి బంధువులు తీవ్ర అసౌకర్యానికి గురై, ఎటువంటి ప్రత్యామ్నాయం లేక నీటి మధ్యే కర్మకాండలు పూర్తి చేయాల్సి వచ్చింది. గతంలోనూ పలుమార్లు స్మశానవాటికలో విద్యుద్దీపాలు వెలగడం లేదని, తాగునీరు అందుబాటులో లేదని మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఎవరూ పట్టించుకోలేదని ప్రజలు ఆరోపించారు.**నిధుల దుర్వినియోగం, అసంపూర్తి పనులు:** స్మార్ట్ సిటీ, సీఎం అష్యూరెన్స్, అలాగే ఎల్ఆర్ఎస్ నిధుల వినియోగంతో నిర్మించిన ఈ స్మశానవాటిక అభివృద్ధి పనులు అసంపూర్తిగా ఉన్నాయని, పనులు పూర్తికాకముందే కాంట్రా క్టర్‌కు బిల్లులు చెల్లించారని స్థానిక ప్రజలు తీవ్ర ఆరోపణలు చేస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యం, పర్యవేక్షణ లోపం కారణంగానే ప్రజలకు ఈ విధంగా ఇబ్బందులు ఎదురవుతున్నాయని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాధనాన్ని వృథా చేసి, ప్రజల కనీస అవసరాలను విస్మరించడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.**మాజీ కార్పొరేటర్ డిమాండ్:** ఈ సమస్యపై జిల్లా కలెక్టర్, నగరపాలక సంస్థ కమిషనర్ వెంటనే స్పందించి, స్మశాన వాటిక అభివృద్ధికి బాధ్యత వహించిన కాంట్రాక్టర్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని కరీంనగర్ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. నగర సేవకుడు, మాజీ కార్పొరేటర్ సోహన్ సింగ్ కమల్జిత్ కౌర్ (ఫోన్: 9390173073) ఈ ఘటనపై ఘాటుగా స్పందించారు. ప్రజల ప్రాథమిక అవసరాలను తీర్చడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారని, వెంటనే స్మశాన వాటికలో కనీస సౌకర్యాలు కల్పించి, మెరుగైన నిర్వహణను చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు.

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం



# కేసుల విచారణ..తీర్పుల్లోనూ గడువు విధించాలి !


మన న్యాయవ్యవస్థ ఇంకా బ్రిటిష్ కాలంనాటి పరిస్థితులకు అనుగుణంగానే సాగుతోంది. న్యాయ వ్యవస్థతో పాటు చట్టాలు, శిక్షల్లో భారతీయాకరణ జరగాల్సి ఉంది. కొత్త చట్టాలు ప్రవేశ పెట్టిన దరిమిలా దీనిపై చర్చ చేయాలి. రాజకీయ నాయకుల నేరాలకు సంబంధించి ఇటీవల పార్లమెంటులో రాజ్యాంగ సవరణ ప్రవేశ పెట్టిన దరిమిలా అనేక అంశాలపై చర్చించాలి. అలాగే గవర్నర్లు, రాష్ట్రపతి బిల్లుల ఆమోదంలో కాల పరిమితి విధించిన సుప్రీం కోర్టు, తన విషయంలోనూ పరిమితి విధించుకోవాలి. ఏళ్ల తరబడి కేసులు నడవడం, తీర్పులు వచ్చే సరికి కొందరు మరణించడం జరుగుతోంది. ఒక్కో కేసు పరిమిత కాలంలో ముగించేలా సంస్కరణలు రావాలి. ఏ కేసయినా ఏడాదికి మించకుండా చూడాలి. సిబిఐ, ఇడి దాడుల కేసుల్లో కూడా సత్వర విచారణ జరగడం లేదు. ఎపికి సంబంధించి వివేకా హత్య కేసు ఆరేడేళ్లుగా ఎటూ తేలలేదు. సిబిఐ విచారణ జరిపినా దోషులు ఎవ్వరన్నది తేల్చలేదు. ఇకపోతే జగన్ ఐదేళ్లు బెయిల్ మీద ఉంటూ పాలన చేశారు. అనేక కేసులు ఇంకా కొలిక్కి రాలేదు. కెసిఆర్ అవినీతిపై విమర్శలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికీ ఎలూ తేల్చలేదు. సత్వరంగా కేసులను విచారించి దోషులకు కేసు పడేలా చేయాలి. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల కేసులో పరస్పర విరుద్ధ తీర్పులు ఇవ్వడమే గాకుండా 17 ఏళ్లుగా కోర్టులో నానింది. రాజకీయ నాయకుల కేసుల విషయంలో మరీ త్వరగా తీర్పులు రావాలి.ఎందుకంటే పెరుగుతున్న నేరాలు, కొత్తకొత్త మోసాలు, ఐటి మోసాలు, అత్యాచారాలు వంటి వాటిని పరిశీలించి చట్టాల ను మార్పు చేసుకోవాల్సి ఉంది. హత్యాచారం ఘటనలు మళ్లీ మ్లీ జరుగుతూనే ఉన్నాయి. అత్యాచారాలపై ప్రజల్లో భయం లేకుండా పోతున్నది. లిక్కర్ కేసులో సత్వర విచారణ సాగడం లేదు. నేతల అవినీతిపైనా విచారణ సాగడం లేదు. ఇప్పటివరకు పనిచేసిన న్యాయమూర్తులు ఆయా సందర్భాల్లో తమ విలువైన సూచనలు చేశారు. వాటిని సలహాలుగా తీసుకుని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ముందుకు సాగాలి. ప్రజలకు ఏంచేస్తే సత్వర న్యాయం అందుతుందో ఆలోచించాలి. అవసరమైతే మాజీ ప్రధాన న్యాయమూర్తులు, న్యాయమూర్తుల సలహాలు తీసుకోవాలి. ప్రతిపేదవాడికి న్యాయం అందించడమే న్యాయమూర్తి ప్రధాన లక్ష్యం కావాలి. దేశంలో న్యాయం పట్ల జరుగుతున్న ఆలస్యాన్ని గుర్తించి సత్వర న్యాయం అందేందుకు అసవరమైన చర్యలను చేపట్టాలి. నిర్ణత కాలంలోగా న్యాయ విచారణలు, తీర్పులు వచ్చేలా నట్టబద్దం చేసుకోవాలి. ఇదే సందర్భంలో పెండింగ్ కేసులు సమస్యగా మారాయని కూడా గుర్తించి వాటిని వెంటనే పరిష్కరించేందుకు తగు చర్యలు తీసుకోవాలి. ప్రతి తీర్పులోనూ ప్రజలకు న్యాయం జరిగిందన్న భావన కలగించాలి. రాజకీయ నాయకుల కేసుల విషయంలో త్వరగా విచారణ జరిపి శిక్షలు వేస్తే మంచిది. కోర్టు తీర్పులను అమలు చేయని ప్రభుత్వాలపై కఠిన చర్యలకు అవకాశం ఉండాలి. ఇటీవల పలువురు సుప్రీం చీఫ్ జస్టిస్‌లుగా పనిచేసిన వారు న్యాయవ్యవస్థలో అనేక మార్పులకు శ్రీకారం చుట్టారు. ఇవన్నీ కూడా పేదలకు సత్వర న్యాయం అందాలన్న తపనతో చేసినవే తప్ప మరోటి కాదు. భారత న్యాయ వ్యవస్థ సాధారణ ప్రజలకు ఎంతో దూరంలో నిలిచిందన్న ఆరోపణల్లో వాస్తవాలను గుర్తించాలి. ఇప్పటికీ కోట్ల మంది అణగారిన వర్గాల ప్రజలకు న్యాయ సహాయం అవసరం ఉంది. తమకు అన్యాయం జరిగిందని భావించిన ప్రతి వారూ కోర్టులకు వెళ్లడం లేదు. ఎందుకంటే కోర్టులకు వెళితే తేలేదేమీ లేకపోగా అనవసర కాలయాపన, డబ్బులు దండగ అన్న భావనలో ప్రజలు



ఉన్నారు. అవసరమైన వెంటనే న్యాయ వ్యవస్థను ఆశ్రయించడానికి ఇంకా వారు జంకుతూనే ఉన్నారు. న్యాయవ్యవస్థ రాజ్యాంగబద్ధమైన విధులు నిర్వర్తి స్తున్నప్పటికీ నిర్ణీత కాలవ్య వధిలో కోర్టుల్లో కేసులు తేలడంలేదు. తీర్పులు వచ్చాక అమలు కావడం లేదు.అంబేడ్కర్ మహాశయుడి ఆలోచనలకు అందని విధంగా మన రాజకీయాలు మారుతున్నాయి. సామాన్యులకు న్యాయం అందకుండా పోతోంది. నిరంతరం రాజకీయ కేసులు తప్ప సామాన్యుల పక్షాన న్యాయవ్యవస్థ బలంగా నిలబడడం లేదు. నేటికీ ఎందరో చేయని నేరాలకు జైళ్లలో మగ్గుతున్నారు. ఇలాంటి వారిని ఎలా బయటకు తీసకుని వస్తారన్నది కూడా ముఖ్యం. అలాగే ఎలాంటి కేసునైనా కనీసం 3నెలల్లో ముగించి తీర్పును ఇచ్చేలా కఠిన చట్టాలను అమలు చేయాలి. తెలంగాణలో పలువురు ఎమ్మెల్యేలపై అనర్హత కేసును మూడు నెలల్లో తేల్చాలని సుప్రీం ఆదేశించింది. నిజానికి ఎన్నికలయిన ఓ నెలరోజుల్లోగా ఎన్నికైన ప్రజాప్రతినిధులపై ఏవైనా కేసులు ఉంటే తేల్చేయాలి. ఏళ్లతరబడి కేసునలు నాన్చేయడం వల్ల ఐదేళ్ల పుణ్యకాలం గడిచిపోతోంది. చిట్టచివరకు ఎన్నికల ముందు తీర్పులు వ్యతిరేకంగా వచ్చినా చేయగలిగేది ఏమీ లేదు. కనుక వీటిపైనా దృష్టి సారించాల్సి ఉంది. న్యాయవ్యవస్థలో సమూల మార్పులు జరగాలని గుర్తు చేసుకోవాలి. ప్రధానంగా స్థానిక భాషల్లో కోర్టు కార్యకలాలపాలు సాగాలి. కోర్టుల్లో న్యాయ చర్చలను స్థానిక భాషల్లో చర్చించేలా చట్టం చేసుకోవాలి. గతంలో ప్రధాని మోడీ కూడా ఇదే అభిప్రాయం వ్యక్తం చేశారు. కాబట్టి ఇప్పుడీ విషయంపై చర్చించాల్సిన అవసరం ఉంది. ప్రజలకు అర్థంకాని భాషలో కాకుండా ప్రజలకు అర్థం అయ్యే భాషలో న్యాయచర్చలు సాగాలి. కోర్టుతీర్పులు స్థానిక భాషల్లో విడుదల చేయాలి. పాలకులు పేదలకు న్యాయన్ని చేరువ చేసే ప్రక్రియను వేగవంతం చేయాలి. అనేక సంస్కరణలు తీసుకుని వచ్చామని చెబుతున్న ప్రధాని మోడీ ఈ న్యాయవ్యవస్థలో ఉన్న లోటుపాట్లను గుర్తించి తక్షణ చర్యలకు పూనుకోవాలి. పార్లమెంట్ వేదికగా దీనికి శాశ్వత పరిష్కారం చూపాలి. వివేకానందరెడ్డి హ్యతకేసు, కోడికత్తి కేసులు తీసుకుంటే ఎంతలా జాప్యం జరుగుతుందో చూడవచ్చు. పోలీసుల విచారణలో జాప్యం.. కోర్టుల్లో జాప్యం వంటివన్నీ పోవాలి. కేసు తీవ్రతను బట్టి సత్వర విచారణ, తీర్పులు రావాలి. ఇందుకు అవసరమైతే.. మనదేశం వేల ఏళ్లుగా అనుసరించిన రాజ్యాంగ వ్యవస్థలను, న్యాయవ్యవస్థలను, ఇతర దేశాల్లో అనుసరిస్తున్న విధానాలను అధ్యయనం చేయాలి. నిజానికి కోర్టులు, రాజ్యాంగం పట్ల ప్రజలకు సరైన అవగాహన లేదు. ప్రజలను కోర్టులకు చేరువ చేయడం రాజ్యాంగ విధి కావాలి. రాజ్యాంగం అంటే పాలకులకు సంబంధించిన వ్యవహారంగా ఉండరాదు. న్యాయ వ్యవస్థపై అవగాహన కల్పించేందుకు, విశ్వాసం కల్పించేందుకు చర్యలు తీసుకోవాలి. ప్రజలకు న్యాయవ్యవస్థ పట్ల విశ్వాసం కలిగించాలి. లోకల్ కోర్టులను పెంచి సత్వర న్యాయం కలిగించాలి. మన న్యాయవ్యవస్థ, ప్రొసీడింగ్స్ ఇంకా ఆంగ్లేయులనాటి విధానాలనే అవలంబిస్తోందన్న ఆరోపణల నుంచి బయటపడి పటిష్టమైన న్యాయ చట్టాలను రూపొందిం చాలి. దీనిని ప్రాతిపదికగా తీసుకుని మన పాలకులు న్యాయవ్యవస్థలో సంస్కరణలకు శ్రీకారం చుట్టాలి. సత్వర న్యాం అందడం కోసం అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలి. ఎలాంటి కేసయినా ఓ యేడాదిలోగా ముగిస్తే మంచిదన్న భావనలో విచారణలు సాగాలి.

# ఈ బిల్లు ఫెడరల్ స్ఫూర్తికి తూట్లు

పార్లమెంట్ సమావేశాల ముగింపు సమయంలో హడావుడిగా 130 వ రాజ్యాంగ సవరణ బిల్లుతోపాటు మరో రెండు బిల్లులను కేంద్ర ప్రభుత్వం సభలో ప్రవేశపెట్టింది. ప్రధాని, ముఖ్యమంత్రులు, మంత్రులు తమ పదవుల నిర్వహణలో ఎలాంటి అవినీతికి, అవకతవకలకు చోటివ్వకుండా జవాబుదారీతనంతో ఉండాలన్న లక్ష్యంతో ఈ రాజ్యాంగ సవరణ బిల్లును ప్రవేశ పెట్టినట్టు కేంద్రం వెల్లడించింది. తీవ్ర నేరాభియోగాలున్న కేసుల్లో జైలుకెళ్లి 30 రోజుల్లోపు బెయిల్ పొందలేకపోయిన ప్రధాని నుంచి ముఖ్యమంత్రులు, మంత్రులు అయినాసరే పదవులు వెంటనే పోయేలా ఈ బిల్లు తెచ్చామని కేంద్రం చెబుతోంది. అయిదేళ్లకు మించి శిక్షపడడానికి అవకాశం ఉన్న తీవ్రమైన కేసుల్లోనే పదవిని వదులుకోవలసి వస్తుంది తప్ప చిన్న చిన్న ఆరోపణలతో కాదని కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఒక ఇంటర్వ్యూలో వెల్లడించారు.బెయిల్ పొందిన వెంటనే నాయకులు తమ పదవులు స్వీకరించవచ్చని, 30 రోజులకు బదులు 40 రోజులకు బెయిల్ వస్తే 41వ రోజు మళ్లీ పొందవచ్చని షా చెప్పారు. అయితే విపక్షాలు, న్యాయకోవిదులు ఈ ప్రతిపాదనలు కేవలం అధికార కేంద్రీకరణ చట్టబద్ధం చేయడానికే అని ఆందోళన వెలిబుచ్చుతున్నాయి. ప్రధానికి కూడా ఈ ప్రతిపాదిత చట్టపరమైన పాలన వర్తిస్తుందని కేంద్రం చెబుతున్నా ఆచరణలో అసాధ్యం. ఎందుకంటే దరాప్తు సంస్థలన్నీ కేంద్ర ప్రభుత్వ పరిపాలనా నియంత్రణలోనే ఉంటాయన్నది వాస్తవం. దర్యాప్తు సంస్థలు అనేక మంది విపక్ష ముఖ్యమంత్రులను అరెస్టు చేసినప్పటికీ ఏ దర్యాప్తు సంస్థా ప్రధానిని అరెస్టు చేయలేదు.ఎన్‌ఫోర్స్‌మెంట్ డెరెక్టరేట్ (ఇడి), సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సిబిఐ) తదితర కేంద్ర దర్యాప్తు సంస్థల పనితీరును పరిశీలిస్తే కేంద్రం కనుసన్నల్లో అవి ఎలా పని చేస్తున్నాయో అందరికీ తెలిసిందే. ఈ నేపథ్యంలో కేంద్రం కొత్త బిల్లు ప్రతిపాదనల్లోని అసలు ఉద్దేశం రాజకీయ ప్రత్యర్థులకు వ్యతిరేకంగా విస్తృతమైన అధికారాలతో ఏకపక్ష శక్తులతో తనను తాను బలోపేతం చేసుకోవడానికే అని తెలుస్తోంది. ఇక పోలీసు యంత్రాంగం అరెస్టు పట్లనే ఆసక్తి చూపిస్తుంది. బెయిల్ మంజూరు విషయం పరిశీలిస్తే ప్రివెన్షన్ ఆఫ్ మనీలాండరింగ్, అన్‌లాఫుల్ యాక్టివిటీస్ ప్రివెన్షన్ వంటి చట్టాల్లో నిబంధనలు చాలా కఠినతరంగా ఉండడంతో బెయిల్ దొరకడం అంత సులువు కాదు. బెయిల్ మంజూరు చేయడంలో న్యాయపరమైన వ్యత్యాసం స్వేచ్ఛను కలవరపెట్టే విధంగా, బెయిల్ మాట వదులుకోవలసిన విధంగా చేస్తోంది. అవినీతి అన్నది సమాజానికి ప్రమాదకరమైనదే. కానీ దానిని ఎదుర్కోడానికి న్యాయ సూత్రాలను పణంగా పెట్టకూడదు. గత కొన్ని సంవత్సరాలుగా అవినీతి ఆరోపణల విచారణలు రాజకీయ ప్రేరేపితమైనవిగా స్పష్టమవుతుండడం గమనార్హం.ఎవరైనా ప్రతిపక్షానికి చెందిన వ్యక్తి అయితే దర్యాప్తును టార్గెట్‌గా చేసుకుంటున్నారు. కానీ ఆ వ్యక్తి బిజెపి వైపు మారితే ఇక దర్యాప్తు అన్నదే వెనక్కుపోతోంది. ఇప్పుడు ఈ కొత్త ప్రతిపాదనలు చట్టంగా మారి అమలులోకి వస్తే ఎన్నుకోబడిన ప్రజా ప్రతినిధి న్యాయమైన విచారణ కానీ, న్యాయపరమైన శిక్ష చెప్పనవసరం కానీ లేకుండానే



కేవలం పోలీస్ చర్యతోనే బాధ్యతల నుంచి తప్పుకోవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. బిల్లు నిశ్చయతను పరిగణనలోకి తీసుకుంటే రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లోనే దీన్ని అమలు చేస్తారని తెలుస్తోంది. ఇది కూడా ఫెడరల్ (సమాఖ్య) సూత్రాలను ఉల్లంఘించడమే అవుతుంది. ప్రతిపక్షానికి చెందిన ఒక ముఖ్యమంత్రి రానున్న ఎన్నికలకు సిద్ధమవుతున్న తరుణంలో పోలింగ్‌కు నెల రోజుల ముందు ఏదో ఒక పన్నాగంతో అరెస్టు చేయిస్తే అతని పార్టీ నిర్వీర్యమైపోతుంది. అరెస్టయి కస్టడీలో ఉన్నంత మాత్రాన ఎవరూ దోషి కాదు. అరెస్టయిన వ్యక్తి నిర్దోషి కావచ్చు.కానీ ఈలోగా ఆ వ్యక్తి నేరం చేసిన వాడిగా ప్రజల దృష్టిలో ముద్రపడేలా చేయడమే ఈ తతంగం. నేరం రుజువయ్యే వరకు ఎవరినీ దోషిగా చూడకూడదన్న న్యాయశాస్త్ర సిద్ధాంతానికి ఈ రాజ్యాంగ సవరణ తూట్లు పొడుస్తుంది. అధికారంలో ఉన్న పాలకవర్గం తమ ప్రత్యర్థి ముఖ్యమంత్రిని అరెస్టు చేయించి, ఆ ప్రభుత్వాన్ని కూలదోసే ప్రయత్నాలు చేయవచ్చు. ప్రభుత్వాలను పడగొట్టడానికి బ్యాలట్ కన్నా లాకప్ ఒక మార్గంగా మారుతుంది. అరెస్టయిన వారు బెయిల్ సంపాదించ లేకుండా మాయోపాయాలు కూడా చోటుచేసుకుంటున్నాయి. బెయిల్ దరఖాస్తును పరిశీలించే జడ్జీలు ఎవరు పాలిస్తారో నిర్ణయించే శక్తిమంతులుగా మారతారన్న అపోహలు కలుగుతున్నాయి. పెండింగ్ కేసుల భారంతో సతమతమవుతున్న కోర్టుల్లో కేసుల విచారణ పూర్తి కావడానికి ఎంత కాలం పడుతుందో అందరికీ తెలిసిందే.రాజకీయ అవినీతిని తుదముట్టించడానికి ఈ 130 వ రాజ్యాంగ సవరణ బిల్లును అమలు లోకి తెస్తున్నామని పదేపదే గొప్పగా చెప్పుకుంటున్న కేంద్ర ప్రభుత్వం తమ కనుసన్నల్లో మెలిగే దర్యాప్తు సంస్థలకు స్వతంత్ర ప్రతిపత్తిని కల్పించడంతోపాటు ఆ సంస్థలపై విశ్వసనీయతను పెంచడానికి ప్రయత్నించాలి. ఇడి వంటి దర్యాప్తు సంస్థలు హద్దులు మీరుతున్నాయని సుప్రీం కోర్టు ధర్మాసనం కూడా అనేకసార్లు మందలించిన సంగతి తెలిసిందే.గత పదేళ్లలో ఇడి 193 మంది రాజకీయ నాయకులపై కేసులు బనాయించగా, వారిలో కేవలం ఇద్దరికే శిక్షపడడం ఈ సందర్భంగా గమనించవలసి ఉంది. అరెస్టయిన ఆప్ ప్రభుత్వ మంత్రి సత్యేంద్రజైన్ పై సిబిఐ నాలుగేళ్లు దర్యాప్తు జరిపినా చివరకు తేల్చలేక కేసును మూసివేస్తున్నట్టు న్యాయస్థానానికి వెల్లడించడం దర్యాప్తు సంస్థల నిర్వాకానికి అద్దం పడుతుంది. ఈ నేపథ్యంలో వస్తున్న రాజ్యాంగ సవరణ బిల్లు కేవలం విపక్షాలను టార్గెట్ చేయడానికే అన్న వాస్తవం అంతర్గతంగా తెలుస్తోంది. అంతేకాదు ఫెడరల్ స్ఫూర్తికి విఘాతమే.

# ఆర్థికానికి ప్రమాద ఘంటికలు

తాత్కాలికంగా లేదా శాశ్వతంగా ఉద్యోగుల తొలగింపు అంటే ఆర్థిక సవాళ్లు లేదా పని లేకపోవడంవల్ల ఉద్యోగులను పని నుండి తీసివేయడం. ఈ భావన 1980 -90లలో వాటాదారుల విలువను పెంచడానికి ఖర్చు తగ్గించే వ్యూహంగా, విస్తృతంగా ప్రాచుర్యం పొందింది. ఇది కంపెనీలకు ఆర్థికంగా ప్రయోజనం చేకూర్చినప్పటికీ, ఉద్యోగుల తొలగింపులు తరచుగా అనిశ్చితిని సృష్టించడం, ఉద్యోగ భద్రతను తగ్గించడం, ఉద్యోగుల ప్రేరణను, ధైర్యాన్ని దెబ్బతీస్తాయి. ఇటీవల కార్పొరేట్ సంస్థలు ఆర్థిక ఒత్తిళ్లు, పెట్టుబడిదారుల డిమాండ్లు, పునర్నిర్మాణం, కృత్రిమ మేధస్సు(ఎఐ), క్లౌడ్ కంప్యూటింగ్, స్థిరత్వం వంటి అభివృద్ధి చెందుతున్న రంగాల వైపు మారడం వల్ల ఉద్యోగుల తొలగింపులను అమలు చేస్తున్నాయి.భారతదేశంలో అతిపెద్ద ఐటి సంస్థ అయిన టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టిసిఎస్) తన శ్రామిక శక్తిని 2%(ది12,000 ఉద్యోగాలు) తగ్గిస్తోంది. అమేజాన్, మెటా, సిస్కో (10,000 ఉద్యోగ విరమణలు), సిస్కో , డెల్ కూడా తగ్గించుకున్నాయి. టెక్ సంస్థలతోపాటు, పిడబ్లుసి 1,500మంది అమెరికా ఉద్యోగులను తొలగించింది. రిటైల్, మీడియా (ఉదా., డిస్నీ, సిఎన్ఎస్), బయోటెక్ /ఫార్మా రంగాలు కూడా ఆర్థిక ఒత్తిళు ,, కృత్రిమ మేధస్సు (ఎఐ) ఏకీకరణ, వ్యూహాత్మక మార్పుల కారణంగా విస్తృతమైన కోతలను చవిచూశాయి.వీడియో గేమ్ పరిశ్రమ 2022 నుండి 2025 మధ్యకాలం వరకు 35,000 కంటే ఎక్కువ ఉద్యోగాలను కోల్పోయింది. 2025 మొదటి ఐదు నెలల్లో అమెరికాలోనే దాదాపు 7,00,000 ఉద్యోగాలు పోయాయి. ఇది గత సంవత్సరంతో పోలిస్తే 80% పెరుగుదలను సూచిస్తుంది. 2025లో కూడా టెక్ లేఆఫ్ బలంగా ఉంది, 2024తో పోలిస్తే ఎక్కువ ఉద్యోగాల తగ్గింపు ధోరణిని కొనసాగిస్తోంది. స్వతంత్ర ట్రాకర్ లేఆఫ్లై ప్రకారం, గత సంవత్సరం 549 కంపెనీలలో 1,50,000 కంటే ఎక్కువ టెక్ ఉద్యోగాలు తొలగించబడ్డాయి. 2025లో ఇప్పటివరకు 22,000 కంటే ఎక్కువ టెక్ కార్మికులు తమ ఉద్యోగాలను కోల్పోయారు, ప్రతి నెలా తొలగింపులు జరుగుతున్నాయి. జనవరిలో 2,403 మంది, ఫిబ్రవరిలో 16,234 మంది, మార్చిలో 8,834 మంది, ఏప్రిల్‌లో 24,500 మంది, మేలో 10,397 మంది, జూన్‌లో 1,606 మంది, జులైలో 16,142 మంది ఉద్యోగులను తొలగించినట్లు ప్రకటనలు ఉన్నాయి. ఈ వివరాలు టెక్ రంగంలో కొనసాగుతున్న అస్థిరతను నొక్కి చెబుతున్నవి.ఆకస్మిక తొలగింపులు ఉద్యోగులకు మాత్రమే కాకుండా చాలా విస్తృతమైన పరిణామాలను కలిగి ఉంటాయి. తరచుగా కార్మికులకు ఆర్థిక అస్థిరత, ప్రయోజనాల నష్టం ఆందోళన, ఒత్తిడి, నిరాశ వంటి మానసిక ఆరోగ్య సమస్యలకు దారితీస్తాయి. కెరీర్ అంతరాయాలు సర్వసాధారణం. ముఖ్యంగా విస్తృతమైన కోతలను ఎదుర్కొంటున్న పరిశ్రమలలో, వ్యక్తులు తక్కువ జీతం లేదా సంబంధం లేని ఉద్యోగాలలోకి బలవంతంగా పంపబడతారు. కంపెనీలు కూడా తమంతట తాముగా ప్రతిష్ఠకు నష్టం, ఉత్పాదకత కోల్పోవడం, మిగిలిన సిబ్బందిలో తక్కువ నైతికత, చట్టపరమైన సమస్యలను ఎదుర్కోవచ్చు. విస్తృత స్థాయిలో ఉద్యోగుల తొలగింపులు అధిక నిరుద్యోగానికి, వినియోగదారుల ఖర్చు తగ్గడానికి, స్థానిక ఆర్థిక వ్యవస్థలకు హాని కలిగించడానికి దోహదం చేస్తాయి.ఫలితంగా మార్కెట్ అస్థిరత కూడా ఉండవచ్చు, సామాజికంగా ఉద్యోగుల తొలగింపులు అసమానతను తీవ్రతరం చేస్తాయి. ప్రజల నమ్మకాన్ని తగ్గిస్తాయి. బలమైన కార్మిక రక్షణలు, నియంత్రణ సంస్కరణల కోసం ఆందోళనలు రేకెత్తిస్తాయి. 2025లో భారతదేశం ముఖ్యంగా టెక్, స్టార్టప్ సమాచారం, సాంకేతికత (ఐటి) సేవల రంగాలలో గణనీయమైన తొలగింపులను చవిచూసింది. ప్రపంచ ఆర్థిక ఒత్తిళ్లు, ఎఐ ఆధారిత ఆటోమేషన్, నిధుల కొరత కార్పొరేట్ పునర్నిర్మాణం కారణంగా ఇది జరిగింది. సమాచారం, సాంకేతికత (ఐటి), సాఫ్ట్‌వేర్ సేవలలో, టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టిసిఎస్) 12,000




మందికి పైగా ఉద్యోగులను తొలగించింది - ఇది ఇప్పటివరకు అతిపెద్ద తగ్గింపు అయితే ఇన్ఫోసిస్, విప్రో, టెక్ మహీంద్రా, హిందుస్తాన్ కంప్యూటర్స్ లిమిటెడ్ (హెచ్ఎల్‌సి) సంస్థలు టెక్ మార్జిన్ ఒత్తిళ్లు, ప్రపంచ ఒప్పందాలను ఆలస్యం చేయడం వల్ల నియామకాలను తగ్గించాయి లేదా సిబ్బందిని తొలగించాయి.పునర్నిర్మాణంలో భాగంగా కాగ్నిజెంట్ ఇండియా కూడా మిడిల్-మేనేజ్‌మెంట్ నియామకాలను తగ్గించింది. ప్రధాన నిధుల కొరతను ఎదుర్కొంటున్న స్టార్టప్ వ్యవస్థ ఆగస్టు 2025 నాటికి 17,000 కంటే ఎక్కువ తొలగింపులను చూసింది. బైజస్, ఓలా ఎలక్ట్రిక్, జొమాటో (బ్లింకిట్), ఉడాన్, మీషో, షేర్‌చాట్, అనాకాడెమీ వ్యాపార పునర్వ్యవస్థీకరణ కారణంగా ఉద్యోగ కోతలు విధించాయి. ఫిన్‌టెక్‌లో, పెటిఎం, రేజర్‌పే, ఫోన్‌పే ముఖ్య కార్యకలాపాలు, బ్యాకెండ్లలో సిబ్బందిని తొలగించాయి. వీటిని తరచుగా ఎఐ భర్తీ చేసింది.

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రత్యక్షం ప్రజల పక్షం
శుక్రవారం, 29 ఆగస్టు 2025





# టాలీవుడ్ హీరోయిన్‌తో పృథ్వీ షా డేటింగ్

టీమిండియా క్రికెటర్ పృథ్వీ షా మరోసారి వార్తల్లో నిలిచాడు. రూమర్డ్ గర్ల్ ఫ్రెండ్, టాలీవుడ్ హీరోయిన్ అక్కృతి అగర్వాల్‌తో కలిసి వినాయక చవితి పూజల్లో పాల్గొన్నాడు. ఇందుకు సంబంధించిన ఫొటోస్ అక్కృతి తన ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేశారు. ఇద్దరూ గణేశుడి విగ్రహం పక్కన నిలబడి ఉన్న ఫోటో సోషల్ మీడియాలో వైరల్ అయింది. పెయిర్ బాగుంది అంటూ నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు. అక్కృతి అగర్వాల్ సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్. కోవిడ్ లాక్‌డౌన్ సమయంలో టిక్‌టాక్‌లో డ్యాన్స్ వీడియోలు చేసి పాపులర్ అయ్యారు. దేశంలో టిక్‌టాక్ నిషేధించబడిన తర్వాత ఆమె ఇన్‌స్టాగ్రామ్‌పై దృష్టి పెట్టారు. ఇప్పుడు ఆమెకు 3.3 మిలియన్ల మంది ఫాలోవర్లు ఉన్నారు. యూట్యూబ్ ఛానెల్‌కు 88.8 వేలమంది సబ్‌స్క్రైబర్లు ఉన్నారు. ఈ ఏడాది ఆరంభంలో విడుదలైన 'త్రిముఖ' అనే టాలీవుడ్ మూవీలో ఆకృతి హీరోయిన్‌గా నటించారు. బాలీవుడ్ ఆరంగేట్రంకు సిద్ధమవుతున్నారు. ఫామ్ కోల్పోయిన పృథ్వీ షా భారత జట్టులో చోటు కోల్పోయాడు. ముంబై క్రికెట్ అసోషియేషన్‌కు టాటా చెప్పిన అతడు.. ప్రస్తుతం మహారాష్ట్రకు ఆడుతున్నాడు. బుచ్చిబాబు టోర్నీ 2025లో ఆడుతున్న పృథ్వీ షా.. ఛత్తీస్‌ఘడ్ (111)పై సెంచరీ చేశాడు. తమిళనాడుపై కూడా హాఫ్ సెంచరీ బాది సత్తాచాటాడు. లక్నోకు చెందిన అక్కృతి అగర్వాల్.. ముంబైలో చదువుకుంది. సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్‌గా కెరీర్ ప్రారంభించి నటిగా మారింది. ఇన్‌స్టాగ్రామ్‌లో ఆమెకు 3.3 మిలయన్ల ఫాలోవర్లు ఉన్నారు. ఇటీవల విడుదలైన త్రిముఖ చిత్రంలో కూడా ఆమె నటించింది. అక్కృతి అగర్వాల్‌కు సొంతంగా ఓ యూట్యూబ్ ఛానెల్ కూడా ఉంది. పృథ్వీ షా, ఆకృతి గతంలో చాలా సార్లు కలిసి కనిపించారు. జులైలో పృథ్వీ షా షేర్ చేసిన ఓ ఫొటో కింద అక్కృతి కామెంట్ చేసింది. అప్పుడే ఈ ఇద్దరి మధ్య ప్రేమాయణం నడుస్తున్నట్లు పుకార్లు మొదలయ్యాయి. తాజాగా ఈ ఇద్దరూ కలిసి గణపతి పూజ చేయడంతో ఈ వార్తలకు బలం చేకూరింది. పృథ్వీ షా గతంలో ప్రాచీ సింగ్, నిధి తపాడియాతో కూడా డేటింగ్ చేసినట్లు వార్తలు వచ్చాయి. అండర్ 19 ప్రపంచకప్ విజయంతో భారత క్రికెట్‌లోకి దూసుకొచ్చిన పృథ్వీ షా అంతే వేగంగా దూరమయ్యాడు. గాయాలు, ఫిట్‌నెస్ సమస్యలతో పాటు చెడు స్నేహాలు పృథ్వీ షా కెరీర్‌ను నాశనం చేశాయి. ఐపీఎల్ 2025 సీజన్ మెగా వేలంలో అతను అన్‌సోల్డ్‌గా నిలిచాడు. దేశవాళీ క్రికెట్‌లో ముంబై జట్టు నుంచి తప్పుకున్న పృథ్వీ షా మహారాష్ట్ర తరఫున తన ప్రయాణాన్ని ఘనంగా ప్రారంభించాడు. తమిళనాడు వేదికగా సాగుతున్న బుచ్చిబాబు టోర్నీలో మహారాష్ట్ర తరపున అరంగేట్ర మ్యాచ్‌లోనే శతకంతో చెలరేగాడు.

# నేటి నుంచే కబడ్డీ పండుగ

**• పీకేఎల్ సరికొత్త సీజన్ ప్రారంభం • విశాఖపట్టణం వేదికగా అకురార్పణ**




కబడ్డీ క్రీడను అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లిన ప్రొ కబడ్డీ లీగ్ (పీకేఎల్) సరికొత్త సీజన్‌కు సర్వం సిద్ధమైంది. విశాఖపట్టణం వేదికగా దేశీయ కబడ్డీ లీగ్ ప్రారంభం కానుండగా ఈవెంట్‌కు అన్నీ ఏర్పాట్లు పూర్తయ్యాయి. జాతీయ క్రీడా దినోత్సవాన వైజాగ్‌లో కబడ్డీ పండగ ప్రారంభం కానుంది. ప్రో కబడ్డీ లీగ్ 12వ సీజన్ ప్రారంభానికి ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తదితరులు హాజరుకానున్నాయి. పీకేల్ కొత్త సీజన్ విశేషాలు ఇలా ఉన్నాయి. కోట్లాది మంది కబడ్డీ అభిమానులు ఎంతగానో ఎదురుచూస్తున్న ప్రో కబడ్డీ లీగ్ (పీకేఎల్) 12వ సీజన్‌కు రంగం సిద్ధమైంది. శుక్రవారం ఆరంభ మ్యాచ్‌లో తమిళ్ తలైవాస్‌తో తెలుగు టైటాన్స్ ఢీ కొట్టనుంది. ఈసారి వినూత్న మార్పులతో సరికొత్త ఉత్సాహం, ఉత్కంఠమైన పోరాటాలతో ఈ సీజన్ ప్రేక్షకులకు కనువిందు చేయనుంది. ఏడేళ్ల తర్వాత వైజాగ్‌కు ఈ లీగ్ తిరిగి వస్తోంది. జాతీయ క్రీడా దినోత్సవం రోజున ప్రారంభం కానుండడంతో పెద్ద స్థాయిలో క్రీడాకారులు పాల్గొననున్నారు. ఈ సీజన్ ఆరంభ మ్యాచ్‌లో ఆతిథ్య జట్టు, ఫేవరెట్ అయిన తెలుగు టైటాన్స్.. తమిళ్ తలైవాస్‌తో తలపడనుంది. రెండో మ్యాచ్‌లో బెంగళూరు బుల్స్, పుణెరి పల్టాన్ జట్లు పోటీపడనున్నాయి. ఈ మ్యాచ్‌లు వైజాగ్‌లోని విశ్వనాథ్ స్పోర్ట్స్ క్లబ్‌లో జరగనున్నాయి. కొత్త సీజన్ కు శ్రీకారం చుడుతూ గురువారం వరుణ్ బీచ్‌లోని నోవాటెల్‌లో ఏర్పాటు చేసిన ప్రారంభోత్సవ కార్యక్రమం క్రీడాకారులు, నిర్వాహకుల ఉత్సాహంతో నిండిపోయింది.



## అత్యధిక స్కోర్లు చేసిన జట్లలో

# భారత్ అగ్రస్థానం

**• ఆసియా కప్ టీ20 చరిత్రలో రికార్డు**

టీ20 క్రికెట్ అంటే పరుగుల పండుగ. బ్యాటర్లకు ఎక్కువగా కలిసొస్తుందని క్రికెట్ ప్రేమికులు కూడా భావిస్తారు. ఈసారి ఆసియా కప్ టీ20 ఫార్మాట్లో జరుగుతుంది. బ్యాట్స్‌మెన్‌లు భారీ స్కోర్‌లతో జట్టుకు విజయాలు అందించారు. అయితే ఈ టోర్నమెంట్‌లో భారత్ ఆధిపత్యం స్పష్టంగా కనిపిస్తుంది. పాకిస్తాన్ 2022 సంవత్సరం షార్జాలో జరిగిన మ్యాచ్‌లో హాంకాంగ్ బౌలర్లను ఉతికారేసింది. పాక్ కెప్టెన్ బాబర్ ఆజం, మహ్మద్ రిజ్వాన్ చేసిన భారీ భాగస్వామ్యంతో 193 పరుగులు చేసి ప్రత్యర్థికి భారీ లక్ష్యాన్ని ఇచ్చింది. ఈ స్కోరు ఆసియా కప్ %ు%20 చరిత్రలో పాకిస్తాన్ జట్టుకు అత్యధిక స్కోరు. భారత్ జట్టు చేసిన స్కోరు ఈ జాబితాలో మూడవ స్థానంలో ఉంది. భారత్ 2022లో హాంకాంగ్‌తో జరిగిన మ్యాచ్‌లో అద్భుత ప్రదర్శన చేసింది. ఇండియా 20 ఓవర్లలో కేవలం 2 వికెట్లు కోల్పోయి 192 పరుగులు చేసింది. సూర్యకుమార్ యాదవ్, విరాట్ కోహ్లీ అద్భుత బ్యాటింగ్‌తో భారత్ భారీ స్కోర్ సాధించింది. ఈ మ్యాచ్ లో హాంకాంగ్ ఓడిపోయింది. శ్రీలంకతో 2022లో దుబాయ్ వేదికగా జరిగిన మ్యాచ్‌లో బంగ్లాదేశ్ 8 వికెట్ల నష్టానికి 184 పరుగులు చేసింది. శ్రీలంక జట్టు 19.2 ఓవర్లలో బంగ్లా ఇచ్చిన లక్ష్యాన్ని ఛేదించింది. ఈ ఇన్నింగ్స్‌లో శ్రీలంక బ్యాట్స్‌మెన్‌లు అద్భుతంగా రాణించి జట్టును గెలిపించారు. బంగ్లాదేశ్ మొదట బ్యాటింగ్ చేసి 20 ఓవర్లలో 183 పరుగులు చేసింది. అయితే, ఇంత పెద్ద స్కోరు చేసినా బౌలర్లు డిఫెండ్ చేయలేకపోయారు. శ్రీలంక చివరి ఓవర్లలో అద్భుతమైన బ్యాటింగ్‌తో భారీ లక్ష్యాన్ని ఛేదించింది. టోర్నమెంట్‌లో అత్యంత ఉత్కంఠభరితంగా సాగిన మ్యాచ్‌లలో ఒకటిగా నిలిచింది.

## రాజమౌళిపై

# ధోనీ ప్రశంసల జల్లు



సౌతిండియాలో సూపర్ స్టార్ రజినీకాంత్‌తో పాటు సూర్య అంటే తనకు చాలా ఇష్టమని టీమిండియా మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ తెలిపాడు. సమయం దొరికితే వారి సినిమాలు చూస్తానని చెప్పాడు. గతంలో ఓ కార్యక్రమంలో పాల్గొన్న ధోనీ.. ఫేవరేట్ హీరోలకు గురించి ప్రశ్నించగా ఈ వ్యాఖ్యలు చేశాడు. సూర్యకు చెందిన సింగమ్ మూవీని సబ్‌టైటిల్స్‌తో చూశానని, బాగా నచ్చిందని కూడా ధోనీ చెప్పాడు రజినీకాంత్ అంటే తనకు చిన్నప్పటి నుంచి ఇష్టమని ధోనీ అనేక ఇంటర్వ్యూల్లో చెప్పుకొచ్చాడు. రజినీకాంత్‌కు తాను డైహార్డ్ ఫ్యాన్ అని, ఆయన సినిమాలు చిన్నప్పటి నుంచి చూసేవాడినన్నాడు. తెలుగు హీరోల గురించి ధోనీ ఎక్కడా నేరు ప్రస్తావించకున్నా.. అల్లు అర్జున్, మెగాస్టార్ చిరంజీవి, సూపర్ స్టార్ మహేష్ బాబు సినిమాలు చూస్తారనే ప్రచారం ఉంది. తన జీవిత కథ ఆధారంగా తెరకెక్కిన ఎంఎస్ ధోనీ అన్‌టోల్డ్ స్టోరీస్ మూవీకి సంబంధించిన ప్రీ రిలీజ్ ఈవెంట్ హైదరాబాద్‌లో జరగ్గా.. ఈ కార్యక్రమానికి డైరెక్టర్ రాజమౌళి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రాజమౌళిపై ధోనీ ప్రశంసల జల్లు కురిపించాడు. రాజమౌళి సినిమాలంటే తనకు ఇష్టమని, ఆయనతో కలిసి వేదిక పంచుకోవడం సంతోషంగా ఉందని చెప్పారు. ధోనీ తన సొంత నిర్మాణ సంస్థ 'ధోనీ ఎంటర్‌టైన్‌మెంట్' ద్వారా తమిళంలో 'లెట్స్ గెట్ మ్యారీడ్' (%గా+వీ%) అనే సినిమాను నిర్మించారు. ఈ సినిమా తెలుగులోకి కూడా రిలీజ్ అయ్యింది. ఈ సినిమా ప్రమోషన్స్‌లో ధోనీ సతీమణి సాక్షి సింగ్ పాల్గొని ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ అంటే తనకు ఇష్టమని తెలిపింది. 'ఓటీటీ ప్లాట్‌ఫామ్స్ లేని రోజుల్లోనే హిందీలోకి డబ్ అయిన అల్లు అర్జున్ సినిమాలను యూట్యూబ్‌లోని గోల్డ్‌మైన్ ప్రొడక్షన్స్ ఛానెల్‌లో చూసేదాన్ని. అల్లు అర్జున్‌కు సంబంధించిన అన్ని సినిమాలను చూశాను. నేను అల్లు అర్జున్‌కు పెద్ద అభిమానిని. ప్రస్తుతానికి ఆయనతో సినిమా తీసేంత బడ్జెట్ మా దగ్గర లేదు. కానీ భవిష్యత్తులో తప్పకుండా ప్రయత్నిస్తాం'అని సాక్షి సింగ్ చెప్పుకొచ్చారు.

## 2027 వన్డే ప్రపంచకప్‌లో

# ఆడటమే నా లక్ష్యం

**నా రిటైర్‌మెంట్ ఎప్పుడనేది ఎవరూ నిర్ణయించలేరు**

**ఆటపై విసుగు వచ్చేవరకే ఆడుతూనే ఉంటాను**

**టీమ్ ఇండియాకు సీనియర్ ప్లేయర్ మహ్మద్ షమీ**

టీమ్ ఇండియాకు సీనియర్ ప్లేయర్ మహ్మద్ షమీ తన రిటైర్‌మెంట్‌పై వస్తున్న వార్తలకు చెక్ పెట్టాడు. ఇప్పటికే ముగ్గురు సీనియర్ క్రికెటర్లు టెస్టులకు వీడ్కోలు పలికిన నేపథ్యంలో తన పేరు కూడా జాబితాలో ఉందన్న రూమర్స్‌పై షమీ స్పష్టతనిచ్చాడు. రెండేళ్లుగా టెస్టు క్రికెట్ ఆడని షమీ గాయాలతో ఇబ్బందులు ఎదుర్కొన్నా, 2027 వన్డే ప్రపంచకప్‌లో ఆడటం తన లక్ష్యమని చెప్పాడు. "నా రిటైర్‌మెంట్ ఎప్పుడనేది ఎవరూ నిర్ణయించలేరు. ఆటపై విసుగు వచ్చేవరకే ఆడతాను. ఒకవేళ అంతర్జాతీయ క్రికెట్‌లో అవకాశం లేకపోతే దేశవాళీ క్రికెట్‌లో కొనసాగుతా. నేను రిటైర్ అయితే ఎవరి జీవితాలు బాగుపడతాయో చెప్పండి అప్పుడు ఆలోచిస్తా. అంతవరకు ఇలాంటి ఊహాగానాలకు విలువే లేదు" అని షమీ స్పష్టం చేశాడు. తాజాగా తన ఫిట్‌నెస్ పరిస్థితిని కూడా వివరించాడు. "గత రెండు నెలల్లో శరీర బరువును కంట్రోల్ చేశా. నైపుణ్యాలను పదును పెట్టా. సుదీర్ఘంగా స్పెల్స్ వేసేలా ప్రాక్టీస్ చేస్తున్నా. ఫీల్డింగ్, బ్యాటింగ్‌లో కూడా కష్టపడి సాధన చేశా. ఇప్పుడు అన్ని విషయాల్లో కంఫర్ట్‌గా ఉన్నా" అని చెప్పాడు. "నాకు ఇప్పటికీ ఒక కల ఉంది వన్డే వరల్డ్‌కప్‌ను సగర్వంగా ఎత్తుకోవాలి. 2023 వన్డే వరల్డ్‌కప్‌లో ఫైనల్‌కు చేరాం. అభిమానుల మద్దతుతో అక్కడికి వెళ్లాం. కానీ ఫైనల్లో కొంచెం అదృష్టం కలిసి వచ్చిఉంటే ట్రోఫీ మనదే అయ్యేది" అని షమీ గుర్తు చేసుకున్నాడు. మొత్తానికి షమీ రిటైర్‌మెంట్‌పై వస్తున్న వార్తలు కేవలం గాలివార్తలేనని తాను ఇంకా టీమ్‌ఇండియాకు సేవ చేయడానికి సిద్ధంగా ఉన్నానని స్పష్టం చేశాడు. ఇటీవల షమీ ప్రత్యేక మైలురాయిని చేరుకున్నాడు. వేగంగా 200 వన్డే వికెట్లు తీసిన భారత బౌలర్‌గా రికార్డు క్రియేట్ చేశాడు. మొత్తంగా ఈ ఫీట్ సాధించిన రెండో వేగవంతమైన బౌలర్‌గా నిలిచాడు. కేవలం 104వ మ్యాచుల్లో ఈ ఘనతను సాధించాడు. 133 మ్యాచుల్లో ఈ రికార్డు అందుకున్న భారత మాజీ పేసర్ అజిత్ అగార్కర్‌ను అధిగమించాడు. ఓవరాల్‌గా మిచెల్ స్టార్క్ (102) షమీ కంటే ముందున్నాడు. ప్రపంచ కప్, ఛాంపియన్స్ ట్రోఫీల్లో అత్యధిక వికెట్లు తీసిన భారత బౌలర్‌గా రికార్డు క్రియేట్ చేశాడు. తన ఖాతాలో 60 వికెట్లు వేసుకున్నాడు. అతడి తర్వాత జహీర్ ఖాన్ (59), జవగల్ శ్రీనాథ్ (47) ఉన్నారు. షమీ తన చివరి వన్డే మ్యాచ్‌ను 2023 నవంబర్ 19న ఆస్ట్రేలియాతో ఆడాడు. అదే ఐసీసీ వన్డే ప్రపంచ కప్ 2023 ఫైనల్ మ్యాచ్. ఆ మ్యాచ్‌లో టీమ్‌ఇండియా పరాజయంపాలై వరల్డ్ కప్‌ను చేజార్చుకుంది. ఆ తర్వాత గాయం కారణంగా షమీ అంతర్జాతీయ క్రికెట్‌కు దూరమయ్యాడు. ఇటీవలే ఇంగ్లాండ్‌తో ఐదు టీ20ల సిరీస్‌లో షమీ మళ్లీ రీఎంట్రీ ఇచ్చాడు. ఆఖరి రెండు మ్యాచ్‌లు ఆడాడు. అయితే ఒక మ్యాచ్‌లో వికెట్లేమీ తీయలేదు. మరో టీ20లో మాత్రం మూడు వికెట్లను తన ఖాతాలో వేసుకున్నాడు.



# ఈస్ట్ జోన్ జట్టు కెప్టెన్‌గా రియాన్ పరాగ్



బెంగళూరులోని బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ వేదికగా ప్రారంభమైన దులీప్ ట్రోఫీ టెస్ట్ టోర్నమెంట్‌లో పలు అనూహ్య పరిణామాలు చోటు చేసుకున్నాయి. మొదట నిర్ణయించిన కెప్టెన్లు అనారోగ్యం, గాయాల కారణంగా దూరంగా ఉండటంతో జట్టు నాయకత్వంలో మార్పులు చోటు చేసుకున్నాయి. ఈస్ట్ జోన్ జట్టు కెప్టెన్‌గా మొదట ఇషాన్ కిషన్ ఎంపికయ్యారు. అయితే గాయం కారణంగా అతను టోర్నమెంట్ నుండి తప్పుకున్నాడు. అతని స్థానంలో అభిమన్యు ఈశ్వరన్‌కు కెప్టెన్సీ పగ్గాలు అప్పగించారు. కానీ దురదృష్టవశాత్తు ఈశ్వరన్ కూడా జ్వరంతో బాధపడుతుండటంతో ఈ మ్యాచ్‌కు దూరమయ్యాడు. దీంతో యువ ఆటగాడు రియాన్ పరాగ్ ఈస్ట్ జోన్ జట్టు కెప్టెన్‌గా బాధ్యతలు స్వీకరించాడు. అదే సమయంలో నార్త్ జోన్ జట్టుకు భారత టెస్ట్ జట్టు కెప్టెన్ శుభ్‌మన్ గిల్ నాయకత్వం వహించాల్సి ఉంది. కానీ అనారోగ్యం కారణంగా అతను కూడా టోర్నమెంట్‌కు దూరమయ్యాడు. అతని స్థానంలో అంకిత్ కుమార్ నార్త్ జోన్ కెప్టెన్‌గా వ్యవహరిస్తున్నాడు. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన ఈస్ట్ జోన్ కెప్టెన్ ర్యాన్ పరాగ్ బౌలింగ్ ఎంచుకున్నాడు. ఈ నిర్ణయంతో నార్త్ జోన్ ముందుగా బ్యాటింగ్‌కు దిగింది. పరాగ్ నాయకత్వంలో భారత సీనియర్ ఆటగాళ్లు మొహమ్మద్ షమీ, ముఖేష్ కుమార్ ఈస్ట్ జోన్ తరపున బరిలోకి దిగడం విశేషం. నార్త్ జోన్ ప్లేయింగ్ 11: శుభమ్ ఖజురియా, అంకిత్ కుమార్ (కెప్టెన్), యష్ ధుల్, ఆయుష్ బడోని, కన్హయ్య వాధవన్ (వికెట్ కీపర్), సాహిల్ లోత్రా, నిశాంత్ సింధు, హర్షిత్ రాణా, ఆకిబ్ నబీ దార్, మయాంక్ డాగర్, అర్ష్‌దీప్ సింగ్. ఈస్ట్ జోన్ ప్లేయింగ్ 11: ఉత్కర్ష్ సింగ్, శరణ్‌దీప్ సింగ్, విరాట్ సింగ్, రియాన్ పరాగ్ (కెప్టెన్), కుమార్ కుషాగ్రా (వికెట్ కీపర్), శ్రీదామ్ పాల్, సూరజ్ సింధు జైస్వాల్, ముఖ్తార్ హుస్సేన్, మహ్మద్ షమీ, మనీషి, ముఖేష్ కుమార్.

తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు

# ఆసక్తికరంగా తేజ సజ్జ 'మిరాయ్' ట్రైలర్




టాలీవుడ్ యువ నటుడు తేజ సజ్జ నటిస్తున్న తాజా చిత్రం 'మిరాయ్'. యాక్షన్-అడ్వెంచర్ కథాంశంతో తెరకెక్కుతున్న ఈ సినిమా నుంచి మేకర్స్ తాజాగా ట్రైలర్‌ను విడుదల చేశారు. సినిమా విడుదలకు సమయం దగ్గర పడుతుండటంతో ప్రమోషన్ కార్యక్రమాలను వేగవంతం చేస్తూ మూవీ ట్రైలర్‌ను ఈ రోజు ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చారు. ఈ చిత్రానికి కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వం వహిస్తున్నారు. భారీ చిత్రాలకు కేరాఫ్‌గా నిలుస్తున్న పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీ.జీ. విశ్వ ప్రసాద్, కృతి ప్రసాద్ ఈ సినిమాను నిర్మిస్తున్నారు. తేజ సజ్జ సరసన రితికా నాయక్ హీరోయిన్‌గా నటిస్తుండగా, ఈ సినిమాలో భారీ తారాగణం ప్రేక్షకులను ఆకట్టుకోనుంది. ముఖ్యంగా నటుడు మంచు మనోజ్ ఓ కీలక పాత్రలో కనిపించనున్నారు. వీరితో పాటు శ్రియ శరణ్, జగపతి బాబు, జయరామ్ వంటి ప్రముఖ నటీనటులు కూడా ఈ చిత్రంలో భాగమయ్యారు. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ సినిమాను సెప్టెంబర్ 12న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేయనున్నట్లు చిత్రబృందం ఇప్పటికే ప్రకటించింది.

# ఫ్యాన్స్‌కు సర్‌ప్రైజ్ ఇచ్చిన నివేదా పేతురాజ్..

## వ్యాపారవేత్తతో ఏడడుగులు





ప్రముఖ టాలీవుడ్ నటి నివేదా పేతురాజ్ తన అభిమానులకు ఓ తీపి కబురు అందించారు. త్వరలోనే తాను వైవాహిక జీవితంలోకి అడుగుపెట్టబోతున్నట్లు సోషల్ మీడియా వేదికగా ప్రకటించారు. తనకు కాబోయే భర్తను పరిచయం చేస్తూ, ఇప్పటికే తమ నిశ్చితార్థం కూడా జరిగిపోయిందని వెల్లడించారు. ఈ మేరకు ఆమె ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేసిన ఫొటో ప్రస్తుతం వైరల్ అవుతోంది. నివేదా పేతురాజ్ వివాహం చేసుకోబోయే వ్యక్తి పేరు రాజ్‌హిత్ ఇబ్రాన్. ఆయన ఒక వ్యాపారవేత్త అని సమాచారం. రాజ్‌హిత్ దుబాయ్‌కు చెందిన ప్రముఖ వ్యాపారవేత్త అనే ప్రచారం జరుగుతోంది. వీరి వివాహ వేడుక ఈ ఏడాది చివరి నాటికి జరిగే అవకాశం ఉందని తెలుస్తోంది. ఈ వేడుకను ఎలాంటి ఆడంబరాలు లేకుండా కేవలం కుటుంబ సభ్యులు, అత్యంత సన్నిహితుల సమక్షంలో నిరాడంబరంగా నిర్వహించాలని ఇరు కుటుంబాలు నిర్ణయించుకున్నట్లు సమాచారం. పెళ్లికి సంబంధించిన మరిన్ని అధికారిక వివరాలు త్వరలోనే వెల్లడి కానున్నాయి. నివేదా పెళ్లి వార్త తెలియగానే ఆమె అభిమానులు, శ్రేయోభిలాషులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. సోషల్ మీడియా ద్వారా కొత్త జంటకు శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. చాలామంది ఆమె కాబోయే భర్త వివరాల కోసం ఆసక్తిగా వెతుకుతున్నారు. తమిళ చిత్రం 'ఒరు నాల్ కూతు'తో నటిగా అరంగేట్రం చేసిన నివేదా, 'మెంటల్ మదిలో' సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమయ్యారు. ఆ తర్వాత 'అల వైకుంఠపురములో', 'చిత్రలహరి', 'బ్రోచేవారెవరురా', 'దాస్ కా ధమ్కీ' వంటి విజయవంతమైన చిత్రాలలో నటించి తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు.

# 'ఓజీ' మెలోడీ ట్రీట్..

# 'సువ్వి సువ్వి' వచ్చేసింది!

పవర్ స్టార్ పవన్ కల్యాణ్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న 'ఓజీ' చిత్రం నుంచి మరో అప్‌డేట్ వచ్చేసింది. వినాయక చవితి పండగను పురస్కరించుకుని చిత్ర బృందం ఈ రోజు ఉదయం 10:08 గంటలకు 'సువ్వి సువ్వి' పేరుతో రెండో పాటను విడుదల చేసింది. ఇది పూర్తి రొమాంటిక్ మెలోడీ సాంగ్ కాగా, ఇందులో పవన్ కల్యాణ్, హీరోయిన్ ప్రియాంకా అరుల్ మోహన్ మధ్య కెమిస్ట్రీని అందంగా చిత్రీకరించారు. పండగ వాతావరణంలో సాగే ఈ పాట అభిమానులను విశేషంగా ఆకట్టుకుంటోంది. ఇప్పటికే విడుదలైన తొలి పాట 'ఫైర్ స్ట్రోమ్' సృష్టించిన ప్రభంజనం అంతా ఇంతా కాదు. తెలుగు, ఇంగ్లీష్, జపనీస్ పదాలతో సాగిన ఆ పాట సినిమాపై అంచనాలను అమాంతం పెంచేసింది. హీరోయిజాన్ని ఎలివేట్ చేసే ఆ పాట తర్వాత, ఇప్పుడు పూర్తి భిన్నంగా ఓ ప్రేమ గీతాన్ని విడుదల చేయడం ద్వారా 'ఓజీ'లో అన్ని రకాల ఎమోషన్స్ ఉంటాయని చిత్ర యూనిట్ సంకేతాలిచ్చింది. ఇదిలా ఉండగా.. గత కొన్ని రోజులుగా 'ఓజీ' షూటింగ్ ఇంకా పూర్తి కాలేదని, సినిమా విడుదల వాయిదా పడవచ్చని కొన్ని ప్రచారాలు జరిగాయి. ఈ పుకార్లకు చిత్ర బృందం తాజాగా చెక్ పెట్టింది. సినిమా చిత్రీకరణ మొత్తం పూర్తయిందని, ముందుగా ప్రకటించినట్టుగానే సెప్టెంబర్ 25న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి రావడం ఖాయమని స్పష్టం చేసింది. అంతేకాకుండా అమెరికాలో సెప్టెంబర్ 24 నుంచే ప్రీమియర్ షోలు ప్రారంభం కానున్నాయని, దీనికి సంబంధించిన అడ్వాన్స్ బుకింగ్స్‌ను ఈ నెల 29 నుంచి మొదలుపెట్టనున్నట్లు తెలిపింది. డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై డీవీవీ దానయ్య, కల్యాణ్ దాసరి నిర్మిస్తున్న ఈ చిత్రంలో బాలీవుడ్ నటుడు ఇమ్రాన్ హష్మీ ప్రతినాయకుడిగా నటిస్తున్నారు. ప్రకాశ్ రాజ్, శ్రియా రెడ్డి, హరీశ్ ఉత్తమన్ వంటి ప్రముఖ నటులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. వరుసగా పాటలను విడుదల చేస్తూ సినిమా ప్రమోషన్లలో వేగం పెంచిన 'ఓజీ' టీం, సినిమాపై హైప్‌ను మరింత పెంచుతోంది.



# లేహ్ లో చిక్కుకుపోయిన మాధవన్..

## వర్షాలకు విమానాలు రద్దయ్యాయని వెల్లడి





జమ్మూకశ్మీర్ లో వర్షాల కారణంగా విమానాల రాకపోకలు నిలిచిపోయాయి. పలు విమానాలను అధికారులు రద్దు చేశారు. దీంతో ప్రముఖ నటుడు మాధవన్ లేహ్ లో చిక్కుకుపోయారు. ఈ విషయాన్ని ఆయన తన ఇన్ స్టా ఖాతాలో పంచుకున్నారు. వర్షాల కారణంగా విమానాలు రద్దవడంతో లేహ్ లోనే ఉండిపోవాల్సి వచ్చిందని, ఇది 17 ఏళ్ల నాటి సంగతిని గుర్తుచేసిందని చెప్పారు. తాను లఢఖ్ ను సందర్శించిన ప్రతిసారీ ఇలానే జరుగుతుందని చెప్పుకొచ్చారు.
2008లో త్రీ ఇడియట్స్ సినిమా షూటింగ్ కోసం లఢఖ్ వచ్చినప్పుడు కూడా ఇలానే జరిగిందని మాధవన్ చెప్పారు. అప్పుడు విపరీతంగా మంచు కురవడంతో విమానాశ్రయాలు మూసివేశారని వివరించారు. దీంతో షూటింగ్ కోసం వచ్చిన నటీనటుల బృందం మొత్తం ఇక్కడే ఉండిపోవాల్సి వచ్చిందని తెలిపారు. అయితే, ఈ ప్రాంతం ఎలా ఉన్నప్పటికీ అందంగానే ఉంటుందని వివరించారు.

# విజయ్ కాంత్ కుమారుడితో 'కెప్టెన్ ప్రభాకర్ 2'





విజయ్ కాంత్ ప్రధానపాత్రలో ఆర్కే సెల్వమణి రూపొందించిన 'కెప్టెన్ ప్రభాకర్'(1991) ఇండియన్ సినిమా హిస్టరీలో మేటి క్లాసిక్స్‌లో ఒకటిగా నిలిచింది. గంధపు చెక్కల స్మగ్లర్ వీరప్పన్ జీవితం ఆధారంగా రూపొందించిన ఈ చిత్రంలో విజయ్ కాంత్ అటవీ శాఖ అధికారి (ఐ.ఎఫ్.ఎస్) అద్భుతంగా నటించారు. ఈ చిత్రంలో రమ్యకృష్ణ కథానాయికగా నటించారు. వీరభద్రన్ పాత్రలో మన్సూర్ అలీఖాన్ నటనకు గొప్ప పేరొచ్చింది. ఇప్పుడు ఈ సినిమాని దాదాపు 34 ఏళ్ల అనంతరం రీమాస్టర్ చేసి నాణ్యమైన వెర్షన్ ని రీరిలీజ్ చేయగా, అద్భుత స్పందన వచ్చింది. విజయ్ కాంత్ ఫ్యాన్స్ థియేటర్లలో సందడి చేసారు. చిత్ర దర్శకుడు ఆర్కే సెల్వమణి ఈ క్లాసిక్ సినిమాని వీక్షించేందుకు కెప్టెన్ అభిమానులతో పాటు పాత జనరేషన్, యువతరం కూడా విచ్చేయడంపై ఆనందం వ్యక్తం చేసారు. నేటి జెన్ జెడ్ కిడ్స్ కూడా థియేటర్లలో సినిమాని వీక్షించేందుకు ఆసక్తిని కనబరిచారని తెలిపారు. కెప్టెన్ ప్రభాకర్ కొనసాగింపు కథతో సీక్వెల్ ని తెరకెక్కించే ఆలోచన కూడా ఉందని ఈ సందర్భంగా దర్శకుడు సెల్వమణి వ్యాఖ్యానించారు. విజయ్ కాంత్ కుమారుడు షణ్ముగ పాండియన్ కూడా తన తండ్రిలానే నటించగలడు. ఇప్పుడు సీక్వెల్ ని షణ్ముగ పాండియన్ కథానాయకుడిగా రూపొందిస్తామని కూడా తెలిపారు. కెప్టెన్ ప్రభాకర్ (ఐఎఫ్ఎస్) కథతో సమానమైన స్థాయి ఉన్న కథను రూపొందిస్తామని కూడా చెప్పారు.

# రాజాసాబ్ కొత్త డేట్



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటిస్తున్న మూవీల్లో ది రాజాసాబ్ కూడా ఒకటి. హారర్ కామెడీ ఎంటర్టైనర్ గా తెరకెక్కుతున్న ఆ సినిమాకు స్టార్ డైరెక్టర్ మారుతి దర్శకత్వం వహిస్తున్నారు. నిధి అగర్వాల్, మాళవిక మోహనన్, రిద్ధి కుమార్ హీరోయిన్స్ గా నటిస్తున్నారు. బాలీవుడ్ ప్రముఖ సంజయ్ దత్ కీలక పాత్ర పోషిస్తున్నారు. తమన్ మ్యూజిక్ అందిస్తున్న ఆ సినిమాను ప్రముఖ బ్యానర్ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ పై టీజీ విశ్వప్రసాద్ భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్నారు. ఇప్పటికే షూటింగ్ చివరి దశలో ఉండగా.. డిసెంబర్ 5వ తేదీన సినిమా రిలీజ్ చేస్తున్నట్లు మేకర్స్ అనౌన్స్ చేశారు. కానీ కొంతకాలంగా సంక్రాంతికి మూవీ విడుదల అవుతుందని జోరుగా ప్రచారం సాగుతోంది. ఆ తర్వాత టీజీ విశ్వప్రసాద్.. ఓ ఇంటర్వ్యూలో తెలుగు ఆడియన్స్ సంక్రాంతికి సినిమాను రిలీజ్ చేయమంటున్నారని చెప్పారు. కానీ నార్త్ వాళ్లు డిసెంబర్ లో విడుదల చేయమంటున్నారని తెలిపారు. దీంతో సంక్రాంతికి ప్రభాస్ రానున్నారని అంతా అనుకుంటున్నారు. కానీ దానిపై ఇప్పటి వరకు అధికారిక ప్రకటన మాత్రం రాలేదు. అదే సమయంలో విశ్వప్రసాద్ నిర్మిస్తున్న మరో మిరాయ్ మూవీ ట్రైలర్ రిలీజ్ ఈవెంట్ రీసెంట్ గా జరిగింది. సెప్టెంబర్ 12న రిలీజ్ కానున్న ఆ సినిమా ట్రైలర్ ను గురువారం ఉదయం రిలీజ్ చేశారు. ఆ సమయంలో ప్రెస్ మీట్ నిర్వహించగా, విశ్వప్రసాద్ కూడా అటెండ్ అయ్యారు. అప్పుడు రాజాసాబ్ విడుదల తేదీపై క్లారిటీ ఇచ్చారు. "రాజాసాబ్ గురించి చాలా డౌట్స్ ఉన్నాయి.. డిసెంబర్ 5న వస్తుందా.. సంక్రాంతి వస్తుందా" అని ఓ మీడియా ప్రతినిధి అడగ్గా.. వెంటనే మనోజ్ అందుకున్నారు. అది రాజాసాబ్ ప్రెస్ మీట్ లో అడగండని చెప్పారు. రాజాసాబ్ మూవీ వచ్చే ఏడాది జనవరి 9వ తేదీన రిలీజ్ చేస్తున్నట్లు తెలిపారు. దీంతో ఇప్పుడు ఆ విషయం వైరల్ గా మారింది. మొత్తానికి క్లారిటీ ఇచ్చేశారని నెటిజన్లు, సినీ ప్రియులు కామెంట్లు పెడుతున్నారు. సంక్రాంతి బరిలోకి ప్రభాస్ అన్న అంటూ ట్రెండ్ చేస్తున్నారు. ఇది మామూలు అప్డేట్ కాదని.. సినిమా కోసం వెయిటింగ్ అని చెబుతున్నారు.

Editer : Gunnala Anil Reddy, Address : Krushi Nagar, Sharelingampalli Mandalam, Ranga Reddy(Dist) Telangana Cell : 9705043131,8096660656